ఆంధ్ర సచిత్ర వారపత్రిక

జో స్య
నిజవ
కాద



18-5-60
25 న.పై

AR



పెండ్లి ఊరేగింపు

ఇటీవల బొంబాయిలో జరిగిన అఖిలభారత చిత్రకళాప్రదర్శనంలో బహుమతిపొందినచిత్రం.

చిత్రకారుడు: ఎస్. వి. రామారావు.


నేడే
చూడండి
అమర్‌నాథ్ సమర్పించు
శ్రీ సరళ చిత్ర వారి
మగవారి మాయలు
శ్రీరామచంద్. చాముండేశ్వరప్రసాద్. సంగీతం. నిత్యానంద్. వి.యస్.రావు

ఆంధ్రసచిత్ర వారపత్రిక

విషయానుక్రమణిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 36

18-5-60
బుధవారం

శార్వరి వైశాఖ బహుళ అష్టమి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి
మదరాసు-1.

ముఖచిత్రం:

జెమినివారి 'పైగామ్' లో
వైజయంతిమాల

ఉత్తరాలు

కాటూరి

శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు గారి గురించిన వ్యాసము చాలా చక్కగా ఉంది.

మోచర్ల ఉష, అమలాపురం.

కాటూరి వేంకటేశ్వరరావుగార్ని గురించి ప్రచురించిన వ్యాసం చాలా బాగుంది. ఈమధ్య గుడివాడలో శివశంకరశాస్త్రి గారు ఒక సభలో ప్రసంగిస్తూ "కాటూరివారి సౌందరనందం ప్రతిరోజూ చదవాలనిపిస్తుంది" అన్న మాటలు నాకింకా గుర్తున్నాయి. కాటూరివారి పద్యాలన్నీ రసగుళికలు. ఇంత గొప్ప కవులు పరిమాణంలో పెద్ద పైన గ్రంథాలు బహుళంగా రచిస్తే, నిజంగా ఆంధ్ర సరస్వతికి సువర్ణ పట్టాభిషేకం జరిగినట్టుగాదూ!

కె. ప్రభాకరశర్మ
విశాఖపట్నం.

సానుభూతి

ప్రవీణ్ గారు వ్రాసిన 75 మార్కుల ఇంగ్లీషు విద్యార్థిని తలుచుకుంటే జాలేస్తోంది.

నిడమర్తి రామకృష్ణ
హైదరాబాదు.

అవును

ప్యాసయిన ఆర్నెల్లకి....

ఇటువంటివి లోకం దృష్టికి రావటం వంటివి మరెన్నో వున్నాయి. మా స్నేహితుని కొకనికి 1957 అక్టోబరు పరీక్షలలో జరిగింది. వారితండ్రి ఆర్థిక స్తోమతు, అధికారులతో పోట్లాడ్డానికి కావలసిన మనస్థైర్యం లేని వాడవడం వల్ల ఆవిద్యార్థి ఏమీ చేయలేక పోవడం జరిగింది. కాపీ కొట్టాడన్న అనుమానంపై అతని పరీక్షాఫలితాలు అనవసరంగా నిలిపివేసివారు. కానీ అది అతనికి తెలియపర్చారా అంటే అదిలేదు. ఆరునెలలయిన తదుపరి ఆ విద్యార్థి కృతార్థుడయినట్లు తెల్పారు కాని అందువల్ల ఆ విద్యార్థి ఒక పూర్తిసంవత్సరం అనవసరంగా యింట్లో కూర్చోవలసి వచ్చింది.

వల్లూరి నరసింహమూర్తి
అనంతపురం.

!

4-5-60 తేది పత్రికలో ప్రవీణ్ గారు "మన్యాలో మనదో మాట" లో ఒక హెడ్ మాస్టరు గారిని గురించి వ్రాశారు. అది వారిని ఆక్షేపించింది, లేక మెచ్చుకుంది అర్థంగావటం లేదు. సోషల్ స్టడీస్ పాట ఆంధ్రలో అంతే జరుగుతున్నది. ఆ రిటైర్డు హెడ్ మాస్టరుగారు చేస్తున్న పని హర్షించదగినదేగాని అపహాస్యం చేయతగ్గది కాదు.

"భవాని", (హనుమకొండ)

* *

మార్చి 16వ తేదీ సచిత్ర వారపత్రికలో సుబ్బులక్ష్మి గారు వ్రాసిన "కాపురం" కథ చదువుతూన్నంతసేపూ "ఇంత స(వి)చిత్ర జీవితాన్ని వదులుకొని – యీ దేశాల్లో ఎందుకొచ్చిన యాతన" అనిపించింది,

డా॥ ఎస్. కె. పావనరాం
(టొరెంటో–కెనడా)

ఇది మీకు తెలుసా?

మే 4వ తేది పత్రికలో శ్రీకృష్ణగారు కేంద్ర ప్రభుత్వోద్యోగులు సమ్మెచేసేందుకు చేసిన నిర్ణయాన్ని గర్హిస్తూ చైనాలో ప్రభుత్వోద్యోగులకు సంవత్సరంపాటు పల్లెటూళ్ళలో సేవచేయడానికి వెళ్ళిపోయినారని, వాళ్ళనిచూసి మన కేంద్ర ప్రభుత్వోద్యోగులు సిగ్గుపడాలని వ్రాశారు. కేంద్రప్రభుత్వోద్యోగులు అనగానే చాలామంది పోస్టలు ఉద్యోగులుఅనుకుంటారు. చాలమంది పోస్టలు ఉద్యోగులలో ప్రమోషనులు చాల తక్కువని నూటికి 94 మంది గుమాస్తాలుగానే రిటైరవుతారనీ. అందులో కొన్ని ఆఫీసులలో రోజుకి 10 12 గంటలు పనివుంటుందనీ, అంత ఎక్కువపనికి తక్కిన ఆఫీసుల్లోలాగ ఎక్కువ జీతాలు ఇవ్వరనీ, తక్కిన రాష్ట్ర ప్రభుత్వాలలో ఇచ్చినట్లు కేంద్రంలో కైపుసుంకి వేరే అలవెన్సులేదనీ, పోసలు ఆక్కౌంటులకు రాష్ట్రాలలోవలె వేరే స్కేలు లేదని. 80 రూ॥ ఎక్కువమాత్రం ఇస్తారనీ శ్రీకృష్ణపరమాత్మగారికి తెలుసునా. వాస్తవం ఇలావుండగా, శ్రీకృష్ణగారివంటి (పత్రికా విలేఖరులు) వారు నిజానిజాలు తెలుసుకోకుండా యిలా వ్రాయడం అపచారం.

ఇంతకీ చైనాలో ఆ ఉద్యోగులు ఒక సంవత్సరమూ జీతం అప్పుచేసి వెళ్లారో, జీతం సగంమీద వెళ్లారో. ఈ సంవత్సరం మళ్లో ఆయాశాఖలు ఎలా పని చేస్తాయో, అసలు చెయ్యవో చెప్పలేదు.

రామశాస్త్రి (కొంప్: వైజాగ్.)

కథ

మధుర మీనాక్షి కథ చాల అద్భుతంగా వుంది. నదివారం దాన్ని సగం ఇంగ్లీషు సగం హిందీలో అనువాదంచేసి మా బెంగాలీ మిత్రులకు వినిపించాం. ఆ ఫలితంగా అంతా కలిసి మధుర పోవటానికి అంగీకారం కుదిరింది. రచయితకు మా అభినందనాలు తెలుపండి.

మూర్తి, భాషా, రావు
సిని-(బీహార్)

కథగాని కథ

'క్లీనరూ-జట్కా' అన్న కథకానికథకు ప్రథమ బహుమతి యిచ్చుట అంత సమంజసముగ లేదు. ఏమన క్లీనరు గారింటినుండి కోర్టువరకూ ఆరచయిత జట్కాతోపాటు వెళ్ళి ఆ సంఘటనను గమనించుట నమ్మశక్యముగ లేదు.

మాదునూరు హేమలతాదేవి
(హైదరాబాదు)

తరువాత వినివుండవచ్చుగదా.

కార్టూన్

27-4-60 ఆంధ్రవారపత్రిక"లో అన్నిటికన్న ఆఖరున ప్రచురించిన మంధా లలిత గారి కార్టూను చాలబాగుంది. అందులో ఈమధ్య రోజులలోనూ కనబడని క్రొత్తదనమున్నది. మనము ప్రతిదినము వుపయోగించు సామాన్యపు సామెతను వారు చాల వ్యంగ్యముగ చిత్రించారు. ఇది పలువురిచే ప్రశంసించబడినది. పాత పద్ధతులు మాని క్రొత్తమార్గాల నన్వేషించు వారికి ప్రోత్సాహమిచ్చినందుకు ధన్యవాదములు.

టి. ప్రభుదాసు, సిని-బీహారురాష్ట్రం)

* * *

4-5-60 వారపత్రికలోని ఆఖరు పేజీలోని శంకర్, హాస్యచిత్రము చూసి నవ్వలేక నవ్వలేక చచ్చిపోయాము. చిత్రం చాలా బాగుంది.

మిస్. బి ముంతాజ్
(అమలాపురం)

ఏం వాయ్!

ఏం వాయ్! బొత్తిగా మూడువారాల నుంచి ముడికట్టు కూర్చున్నట్టున్నావ్! నీ ముడికట్టు కన్పించకపోతే నిద్రే పట్టడం లేదు... వచ్చే వారమన్నా దానిసంగతి చూస్తావా?

"శాంతి శ్రీ శ్రీమతి" మొవ్వ.

క్రిందటివారం పత్రిక చూశ్లేదా?

ప్రతిమ

"ప్రతిమా నాటకం" ప్రచురణ, సాహిత్యాభిమానుల అభిరుచికి తగినట్లుగా పత్రిక చూపెట్టున్న శ్రద్ధకు మరోనిదర్శనం. అమ్మలు, బామ్మలూ చదువుకుందుకి, వీలయితే "అమ్మడుల" ద్వారా చదివించుకొని అర్థం చేసుకుందుకి వీలుగా ఉంది.

ఎస్. శాంతకుమారి (గొల్లప్రోలు.)

అపోహ?

దీపావళి సంచికకు ఉదాహరణకు గాను ముఖచిత్రము ఒకటి చిత్రించి అందుకు సంబంధించిన కథ ఒక నాలుపేజీలేని అలాగా చిత్రములు వేసిపంపిన బాగున్న వాటికి బహుమతులు ఇచ్చి ముఖచిత్రము అందు వేయుటకు ప్రకటించియున్నారు. కాని ఇంతవరకు ఏ ఒక్కటిన్ని వేయలేదు. అందుచే ఆంధ్రదేశమున చిత్రకారులకే కరువుగాయున్నట్లు తోచుచున్నది.

మన్ని కన్నయ్య,
(మాదరహం).

'ఒక చిన్నసలహా'

కథకాని కథ, తెలుగు వెలుగులు, హాస్యవంశం, జీవనగంగ, వనితాలోకంలోని, పాకకళ మొదలైన వ్యాసాలు- పూర్తి పేజీల మీద వేసేవి. మేము బైండు చేసుకుంటున్నాము. అది కాక. పదరి సలహా, ఎప్పుడూ ఇంతే, ఇతర కార్టూన్లూ,తమాషాలూ, చిన్న చిన్న గేయాలూ మొదలైనవి- పూర్తి పేజీలో కాకుండా, అర్ధపేజీ పాజుపేజీల్లో వేసేవీ ఆల్బములో అతికించుకుంటున్నాం. అయితే ఇంత తిరిగింపడంవలన. ఒక్కొక్క సారి మరియొక ఇంపార్టెంటు సీరియల్ కథలోనో; వ్యాసాల్లోనో కత్తిరించిన ముక్కల వెనుకభాగాన వేసినవి పోతున్నాయి. అప్పుడు నేనోటెనా వ్రాసుకోవలసి వస్తోంది. లేదా కొన్ని కొన్ని కార్టూన్లూ, తమాషాలు వగైరాలు మానేయవలసి వస్తోంది.

మా స్నేహితుని ఇంట్లో కూడ ఇదే అవస్థ. వాళ్ళఇంట్లో ఒక్కొక్కరు ఒక్కొక్క విషయంలో ఇంటరెస్టు అవడంవల్ల పేచీలు వస్తున్నాయట. 'నాకు కార్టూను కావాలి' అని ఆల్బము అంటిస్తున్న కొడుకూ, నా కథలో కొంతం ఇది కత్తిరిస్తే నా సీరియల్ పోతుందని వాళ్ళకూతురూ వారంవారం ఇల్లాంటివి సంభవించినప్పుడల్లా దెబ్బలాడుకుంటున్నారుట. అందుచేత మీకు వీలయినంతవరకూ, కార్టూన్లవంటివి కత్తిరించినా సీరియల్ కథల్లాంటివి పోకుండా ఉండేలా ఏ ప్రకటనల్లాంటివో అచ్చు వేయిస్తారని నా సలహా.

విశేశ్వరపు రామకృష్ణశాస్త్రి,
(బిలాస్పూర్ మధ్యప్రదేశ్)

మీసమస్య చాలా పెద్దది. పత్రిక అన్నీ కలిసి బైండు చేసుకుంటే మంచిది. మే మెరిగిన చాలామంది అలాగే చేస్తున్నారు.


* * *

నేను ఇంచుమించు అన్ని వార, దిన, మాసపత్రికలు చదువుతాను. నాకన్నిటికంటె ఆంధ్రపత్రిక చదవడమంటే చాలా ఇష్టం. నా మిత్రులుకూడా ఈమధ్య ఈ పత్రికలోని "ఉత్తరాలు" చదివి చాలా విచారించినారు. ఈ పత్రికను యోగ్యులైనను నిందించినచో ఆ పత్రికాభిమానులు విచారించెదరని అందరికీ తెలిసిన విషయమేగదా!

యామిని సత్యనారాయణమూర్తి,
(నర్సాపురము.)

విమర్శించినవారూ పత్రిక అభిమానులే వారికి నచ్చని అంశాలు ఉన్నందువల్ల వారు విమర్శించారు.

(63-వ పేజీ చూడండి)



రాజధాని కబుర్లు

ప్రవీణ్

వయస్సుకో దురలవాటుంది. అది మళ్ళీనతర్వాత నెమ్మదిగా ప్రయాణంచేయడం ప్రారంభిస్తుంది. ఒక్కొక్కప్పుడు హఠాత్తుగా ఆగిపోతూఉంటుంది. ఒకప్పుడు వేగం హెచ్చించి ఉరకలేసుకుంటూ ముందుకు పరుగులెడుతుంది.

వయస్సు గంతేసి ముందుకు వెళ్ళడం సాధారణంగా పదిహేనో ఏటికిముందు జరుగుతూంటుంది ఎస్సెస్సెల్సి విద్యార్థుల జీవితాల్లో. ఆ నిపరాల జీవితాల్లో పద్దెనిమిదో ఏటికి ముందు జరుగుతుంది. గవర్నమెంటు ఉద్యోగం కావాలనుకున్న వాళ్ళ వయస్సు ఒక్కొక్కప్పుడు 26కో, 27కో ముందాగిపోయి ఒకటిరెండు సంవత్సరాలు తచ్చాడుతూంటుంది. పెంషన్ తీసుకోవాల్సిన వాళ్ళ వయస్సు 55 దగ్గరపచార్లుచేస్తుందని వినికిడి కొంతకాలం.

మా బంధువుల్లో ఒకఅమ్మాయి నాకంటె ఆర్నెల్లుపెద్ద. ఆ అమ్మాయికి పెళ్ళి సంబంధాలు వెదకవలసి వచ్చినప్పుడు, ఆమె వయస్సుతో బాటు నా వయస్సు కూడా వరుసగా కామా, సెమీకోలన్, ఫుల్‌స్టాప్ పడ్డాయి. ఆమెను చూడవచ్చిన పెళ్ళికొడుకు వయస్సునుబట్టి, నా వయస్సు ముందుకు వెనక్కి ఉయ్యాలలూగడం ప్రారంభించింది. చివరకు, ఒకడైరీ చేత్తో పట్టుకెళ్ళి, 'పిన్నిగారూ! ఈ వేళ... సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి ఆదివారం. 19 సం॥ మే ఇంతే. ఈ సంవత్సరం అంతే. నా వయస్సెంత?' అని అడగవలసిన పరిస్థితి ఏర్పడింది.

ఇలాగ కొన్ని సంవత్సరాలు నా వయస్సు పెళ్ళికాబోయే ఆ 'పిన్నిగారి కూతురు'— పిన్నిగారికి కాదు పెళ్ళి, కూతురుకి!— వయస్సుతో వెనక్కి ప్రయాణం చేసిన తర్వాత, హఠాత్తుగా ఆమెకి మంచి సంబంధం దొరికింది. పెళ్ళికొడుకు వయస్సు ముప్ఫైట!— అన్నారు. నా వయస్సు 'హాప్, స్టెప్ అండ్ జంప్' చేసి, ఇరవైఐదు దగ్గర స్థిరపడింది.

భగవంతుడు మొదట్లో వయస్సనే పదార్థాన్ని సృష్టించి విడిచినప్పుడు, దాన్ని గంటలు, నిముషాలు, సెకనులతో కలిసి ప్రయాణం చేయమనుంటాడు. కాని భగవంతు డొకటి తలిస్తే, మనిషి మరొకటి తలుస్తాడు. వయస్సుకి, కాలానికి సంబంధం లేకుండా పోయింది.

ఇప్పుడో విషయం బయటపడింది. షష్ఠిపూర్తి అరవై ఏళ్లు నిండిన తర్వాత జరుపుకోవాలి కాబట్టి, పూర్తి కాగానే వయస్సు అక్కడ ఒకసీలేసి పక్కన పెట్టి, జరుపుకో డానికి అవకాశం లభించినప్పుడు సీలువిప్పి ఉపయోగించుకోవచ్చునని! ఇది యంత్రాల యుగం.

షష్ఠి పూర్తి, సన్మానాలు

మునిమాణిక్యం నరసింహారావు గారికి అరవైఏళ్ళునిండి దాదాపు రెండేళ్ళు ఐందిట, వారే చెప్పారు. నాయని సుబ్బారావుగారు వారి కంటె ఓ ఎనిమిది నెల్లు చిన్న. ఇది వీరే చెప్పారు. వీరిద్దరికీ కలిపి రెండు వారాల క్రితం షష్ఠిపూర్తి చేశారు రాజధానిలో ఒక సంఘం వారు.

ఆంధ్రదేశంలో మహాకవుల్లో పరిగణింపబడుతున్న ఒకాయన తనకు యాభయ్యో ఏడు వస్తే ముసలాణ్ణి ఐపోయినట్లే అని తీర్మానించుకున్నాడు. అలా తీర్మానించుకున్నాడో లేదో ముప్ఫైలో మిన్నని రాసి వచ్చింది. ఆయన రెండు మూడు సంవత్సరాలు అక్కడ ఆగిపోయాట. తరువాత తప్పనిసరిగా కదలవలసివచ్చి, ముందుకు పోయాట్ట; ఆయన చెప్పారు.

ఆ విధంగానే తమకు అరవై ఏళ్ళు నిండి ఆగిపోయాయని మునిమాణిక్యం నరసింహారావు చమత్కరించారు.

అడ్వొకేట్ జనరల్ శ్రీ గవ్వ్యారి వరదరాజు అధ్యక్షతన ఏర్పాటైన ఒక సన్మాన సంఘం శ్రీ నాయని, శ్రీ మునిమాణిక్యం ఇరువురికీ కలిపి షష్ఠిపూర్తి సన్మానోత్సవాలు ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆవరణలో ఏర్పాటుచేసింది. నాయని వార కవిత్వాన్ని గురించి శ్రీ తాపీ ధర్మారావు ప్రసంగించారు. మునిమాణిక్యం వారి కథలను గురించి శ్రీ త్రిపురనేని గోపీచంద్ మాటాడారు. సన్మానసంఘంవారు రచయితలిరువురికీ చెరి ఒక రూ 116 లు బహూకరించి, శాలువలు కప్పి సత్కరించారు. ఆహ్వాన పత్రికలు చేరినాటినుంచి, ఇరువురు పెద్ద రచయితలు ఒకేసారి జన్మించిన ఉదంతం ఊహించుకున్న ఆహ్వానితులు ఆశ్చర్యంతో సభకు వచ్చి, ఆనందంతో కరతాళ ధ్వనులు చేశారు.

శ్రీ గుడిపాటి వెంకటచలం రాసిన కథలు కుటుంబ విచ్ఛిత్తికి దారితీసేటివి. కుటుంబ వ్యవస్థలో ఉన్న, తాను ఊహించిన కుళ్ళును చలం బయటపెట్టాడు. ఎవరో ఎవరితోనో లేచిపోతున్నట్టు, భార్య భర్తనో భర్త భార్యనో దోపిడీ చేస్తున్నట్టు కథలు రాశారు శ్రీ చలం. చలంగారి కథల వాతావరణం ఉద్రేక పూరితుల్ని చేశాయ్. చలంగారు కథలురాసిన సమయంలోనే మునిమాణిక్యం వారు రాశారు. చలం దుమారం లేపారు తమ కథలతో. ఆ దుమారానికి మునిమాణిక్యం కొంతవరకు చెలియలి కట్ట వేశారు — అన్నారు శ్రీ గోపీచంద్.

“శ్రీ మునిమాణిక్యం కథలు ప్రతి ఇంట్లోను వెలసినాయి. ప్రతి నాగరికుని మనసును ఆకర్షించినాయ్. ఎందుకు?” అని ప్రశ్నించారు.

శ్రీ గోపీచంద్, ప్రశ్నించి, ఆయనే సమాధానం చెప్పారు: ఆయన కథ చెప్పేతీరులో నైపుణ్యం. అది కాక, ఆయన కథలలో వస్తువు. గార్హస్థ్య జీవితంలో మనకు తెలియని సొబగులు ఆయన చూపించారు. ఇతి వృత్తం అందరిహృదయాలకిదగ్గరగా ఉన్నది. చెప్పేతీరు నాటకీయమైనది. కుటుంబ జీవితాన్ని ఉన్నది ఉన్నట్టుగా చూపించక, ఒక రమణీయమైన పూతపూసి చూపించారు. ఆయనలో తన్ను చూసి తాను నవ్వుకోగల శక్తి ఉంది. ఆయన కథల్లో తెలుగు దనం ఉంది. కాంతం తెలుగువాళ్ళ బిడ్డ — అన్నారు శ్రీ గోపీచంద్.

నాయని సుబ్బారావుగారు రాసిన ప్రతి పద్యంలో ఒక చమత్కృతి ఉంటుంది. దూరంగా కనుపించే అంతరార్థం ఉంటుంది; అది మన్ని ఏలోకంలోకో కొనిపోతుంది. కవి హృదయాన్ని చీల్చుకుని వచ్చే భావాల పరంపర తీరుగా పాఠకుల హృదయాలలోనికి చొచ్చుకొనిపోతాయి — అన్నారు శ్రీ తాపీ ధర్మారావు.

శ్రీ నాయని పాత సంప్రదాయాలను విడువకుండా కొత్త పదాలను ఉపయోగించారు, అన్నారు శ్రీ ధర్మారావు. లలిత కవులు ఈనాడు ప్రయత్న పూర్వకంగా తెచ్చుకుం



ఎలిజబెత్ రాణి చెల్లెలు మార్గరెట్ రాకుమారి మే 6న ఆంటోనీ ఆర్మ్‌స్ట్రాంగ్ జోన్స్ అనే సామాన్యుని వివాహమాడింది. వెస్ట్‌మినిస్టర్ దేవాలయంలో జరిగిన ఈ వివాహానికి దేశదేశాలనుండి రెండు వేలమంది వచ్చారు. మనదేశంనుండి ప్రధాని శ్రీ [illegible] వెళ్లారు. వధూవరులకు భారతదేశం శాల్యులకూ, వెండి సిగరెట్ పెట్టెను కానుకగా సమర్పించింది.

మూలాన్ని అనుసరించకుండా, [illegible] నాటకానికి పరాయం గా [illegible] శ్రీ [illegible] శ్రీ వాయని సృష్టించి, ఈ ప్రయోగానికి ఉపయోగించే లోపలే అనిపిస్తుంది అన్నారాయన. శ్రీ వారు [illegible] పద్ధతిని అనేక ప్రశంసించారు.

డా. బి. రామరాజు వందన సమర్పణతో సభ ముగిసింది.

గరిమా-తప్పెలాలు-కావడి కుండలు

బిందు ఓపలేకాయిట. ఓకంటు బిండ్లో తాయాట చేసెప్పుడూ మూడి లేదు కాని-ఈవాళనగరు అదృష్టం అనుకున్నది రేపు హాతాత్తుగా దార దృష్టంగా పరిణమించవచ్చు-అంటే సత్యనమ్మ కలిసి లేములు కావడి కుండలట గదా మరి?

అవవుడు స్పృహనా, శ్రీకృష్ణజన్మస్థానంతో ఇలా అంది "సతేమా కథకే చెప్పే కేమిటో [illegible] బిడ్డలు కొటినట్టు చెప్పకూడదూ? దొంగ తీగారున్నా చెప్పకూడదూ?"

అప్పుడు శ్రీ కృష్ణ [illegible] బిడ్డలుకొట్టి నట్టుగా చెప్పిసెం ప్రారంభించింది నీలం చంద్రమ్మా అని ఉక్రోషున్నాడు. అతన్ని కానాలంటే చంద్రారెడ్డి అను నువ్వు. ఇంకొ కొ వాలం టే రాజారెడ్డి అని కూడా అను. అతనికి ఇరవై ఏళ్ళుంటాయ్. అతనికి తుపాకీలతో సఖ్యం బాగా ఎక్కువ దొంగతనం చేసినా. [illegible] నాకే చేతుల్లోనే లాభిస్తుంది అంటాడు. పైనం అలాగే లాభించిందట కొంతకాలం.

ఏప్రిల్ ఒకటవ తేదీన అతను పోలీసు కస్టడీలో నుంచి బయటపడ్డాడు. ఎనిమిదో తేదీన మేజిస్ట్రేటు తొమ్మిదికొ [illegible] వారు. వరంగల్ జిల్లాకు రాగానే రెండో భారంవయసు చదువుకున్నాడు. చదువుకొని దొంగతనాలు ప్రారంభించాడు. ఉంటానికీ పని ప్రారంభించి, పది హేను రోజుల పని [illegible] లన్నీ ఎక్కడున్నాయో చూసుకుని తరవాత వచ్చి దొంగతనం చెయ్యడం ఇదె అతని పద్ధతి. అసిస్టెంటు లేబర కమిషనర్ శ్రీ విశ్వనాథరెడ్డి ఇంట్లో, పానింగు సెక్రటరీ శ్రీ వి. నరసింహం ఇంట్లో రెండు సార్లు, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఆర్. వి. రామారావు ఇంట్లో, మాజీ పోలీస్ కమిషనర్ శ్రీ వి. ఎస్. రెడ్డి ఇంట్లో మాజీ పోలీస్ సూపరింటెండెంటు శ్రీ ఒబుల్ రెడ్డి ఇంట్లో-ఇంకొ అక్కడా ఇక్కడా కన్నం వేశాడు. చివరకు లీడర్ [illegible] శ్రీ బి. ఎన్. కల్యాణరావు ఇంట్లో దొంగతనం చేసి పట్టుబడ్డాడు. ఇప్పుడు మందగ్గిరి ఉన్నాడు అంది శ్రీ కృష్ణ జన్మస్థానం.

నాటకోత్సవాలు

ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం ఆధ్వర్యాన ద్వితీయ నాటకోత్సవాలు గతవారం సికిందరాబాదు మహబూబ్ కళాశాల ఆవరణలో ప్రారంభమయ్యాయి. బొంబాయి శాలినీ కుమారి దేవి, కుమారి అంబ భరత నాట్య ప్రదర్శనం చేశారు.

శాస్త్రీయమైన పద్ధతిలో భరతనాట్య ప్రదర్శన జరిగితే పూర్తిగా అర్థం చేసుకో గలిగిన ప్రేక్షకులు ఉండకపోవాలి. శాలినీ భరతనాట్య ప్రదర్శనం బాగుంది. ముఖ్యంగా కుమారి దేవి ప్రదర్శించిన [illegible] (శంకరాభరణరాగంలో) "సరిగమ పదని" జగదంబా కృతి, కుమారి అంబ ప్రదర్శించిన తిల్లానా, కృష్ణానీ [illegible] కన్నడ పదం హృదయరంజకంగా ఉన్నాయి శ్రీమతి జయలక్ష్మి శ్రీనివాసన్ సంగీతం బాగుంది. వాయిద్యాలు కూడా వినసొంపుగా ఉన్నాయి.

నాటక ప్రదర్శనలను గురించి వివరంగా వచ్చేవారం.

న్యూఢిల్లీలేఖ

శ్రీకృష్ణ

రక్షణమంత్రి రక్షణకై

ప్రధాని పోరాటారాటాలు

పార్లమెంట్ బడ్జెట్ సమావేశం గత వారంతో ముగిసింది. ఈ చివర నిలబడి, గడచిన మూడు నెలల సమావేశంమీదికి సింహావలోకనంగా దృష్టి సారించి తే, ఆ చివర, ఈ సమావేశం 'చైనా చర్చ'తో ఆరంభం కావడం కనిపిస్తుంది; తిరిగి చైనాపై చర్చతోనే మొన్న సమాప్తం కావడం కనిపిస్తుంది. ఈ ఆద్యంతాల నడుమ, కృష్ణమీనన్ను వెంటేసుకొని విమర్శలను ప్రచండంగా ఎదిరించి ఖండిస్తూ విహరిస్తున్న ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ కనిపిస్తారు.

కాలమంటే మరి కొందన్నారు; మనుష్యులకూడా అన్నారు. బహుశా అందువల్లనేమో, ప్రధానమంత్రి కాలాన్ని అలా పక్కకునెట్టి, రక్షణమంత్రి కృష్ణమీనన్ రక్షణకోసం పోరాడడం జరిగింది. ఈసారి సమావేశం అంతటికీ పెద్ద విశేషం అదే.

కృష్ణమీనన్ ప్రతిభాశాలి. ఎక్కడ ఉన్నా, ఏమి చేస్తున్నా, చేయకున్నా కలకలరికంటూ—కంటకింపుగానో కంటగింపుగానో—ఎలాగో అలా మసలుతూ ఉండగలరు. ప్రస్తుతం కాంగ్రెసు పార్టీలో ఆయనకుగల గౌరవప్రతిష్ఠలు, పలుకుబడి ఎంత అపారమైనవో మొన్న తేలిపోయింది. లోక్ సభలో రక్షణమంత్రిమీదకు దండయాత్ర చర్చకు నాంది ప్రస్తావించిన డా॥ రామసుభగ్ సింగ్, కాంగ్రెసు పార్లమెంటరీపార్టీకి ఒక కార్యదర్శిగా ఎన్నిక అయిపోయారు. కృష్ణమీనన్, ఆయన అనుయాయులూ ఈయన ఇందుకు సుతరామూ తగరని అనుకుని ఆ మార్గాన గట్టిగా ప్రచారం చేసినా ఆయన నెగ్గాడు. ప్రత్యర్థి డా॥ సుశీలానయ్యార్ మీద 72 ఓట్లు మెజారిటీ సంపాదించాడు. తను, "వగసుంద్రీ" అని ఓపక్క చెబుతూన్నా పార్టీ సభ్యులు డా॥ సింగ్ నే ఎన్నుకున్నారూ అంటే, అది ఆయనపట్ల విశ్వాసం ఉండడమే కాక, కృష్ణమీనన్ పట్ల అవిశ్వాసం ప్రకటించడం కూడా అన్న సంగతి అమాయకులకు కూడా అరటిపండు వలిచినట్లు తెలుస్తుంది. రక్షణమంత్రి కుశాగ్రబుద్ధి కాబట్టి ఈపాటికి వైనం పసిగట్టే ఉండాలి.

నెహ్రూను ఆరాధించేవారిలో అగ్రగణ్యుడైన కింగ్స్లీమార్టిన్, వ్యక్తులను వ్యక్తిత్వాలను ఆవిష్కరిస్తూ వ్రాసినవ్యాసావళిలో కృష్ణమీనన్ గురించి వ్రాసినవాక్యావళి ఒకసారి మననం చేసుకోతగ్గది... "అధికారంలో ఉన్న నాయకులంతా అప్పట్లో, నిజానికి కృష్ణమీనన్ ఇజంకమూ నిజమేననిఅను కమ్యూనిస్టేనని అన్నారు. నమ్మకాలకూ నమ్మకంగా చెప్పుకునిందికి వీల్లేకపోతే— కనీసం ఆమాటపైకి అన్నారని చెప్పకో తప్పదు. అయితే నిజానికది నిజం కాదు. చాలామందిలాగే చాలామందితో పాటు ఆయనా తత్కాలోచితంగా తాత్కాలికంగా అన్నిరకాల 'సహయాత్రికుల'తోనూ (కమ్యూనిస్టులు) కలిసి తిరిగారు. ఆయా కార్యకలాపాలతోనూ ప్రమేయం ఉండేది. ఒకటేమాటకు నిజం. కృష్ణమీనన్ అప్పుడుమార్క్సిస్టే దరిమిలాను, భారతీయ నాయక భద్రకంలో అప్పటికింకా జవహర్లాల్ 'ఒకానొకతార'గా ఉన్నప్పుడే, 'మార్క్సిస్టున్' కృష్ణమీనన్ ఈ మార్కు సక్కికి చేరుకున్నారు..." నేటికి ఆయన కాయన సహయాత్రికుడే.

లోక్ సభ గత సమావేశంలో ప్రధానమంత్రి చేసిన చిట్టచివరి ఉపన్యాసం చాలా వెలితిగా ఉంది. ఇంతటి అనకతనక ఉపన్యాసం ఆయన ఎప్పుడూ చేయలేదు. విమర్శలకి సమాధానాలు చెప్పడం బదులు, ఆయన ఉపన్యాసాలను మూకఉమ్మడిగా ఖండించారు.

"ప్రధానమంత్రికి దేశం కన్న తన ఆశగా దర్శాలే ముఖ్యమని నాటిన్న కృష్ణమీనన్ పట్ల స్నేహసౌహార్ద్రం ముఖ్యతరమని ఈ ప్రసంగం విశదపరచింది. దేశానికి ఆ వైనం చాటింది.

రివాజుప్రకారం ప్రధాని 'బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న ఈ పత్రికా ప్రపంచాన్ని' గుమ్మబట్టారు. ఈ విషయంలో ఆయన భద్రకు కింగ్స్లీమార్టిన్ వాక్యాలూ ఏకాభిప్రాయాన్ని ప్రకటించాయి. న్యూస్టేట్స్మన్ పత్రికలో మార్టిన్ గారు భారతీయ పత్రికా ప్రపంచంమీద వ్రాసినవ్యాఖ్యా వాక్యాలు:

"భారతీయ పత్రికలన్నీ — ఆంగ్లభాషా పత్రికలూ దేశభాషాపత్రికలూ—ఈనాడు పెద్ద పెట్టుబడిదారుల చేతుల్లో ఉన్నాయి. నెహ్రూని, నేటి ప్రభుత్వాన్ని అగౌండాలు వేసి దుమ్మెత్తిపోయ్యాల ఉత్సాహపడే రాజకీయనాయకులకు, అసంతృప్తిక్రోధ్వేషం పెంచుకుంటున్నవారికి ఈ పత్రికల అధిపతులు మద్దతు ఇస్తున్నారు. చైనా పరిణామగతిగాదాలో నెహ్రూ అనుసరిస్తున్న విధానం, ఆయన వ్యవహరించినతీరూ వీరికి చేతినిండా పని కల్పించాయి. ఇది తప్ప విడిస్తే, ఈ పత్రికలన్నీ అహోరాత్రలూ ఆడిపోసుకునే మరో అంశం ప్రభుత్వంలో అవినీతి ప్రాబల్యం...."

లో నుట్టు తిరిగి ఉండగల 'పెరుమాళ్ళు' చాలామందితో మాట్లాడినమీదట, రాష్ట్ర ప్రభుత్వాలలో అవినీతి ఎక్కువగా ఉన్నట్లు తనకు తోచిందనికూడా మార్టిన్ వ్రాశారు.

18వ శతాబ్దంలో ఇంగ్లండు రాజకీయ నాయకులకు ఇలాంటి అవకాశాలు తటస్థపడ్డాయి. ఆనాడు వారు చేసినట్లే ఈనాడు రాష్ట్ర ప్రభుత్వాలలో కొందరు పెద్దలు సొమ్ము చేసుకుని బంగారు పిచ్చుకలవుతున్నారు" అని ఆయన వ్రాశారు.

* * *

కింగ్స్లీ మార్టిన్ వాక్యాలు కొన్నిటిపై ఇక్కడ చర్చ అవసరం. మన దేశంలో పెట్టుబడిదారుల చేతుల్లో పత్రికావ్యవస్థ కట్టుబడి ఉందన్నారు. ఆయన దేశం సంగతో? అక్కడ (ఇంగ్లండు) పత్రికలన్నీ ప్రభుత్వం చేతుల్లో ఉన్నటా? అదేవిధంగా జరిగితే ఈ కింగ్స్లీమార్టిన్ కూడా అందుకు కలం చేతబట్టి ఎదిరించి ప్రతిఘటిస్తారు. అందువల్ల బ్రిటిష్ పత్రికలు కూడా గుత్త వ్యాపారస్తుల చేతుల్లోనే ఉన్నవన్న విషయాన్ని కింగ్స్లీ మార్టిన్ కూడా ఒప్పుకోవాలి.

ఇక భారతీయ పత్రికల విషయం. జవహర్ లాల్ — మీనన్ నినాదాన్ని వదిలిపెట్టి, నిదానించి చూస్తే కింగ్స్లీమార్టిన్‌కు కూడా ఇక్కడి పత్రికావ్యవస్థ నిజస్వరూపం చక్కగా బోధపడుతుంది. వీళ్ళ మీద లెక్కింపతగిన కొద్దిపాటి పత్రికల మినహాయించి, మిగతావి చూస్తే భారతీయ పత్రికావ్యవస్థ 1947 కు ముందు ఎలా ఉండేదో ఈనాడూ ఇంచుమించు అలాగే ఉంది.. మరో విశేషం ఈ రోజున కనబడిన ఈ స్థితి 1957లో నెహ్రూకి గాని మార్టిన్‌కు గాని కనబడింది కాదు; ఈ 'చింత' వారికి ఆనాడు కూడా వంత కలిగించలేదు. అంతే కాదు;

అసలు చైనా విషయంలో నెహ్రూ వైఖరి తప్పు అయి ఉండాలని మార్టిన్ నమ్మకం; తప్పు కాకపోతే భారతీయ పత్రికలు ఇంతలా గుర్తింపబడడానికి 'మేత' ఎలా దొరికినట్టు? ఇదే ఆయన వాదానికి ఆధారం.. ఇది ఆయన శోష. ఇక, ప్రభుత్వంలో లంచగొండితనం వగైరా అవినీతి కార్యాల విషయం. ఇందుపై మార్టిన్ చేసిన విమర్శను బహుశా నెహ్రూ ఆమోదించరు. ఇవన్నీ నీలివార్తలనీ, ఈ దురాచారాలను నిరూపించేందుకు స్పష్టంగా దాఖలాలేవీ ఎవరు చెప్పడంలేదనీ ఆయన కొట్టివారేస్తారు.

పండిట్ జవహర్ లాల్ నెహ్రూ "ఆదర్శ భవనం"లో ఉంటున్నారు. అద్దాల మేడ కాబట్టి ఎటు చూచినా ఆయనకి తన బింబమే కనిపిస్తోంది. 42 ఏళ్ళ తరవాత ఇన్నాళ్ళకు తొలిసారిగా ఆయనకు ఆ అద్దాలలో బీటలు కనపడుతున్నాయి.... నాలుగు దశాబ్దాలుగా తన సహచరుడుగా ఉంటున్న మహావీర త్యాగిని ఈరోజున నెహ్రూ విమర్శించారు. త్యాగికి అతిశయం. తిక్క ఎక్కువన్నారు. ఎందుకింతమాట అన్నట్టు? త్యాగి చేసిన మహాపరాధమల్లా, ధైర్యంగా నిలబడి, నెహ్రూను విమర్శించడమే.

మహావీర త్యాగిని పెద్ద పెట్టుబడిదారుల ప్రతినిధి అనకోవాలా? తెలిసినవారు అనుకోరు. మహాత్మాగాంధీని అక్షరాలా అనుసరించేవారిలో ఎన్నతగ్గవాడని మన్నిస్తారు.

* * *

భారతీయ పత్రికా ప్రపంచం—కనీసం కొన్ని పత్రికలు చాలా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయని ప్రధానమంత్రి అన్నారు. నిజానికి, రేపు ఈనాటి సంఘటనలను చరిత్రలోకి ఎక్కించినపుడు, నిష్పాక్షికంగా నిర్వికారమైన మనసుతో చరిత్ర వ్రాసే వ్యక్తి ఎవరైనా సరే, '1960 ప్రాంతాలలో భారతదేశం అల్లోలకల్లోలమై పోకుండా ఉపద్రవాలను నివారించినది' భారతీయ పత్రికలను శ్లాఘిస్తూ జోహారు లర్పిస్తాడు. పత్రికలు మెలకువగా ఉండడంవల్లనే, అవి బాధ్యతాయుతంగా వ్యవహరించడం వల్లనే 'హిందీ చీనీ భాయీ భాయ్' భాయీలు మనదేశాన్ని ఈనాముగా ఇచ్చెయ్యడానికి వీల్లేకుండా పోయింది.

చౌ-ఎన్-లై మన గడ్డమీద కాలు మోపిన నాటికి పార్లమెంటులో ప్రతిపక్షం వారందరికీ, ఏవో అర్జంటు పనులు జ్ఞాపకం వచ్చాయి. ముఖ్యంగా సోషలిస్టులకి మరీను. అంచేత వారు ఆ వేపు తొంగిచూసింది కూడా వీల్లేకపోయింది. ఆ సమయంలో కూడా, దేశ సరిహద్దులు జరపాలని ఉత్సాహపడేవారికి హద్దులు జ్ఞాపకంచేసి మనపొలిమేరలో కాపలా నిలబడినవి పత్రికలే

ఐక్యరాజ్యసమితిలో చైనా స్థానం కోసం ఏళ్ళతరబడి వాదిస్తూ పాటుపడుతున్న ప్రధాని నెహ్రూ కూడా ప్రపంచ శాంతికి చైనా పెద్ద బెడద తేగలదని ఒప్పుకోవలసి వచ్చింది. ఈ విధంగా మొన్న లండన్‌లో నెహ్రూ విలేఖరులతో జరిపినగోష్ఠి భారతీయపత్రికావ్యవస్థకు ఒక పెద్ద అభినందనం.

ప్రధానమంత్రి ప్రశస్తకు ముచ్చటగా మూడు మచ్చలున్నాయి — కృష్ణమీనన్, ఎస్. కె. డే. (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫేమ్). ప్రొఫెసర్ మహాలనోబిస్.

చివరలో శ్రీ డే గురించిన చక్కని పిట్టకథ ఒకటి ముచ్చటించుకోతగ్గది. ఈవార్త జోధ్‌పూర్ నుండి వెలువడే ఒక పత్రికనుండి సంగ్రహించి ఇక్కడ పొందుపరచినది:—

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు ప్రెసిడెంట్ నాసర్ వచ్చిచూచి సంతోషించి వెళ్ళిపోయారు. కాబట్టి ఇపుడు అల్వార్ గ్రామంలో తెరవెనక భాగవతం ఏమిటో ధైర్యంగా చెప్పుకోవచ్చు. నాసరు ఈ ప్రాంతాలలో గ్రామాలు చూశారు. జనం వేలకొద్దీ వచ్చి స్వాగతమిచ్చి హర్షధ్వానాలూ చేశారు. అది కన్నుల విందుగా కనబడింది. కాని, ఆ గ్రామం మాత్రం కన్నులకూ హృదయాలకూ పెద్ద నిజమైన విందు చేయలేదు. దానికథ ఇది. నాసర్ ఆగమనానికి నాలుగురోజుల ముందు రాజస్థాన్ ప్రధాన కార్యదర్శి బి. ఎస్. మెహతా ఈ గ్రామాలను వచ్చి చూశారు. అతిథిని పనిమవై పిలిచి గొప్పగా చూపెట్టతగ్గ అద్భుతాలేవీ ఆ పట్టున లేవనుకున్నారు; అన్నారు. కాని అప్పటికే కాలాతీతమైంది. నాసర్ కార్యక్రమంలో ఆ గ్రామాల సందర్శన భాగ్యం సంగతి కూడా వ్రాశారు. అది రద్దు చేసే ఉపాయం తోచలేదు. వెంటనే శ్రీ భారత ప్రభుత్వం వారి యంత్రాంగం మేలుకొని, ఆ గ్రామసీమను ముస్తాబు. మేకప్ చేయపూనుకుంది. గ్రామంలో విత్తనాలు దాచే శాలలు నింపడానికై విత్తనాలను ఎక్కడినించో దిగుమతి చేశారు. కోళ్ళపెంపకం కేంద్రం వెలవెలబోతూ వుందని, కోళ్ళను బాతులనూ ఎక్కడినించో లారీలకొద్దీ తెప్పించి వదిలేసి, సహజంగా నటించమన్నారు

నాసరుగారి కారు దారి తెలుసుకొని అదంతా తారు దారి చేశారు. కమ్యూనిటీ కేంద్రం, ఇతర సేవాసంస్థలు పేర్లు తెలిసినంతవరకు గుర్తుకు తెచ్చుకున్నారు. ఉండి నిద్రపోతున్న సకల భుజంగాల్ని మేల్కొలిపారు. లేని సంస్థను అప్పటికప్పుడు నెలకొల్పారు.

భారతదేశం కాబట్టి సరిపోయింది. లేకపోతే బీదవాళ్ళనికూడా కిరాయికి తెచ్చి ఉపకారం చేస్తున్నట్లు నటించాల్సి వచ్చేది

ఆపైన గ్రామంలో ఇళ్లు వాకిళ్లూ శ్రద్ధగా

(54-వ పేజీ చూడండి)

మతి స్థిమితం లేదనుకున్న ఒక వ్యక్తి శ్రద్ధగా ఉత్తరం వ్రాస్తున్నాడు.

'ఎవరికోయ్' అన్నాడు ఒక సహచరుడు.

'నాకే'

"ఓహో ఏమనిరా రాశావిటి."

"ఏమో ఇంకా నాకందలేదుగా"

"మరే, మరే నా మతిమండిపోను. అందుకే నన్నిక్కడ పడేశారుగామోసు" అన్నాడు సహచరుడు.

జోస్యం నిజమా? కాదా?

అతీతంపై ఆదరణ, ఆగతంపై అనాదరం, అనాగతంపై ఆశ, ఆసక్తి మానవ సామాన్యస్వభావం. ఈ స్వభావం ఒకవైపు జిజ్ఞాసగా పరిణమించి విజ్ఞానార్జనకు దారితీసింది; పరోక్షవైపు మనోదౌర్బల్యంగా పరిణమించి మూఢవిశ్వాసాలకు అవకాశం కలిగించింది; అనాగతంపై ఆసక్తిమరీను. ఈ ఆసక్తి ఎంతనిబ్బరం కలవాళ్ళయినా, దుర్బలుణ్ణి చేస్తుంది. ఈ దౌర్బల్యానికి చిహ్నాలే జోస్యాలు, సోదెలు, గద్దెలు, శకునాలూను. అంగుళ్లోను——

జోస్యమంటే పడి ఇదికానివారు ఎవరూ ఉండరు. భవిష్యత్తుమునుగుతొలగించి చూడాలని ప్రతివారికీ కుతూహలమే. ప్రతివారూ తమ తమ మనస్సుల్లో ఎన్నో ఆశలు, అభిప్రాయాలూ కుక్కుకొని ఉంటారు. అవన్నీ పండుతాయా? పడుపిండేవి కూడా కావేమో! కాని పండుకావాలనే ప్రతివారి ఆశానూ. కనుక తమభావానికి అనుగుణంగా ఏమాట వినిపించినా, చెవులురిక్కించి వింటారు; అర్రులు చాచుతారు; నక్షత్రతారాగ్రహపంక్తులైన నభస్సువైపు; చుక్కాదుప్పటలాగ ఉన్న అది మనం కప్పుకోడానికే తయారయినట్టు, తమను అనుగ్రహించడానికే గ్రహాలు వెలుగుతూ వేలాడుతున్నట్టు.

ఏమిటీ చోద్యం! గ్రహాలు మనకేమీ ఒరిగిస్తాయని? ఈ అనంతసృష్టిలో మన నివాసమైన భూమీ ఒక్కటే. అది తిరుగుతున్నదని, అలాగే పూలగుత్తులవలె, నిప్పుముద్దలవలె కనిపించే గ్రహ నక్షత్రాలూ తిరుగుతూన్నవన్నారు. బాగానేవుంది. భూపరిభ్రమణాన్నిబట్టి, ఆదారిని కనిపించే గ్రహనక్షత్రాలకు ఏవో సంకేతాలు పెట్టుకున్నారు. గ్రహచక్రం. రాశిచక్రం, అన్నీ వున్న శింశుమారచక్రం అంతా ఒకేతిరుగుడు అన్నారు. కాబోలు అనుకున్నాము. గ్రహాలు గ్రహాలు ఇంతింతదూరంలో ఉన్నవన్నారు. అహా! అన్నాము. కుజుడిలో భూమిగుణం ఉన్నదన్నారు. మనభూమివంటిదేనా? అని అనుకున్నాము. తక్కిన గ్రహాలు జలమయాలు, ప్రాణసూచనలేవీ లేవన్నారు. ఓహో అనుకున్నాము. అంతా చెప్పి శాస్త్రమన్నారు ఇది. అక్కడే కలిగింది సందేహం. ఒకటీ ఒకటి రెండూ అన్నట్టు ఇది శాస్త్రమెలా అవుతుంది! గ్రహాల పరిస్థితి తెలుసుకోవడంవరకే శాస్త్రమంటే అన్వయిస్తుంది. అవి మనకేమి సంబంధం! అవి మనకిచ్చే ఫలితమేమిటి? అన్నప్పుడే వస్తుంది సందేహం. నిప్పును తాకితే చేయి కాలుతుంది. నేపాళంతింటే కాలప్రవృత్తి అవుతుంది. గ్రహాలకిరణాలు మనకు తాకుతాయి. వేడి, చలువ కలుగుతాయి. అంతవరకు నిజమే అని మన జీవితమార్గాన్ని తీర్చి దిద్దడానికి ఎలా సహాకరిస్తాయి?

గ్రహాలకు ఫలం ఉండాలేదా? అని అడుగుతారు కదూ! ఉంది. ఎంతవరకు? సూర్యకిరణాలు తగిలితే వేడిపుడుతుంది. చంద్రుడు చలువిస్తాడు. ఋతుపరివర్తనానికి ఈ గ్రహాలవేడి, చలువ ఉపయోగపడుతున్నాయనడం నిజమే. అంతవరకే వాటి సంబంధం. ఎండవల్ల ఒంటికి వేడికలిగి మనస్సుమీదకూడా దాని ప్రభావం కలుగదా! అది మనస్సుపై పనిచేయదా? అంటారు కదా! ఒంటికి ఎండతగిలితే చీకాకు పుట్టడం మనస్సుకు చిరాకులుగడం నిజమే అది శారీరకంగా. భాగ్య భాగ్యాలను ప్రసాదించే శక్తిమీ లేదు గ్రహాలకు. వాటికి మనకు సుఖదుఃఖాలిచ్చే శక్తిమీ లేదు. ఆశక్తిని ప్రత్యక్షంగా చూపించగలరా శాస్త్రజ్ఞులనబడుతున్నవారు?

గ్రహాలను నక్షత్రాలను దేవతాస్వరూపాలుగా భావించడం అది మానవుని అపరిణతదశలో సాగింది. చీమ చిటుక్కుమన్నా భయపడేవాడు అప్పటి మనిషి. ఏదివిన్నా భయమే; ఏదికన్నా భయమే; ఏదితిన్నా భయమే. ఆభయమే భగవంతుడు. భయంతోనే అంతా నడుస్తుందనుకున్నాడు. గ్రహాలుకూడా ఎవరికో భయపడి తిరుగుతున్నాయనుకున్నాడు. అలా తిరుగుతు తిరుగుతూ గ్రహణం మూలంగా మునిగితే ఏమి మూడుతుందో అని మరింత భయపడి ప్రార్థనలు దానాలు చేసేవాడు. దానమిస్తే గ్రహాలు ప్రసన్నమౌతాయా? ప్రసన్నమయ్యేయితే సూర్యగ్రహం ఎండకాలంలో ఎందుకు కాలుస్తుంది. చలికాలంలో ఎందుకు వేడి తగ్గుతుంది దానమిస్తే, ప్రార్థిస్తే ప్రసన్నమైనట్టు దాఖలా చూపగలరా? ఇదంతా అపాదించేజ్యోతిష్కుడే ఒక గ్రహమన్నాడు దయానంద సరస్వతి. "యే గృహ్ణంతి తే గ్రహాః" ఎవరు (దానాలు ధర్మాలు) తీసుకుంటారో అనే గ్రహాలు అనేవ్యుత్పత్తిని బట్టి.

ఇంతేకాదు. గ్రహాలు ఆగ్రహించాయని, మంత్రాలువేరె గ్రహాల పేర్లు పాలిక వుంచాలి అని ఆగ్రహాల మంత్రాలే అని విడి మిడి జ్ఞానం కలవారు బనాయించారు. "ఆకృష్ణేన రజసా" అనేది. సూర్యగ్రహ మంత్రం. "ఇమం దేవా అసపత్నగం సువధ్వం" అనేది చంద్రుణ్ణి సముదాయించడానికి. "అగ్నిర్మూర్ధా దివః కకుత్పతిః" అనేది కుజునికోపంతగ్గించడానికి. "ఉద్బుధ్యస్వాగ్నే" అనేది బుధుణ్ణి బుజ్జగించడానికి. "బృహస్పతే అతియదర్యో" గురువును గౌరవించడానికి "శుక్రమంధః" శుక్రుణ్ణి చిచ్చికొట్టడానికి. "శన్నోదేవీరభిష్టయ" శనిశాపం తప్పించుకోడానికి. "కయానశ్చిత్ర ఆభువత్" రాహువు కోపం తగ్గించడానికి

శిశుం కృష్ణున్ని కేత నే శిశువుభీతి తొలగించడానికి. అనాదర అవయనమున్న జ్యోతిష్కుల ఈ వ్యాఖ్యానాలకు దయానంద సరస్వతి నాలకప్పడాడు అకృషేన అనేది సూర్యుని భూమ్యాకర్షణ శక్తికి సంబంధించిందని, రెండవది రాజగుణ విధాయకమని, మూడవది అగ్నిని తెలిపేదని, నాల్గవది యజమాన సంబంధమైనదని, ఐదవది విద్యాంశసూచకమని, ఆరవది వీర్యం, అన్నం తెలిపేదని, ఏడవది జన్మప్రాణ నిరూపకమని, ఎనిమిదవది మిత్రవిచారకమని తొమ్మిదవది జ్ఞానగ్రహణ విధాయకమని ఆయన వివరించారు.

ఇంతకూ, విజ్ఞానంవికసించినప్పుడు చంద్రలోకం, కుజలోకం అంటే బాగుంటుంది. చంద్రుడు పట్టి దుమ్ముకొట్టినవాడు. గురుత్వాకర్షణలేని వాడు, మిట్టలు, పల్లాలు వున్నవాడు అని తెలిసిన తర్వాత కూడా దేవత అంటే ఎవడు నమ్ముతాడు? దేవత కానప్పుడు, అనుగ్రహమూ అవసరం లేదు; ఆగ్రహమూ లేదు.

కుజుని సంగతీ ఇలాంటిదే. పసిరిక కనిపిస్తున్నదు అక్కడ. ప్రాణికోటి వుందేమో అని శాస్త్రజ్ఞులు పరిశోధిస్తున్నారు మరి దేవత ఎలా అవుతాడు? ఎర్రగా కనిపిస్తే రౌద్రాకారం, యుద్ధదేవత అన్నారు. భూమికూడా అంతరిక్షంలో మరోక చోటినుంచి చూస్తే ఎర్రగా కనిపిస్తుందట. దానికి కారణం సూర్యకాంతి ఏమీ లేని బుగ్గిగా వున్న చంద్రునిమీద ప్రతిఫలించినట్టు కాక చెట్టు చేమా వుండడంవల్ల కొంత అస్పష్టంగా కనిపించడమే. కోపం వస్తే ముఖం ఎర్రబడుతుంది. రక్తం ఎర్రగావుంది. కనుక ఎరుపు యుద్ధపురంగయింది. కుజునికి అది ఆరోపించారు.

ఈ గ్రహాల సూక్ష్మశక్తి మనమీదపడి మార్పులు కలిగిస్తాయంటారు దైవజ్ఞులు. పెద్దగా కనిపించేసూర్యచంద్రుల కాంతివల్లనే మనస్సు కేమీ కలుగదు. కలిగినా కాయకే కానీ మనస్సుకు సంబంధించిన సుఖదుఃఖాలు కలుగవు భాగ్యభాగ్యాలు అసలే కలుగవు కదా. చిన్నగ్రహాల ఫలితాలేమిటి? ఎతావతా, జ్యోతిషం శక్కన విజ్ఞానశాస్త్రాలవంటిది కాదని, అసలు శాస్త్రమే కాదని, శాస్త్రమనడానికి నిరూపణ ఏమీ లేదని తేలిన తేకదూ?

అయితే ఫలితాలు జరుగుతున్నాయే? అబద్ధమనడం ఎలా? అదంతా భ్రమ. మనలోగల సహజమైన కుతూహలాన్ని దౌర్బల్యాన్ని జ్యోతిష్కులు కనిపెట్టి మనస్సు తెలుసుకుని భవిష్యద్వాణి పలుకుతారు. బాగా పరిశీలించి చూడండి. కచ్చితంగా ఏదీ చెప్పరు. చాలావరకు అవుతుందంటారు. లేకపోతే అయ్యే అవకాశాలున్నాయంటారు. కచ్చితంగా చెప్పమనండి రెండూ రెండూ నాలుగన్నట్టుగా చెప్పరు. మనకు సహజంగా భవిష్యత్తును గురించి ఉత్కంఠ వుంటుందని మొదట్లోనే అన్నాను కదూ? దానిని కొద్దిగా కెలుకుతారు దైవజ్ఞులు. దానితో మనం మొగం ఇంతచేసి వింటాము. ఏదో కొంత జరిగిందనుకోండి. అక్కడి కక్కడే సంతోషిస్తాము. అల్పసంతోషులం.

పెద్ద పెద్దవారు పెట్టిన ఫలితాలేతప్పాయి. వశిష్ఠుడంతటివాడు రామచంద్రునికి పట్టాభిషేక లగ్నం పెట్టి చేతికి ప్రతిసరం కట్టాడుగదా! ఏమైంది? పట్టాభిషేకానికిమారు, పశువులు తీయవలసివచ్చింది అడవికి. జ్యోతిషం, లగ్నబలం ఏమయాయి? అంతేకాక, రామచంద్రునికి ఐదు గ్రహాలుచ్చస్థానంలో ఉన్నాయట. కటకంలో గురుచంద్రులున్నారట. అంతా బూటకం, గ్రహాలు చేసేదేవుంటే అంత తారుమారయేదీ.

భోజరాజు పుట్టినప్పుడు తండ్రికి గండమని, దైవజ్ఞులుచెప్పి, ఆ శిశువును అడవిలో వదలిపెట్టమన్నారట. మతిమంతుడైన మంత్రి ఒకడు మహారాజా, ఎవరి దైవజ్ఞులు, ఉదరంభరులు, మాటవినకండి అని బుదలించాడు కాబట్టే సరిపోయింది. కన్నబిడ్డని ఎవడైనా జోస్యులమాటవిని కోల్పోతాడా?


భాస్కరాచార్యుడు మహావిద్వాంసుడు. ఆయన లీలావతి గణితం రచనకు ఆధారంకూడా ముహూర్తం తప్పిన మనఃక్లేశమేనంటారు. కన్నకూతురు తన ముహూర్తంవల్ల విధవకాగా, కష్టపడి ఆమె పేరుకొద్దీ తన గణిత గ్రంథానికి ఆమెపేరు పెట్టాడంటారు అంతటి వాని ముహూర్తగణనం ఏమైంది?

విద్యారణ్యుడు విజయనగర నిర్మాణానికి ముహూర్తం పెట్టాడట. నేను ఫలానా వేళకు శంఖం ఊదుతాను. ఆ వేళకు సరిగ్గా శంకుస్థాపన జరగాలి. అని చెప్పాడట. అంతలోగా ఎవరో దాసయ్య శంఖనాదం వినిపించి అసలు ముహూర్తానికిముందే శంకుస్థాపన కావడంవల్ల సరైన ముహూర్తంలో కావందువల్ల ఆ పట్టణం మున్నూరేండ్లకంటే వుండదన్నాడట. ఇదొక కట్టుకథ. అంతకట్టుదిట్టంగా రాజధాని కట్టే వారు, దాసయ్య శంఖనాదానికి మోసపోతారా? ప్రభుత్వపుఏర్పాట్లా మరేమన్నానా? ముస్లిం మహావాహినిముందు నిలబడలేక కూలిపోయింది మున్నూరేండ్లకు అవడం సబబు. దానికి లేనిపోని కథ ఒకటి అల్లారు, ముహూర్తానికి దబ్బతగలకుండా.

జ్యోతిషం అబద్ధమనడం ఇప్పటిది కాదు. బుద్ధుని కాలంనుంచే వుంది. అబద్ధమని నిరూపించే పెక్కుకథలు జాతకకథలలో ఉన్నాయి. ఒకసారి ఒక జ్యోతిష్కుడు ఒకగృహస్థుని కుమారునిచూచి ఇద్దు కానికి ఏవేవో యోగాలు చెప్పాడట. బుద్ధుడు అవన్నీ అబద్ధమని నిరూపించాడట. మరోకసారి జ్యోతిష్కుల, కుపణకుల మాటలునమ్మి, ఒక మూర్ఖుడు గర్భిణి అయిన తన భార్యనువదలిపెట్టగ, బుద్ధుడు, వాడిని ఒప్పించలేకపోయాడు. తనకేదో గండంవుందని, భార్యను ఏలనని ఆ మూర్ఖుడన్నాడు. ఆమె అడవిలో ప్రసవిస్తే బుద్ధుడు ఆమెను సపుత్రకంగా రక్షించి, రాజు పెంచేట్టు ఏర్పాటు చేశాడట. తండ్రి ఏమీ బావాలేదు. పెట్టాలేదు. రాజాజ్ఞను పొంది వాడు తనపుత్రుని కళత్రాన్ని స్వీకరించాడట. జ్యోతిషమేమైంది? కనుకనే వేమన మంచి ముహూర్తం పెడితే "ముండెట్లు మోసెరా?" అన్నాడు.

ఇక నాడీ గ్రంథాలు: వీటి పిచ్చి చాలా చాలా వేవుంది జనంలో. గుడ్డేటుగా ఏవో తగులగానే జాతకుని మొగం అంతవుతుంది. నాడీగ్రంథరచయితలగణిత చాతుర్యం, ప్రసారప్రజ్ఞ గొప్పవే. రోజుకు 12 లగ్నా

(54-వ పేజీ చూడండి)



నేను ఫైనలియరు బి. ఎ. చదువుతూన్న రోజులవి. కాలేజీ చదువు పూర్తి కాకముందే, మా వాళ్ళు నా వివాహం జరిపించేశారు. అప్పటికి నా పెళ్ళయి ఆరు నెలలయివుంటుంది. చదివిన చదువు సాంతం పూర్తిచెయ్యాలని నేను మావాళ్ళ దగ్గర నిలిచిపోయాను. ఉద్యోగరీత్యా వుండానికి అక్కడ కాలం వీలుచిక్కక ఆయన వెళ్ళిపోయారు. కాని, దైవనిర్ణయాన్న మేమిద్దరం ఒకరి కొకరు దగ్గర స్థలాల్లో వుండడంచేత, తరుచు, వారం చివరి శెలవుల్లోను, కాలేజీ లేని రోజుల్లోను కలుసుకుంటూ వుండేవాళ్ళం.

ఆ రోజు చెప్పిన మాటప్రకారం ఆయన రావలసినరోజు. ప్రొద్దున్న వచ్చే వేళ దాటిపోయింది. సాయంత్రం. వస్తారు కాబోలనుకుని కాలేజీకి ప్రయాణమై వెడుతున్నాను. పుస్తకాలు పట్టుకుని వీధిలో కాలెడుతున్న నాకు, పోస్టుమాన్ 'టెలిగ్రామ్' అందించాడు. అతన్ని చూడగానే పిల్లి శకునం వచ్చినట్లు బాధపడ్డాను. 'ఈయన రారని' యిచ్చారు...అనుకుంటూ



కాగితం పైకి తీశాను...ఆశ్చర్యం...

“మెయిల్లో వస్తున్నాను...అన్నీ తెస్తున్నాను...” అందులో సారాంశం...సంతోషం పట్టలేక “అమ్మా...”అంటూ పొలికేక పెట్టాను. కేక విని ప్రక్కగదిలోంచి అన్నయ్య వచ్చాడు.

“ఏవిటే...బావగారి ఆగమనమా...!” అన్నాడు చేతిలో టెలిగ్రాం చూస్తు. అవునన్నట్టు తలూపాను.

‘అదీ సంగతి. అమ్మగారు కోరినవన్నీ తీసుకొస్తున్నారు.’ వెక్కిరింపుగా అన్నాడు. ‘ఇంకేం...సైలాను గాజులు, శాంతినివాసం జాకట్టు, పార్గాన్ చీర.’ అన్ని మనిషితో బాటే వస్తున్నా యన్నమాట.” అని నవ్వుకుంటూ లోపలికి వెళ్ళిపోయాడు.

ఎంతమంచివారు...అడిగిందేతడవుగా కొని తెస్తున్నారు. పాపం...ఎన్నడూ బజారువెంట తిరుగని మనిషి నాకోసం ఎన్ని షాపులు గాలించారో.

కాలేజికి లీవు వ్రాసి అన్నయ్య చేతికిచ్చి, కారుతీయమని డ్రైవరుకి చెప్పి అమ్మకి చెప్పివద్దామని లోపలికి వచ్చాను. నాకంటెముందుగానే అన్నయ్య వారి రాకను నివేదించాడు కాబోలు త్వరగా తెమలమని అమ్మ ఆర్డరు వేసింది.

మెయిలు రాకకి యింక అరగంట టైం వుందనుకొని గబగబ డ్రెస్సు చేసుకుని, ఆదరా బాదరా, స్టేషనుకి కారులో వచ్చిపడ్డాను. నేనెంత వుత్సాహంతో వచ్చానో, రైలు అంతకంతకు లేటు. వెయిటింగ్ రూంలో కూర్చుని విసుగెత్తిపోయాను. బయటకు వచ్చి తిరుగుదామనుకుంటే, కాలేజీ స్టూడెంట్సు గోలచేస్తారని మనస్సులో బెదురు. అలానే మనస్సు చిక్కబట్టుకుని, దిగాలుపడి కూర్చున్నాను. ఎంతసేపలా గడిపానో, గంటకొట్టేసరి టక్కున వులిక్కిపడి లేచాను. మెయిలు వచ్చివెళ్ళిపోయింది రావలసిన వారు రాలేదు. నా మనస్సు చివుక్కుమంది.

స్టేషను యివతలకి వచ్చేస్తు గేటుదగ్గర టిక్కెట్టు యివ్వబోయాను. నా పరాజయం గ్రహించాడు కాబోలు టికెట్టు కలక్టరు.

‘యివ్వాళ ఫస్టుకదండీ” అన్నాడు నలుగురికీ వినబడేటట్లు.

“అయితే ఏమిటి విశేషం” పక్కవాడెవడో అడిగారు.

“ఒట్టి ఫస్టు కాదులెండి. ఏప్రిల్ ఫస్టు” అన్నాడు ముసిముసిగా నవ్వుతూ.

నాకు ఏడుపు పర్యంతం అయింది. ముఖం చాటుచేసుకుని యింటికివచ్చి దిగులుగా పడుకున్నాను. నన్ను ఫూల్ చెయ్యాలని యిచ్చిన టెలిగ్రాం అన్నమాట. ఆయన వస్తారన్న ఆనందంలో ఆ వేళ విశేషమేమిటో వూహించుకోలేకపోయాను. మనిషికి ప్రతీకారం చెయ్యాలి.

ఆ రాత్రి భోజనాల వేళ మా వాళ్ళంతా నాకుజరిగినపరాభవాన్ని పరామర్శించారు. నాన్నగారయితే అల్లుడి తెలివితేటలకు ఆశ్చర్యపడి అన్నం తినటమే మానేసి నవ్వారు. అమ్మయితే ఆయనెందుకు రాలేదోనని కారణం వెతుకుతూనే వుంది. కాని వేళాకోళమని నమ్మటం లేదు. వదిన సరే సరి. ముసిముసి నవ్వులు నవ్వడం “పాపం రైలు అందలేదు కాబోలు” అనేది. నాకు మహాఉక్రోషం వచ్చేది. “అవును ఆయన పొట్టివారుగా. రైలు ఎత్తు ఎలాగ అందుతుంది.” అనేదాన్ని కోపంగా. తను ఆ కాలంలో అన్నయ్యాని రమ్మని పదేపదే రాసినమాటలు మరిచిపోయింది కాబోలు. యిలాగే ఆరాత్రంతా గడిచింది

అర్ధరాత్రి రెండుగంట లయింది. అంతవరకు కునుకయినాపట్టని నాకు మాగన్నుగా నిద్రవస్తోంది. వీధితలుపు తీసిన చప్పుడయింది. హాల్లోంచి అమ్మా, నాన్నల మాట వినిపిస్తోంది. జవాబుగా ఆయనమాట వినిపిస్తోంది.

“మీ అమ్మాయి కెలా వుంది.” ఆయన



అద్దె యిలు

(మొదటి బహుమతి రు 10)

నా మిత్రుణ్ణి అందరూ ముక్తసరిగా రెడ్డి అంటారు. బి. ఏ పూర్తిచేశాక ఒక పల్లెటూరి హైస్కూల్లో ఉద్యోగము దొరికింది. ఉండేందుకు వసతిగా తోడి టీచర్లతో ఒక యిలు చూసేదానికి పోయినారు పూజారిలు. రెండంతస్తులు, ముందు పంచ, వెనక పెరడు, ఎదురుగా వీధిలో బావి. వాకిలిలో ఒక బెంచి యింటి యజమానిని "ఎంతండీ" అని అడిగినారు.

ఇరవై రూపాయలని జవాబు

వెంటనే రెడ్డి 'మేము కొనడానికి కొద్ది యావ వచ్చినది" అన్నాడు.

పి. గోపాలరెడ్డి, బెంగుళూరు.)

బెలూన్

(రెండవ బహుమతి రు. 5)

మా క్లాస్ ఫ్రెండ్ శ్యామల గారు పంతొమ్మిదేళ్ల క్రితం డాక్టరై ఈ వూళ్లోనే ప్రాక్టీసు పెట్టింది. ఒకరోజు డాక్టర్ శ్యామలగారను అయిదో నెల కడుపుతో వున్న మొదటి కాన్పుకొక కాపురస్తురాలు వచ్చిందట. ఆమెను అన్ని పరీక్షలు చేసి బ్లడ్ ప్రెషర్ కూడా చూసిందట. ప్రతి నెలా యిలా పరీక్ష చేయించుకోవడం గర్భిణీ స్త్రీలకు మంచిదని, నిండు నెలలలోని స్త్రీలు ఈ సమయంలో చాల జాగ్రత్త వహించాలని ఒక పెద్ద లెక్చర్ యిచ్చిందట తను. ఆమె అనంతరం బాగా విన్నానని ప్రతి నెలా వస్తూ వుండేదట. అలాగే తొమ్మిదో నెలకూడా వచ్చిందట ఆమె. మామూలు ప్రకారమే ఈసారికూడా తను బ్లడ్ ప్రెషర్ తీసుకుందట. అప్పుడు ఆమె భర్త వచ్చి వారడు ప్రక్క నెవుండే పెద్దగా నవ్వడం ప్రారంభించాడట. శ్యామల వెంటనే బ్లడ్ ప్రెషర్ తీసుకుంటున్న

(బ్లడ్) ప్రెషర్ తీసుకోవడం ఆపి – ఎందుకు నవ్వుతున్నారని అడిగిందట ఆ పుత్రరత్నం. "హో – ప్రతి నెలా మీరు గాలి కొట్టడం మొదలు పెట్టిన్నాటి నుంచి మా అమ్మ కడుపు బెలూన్ లాగా పెరిగిపోతున్నది" అన్నాడట.

కె. యస్. సుబ్రహ్మణ్యం

(హైదరాబాద్)

"రిక్షా తమాషా"

(రెండవ బహుమతి రు. 5)

ఈ సంఘటన జరిగి మూడు సంవత్సరాలు కావస్తుంటుంది. కాలేజీ సెలవు లివ్వటంతో మా అక్కయ్యగారి వూరు, వెళ్ళేను. అక్కడ ఒకరోజు బజారులో హోటలుకెళ్ళి తిరుగుతూ వచ్చాను. కళ్ళు తిరుగుతున్నట్లనిపించింది. ఇంటికి నడిచి వెళ్ళే పరిస్థితిలో లేను. వెంటనే నా కళ్ళు హోటలు ముందున్న ఒక రిక్షామీద పడ్డాయి. నా చాలా ముద్దాని అనుకుంటాను. రిక్షా వాడు బండి కావాలా బాబు అన్నాడు. భవనమందిరం దగ్గర మా అక్కయ్యగారింటికెంత తీసుకుంటావని అడుగగా వాడొక్క సారే 'అర్ధరూపాయి బాబు' అన్నాడు. ఆ వూరు ఏరకపోయినా "మాదీపురేగా వచ్చాయి, పావలాకంటే ఎక్కువివ్వను" అన్నాను. నేను అంతదూరము పావలా కన్నా తీసుకురాలేదు. బోణీ బేరం అవటం వల్ల పావలా కొప్పుకున్నాను. ఎక్కండి బాబు అన్నాడు. చాల చివరకు రిక్షావాడిని సంపాదించిన నా తెలివితేటలకు నేనే మురిసిపోతూ రిక్షా ఎక్కి కూర్చున్నాను. బాబు కాలి బాటలోంది. కిరాయి డబ్బులు కొత్త ఇప్పుందాడి. అప్పుడే ఇట్టే తగి ఒక్క నిముషంలో వచ్చేస్తానని డబ్బులు తీసుకొని హోటలులోనికి వెళ్ళాడు. నేను నా చేతిలోనున్న పేపరు చదవడంలో మునిగిపోయాను. పేపరు చదివి, చదివి విసు

కెత్తింది గాని రిక్షావాడు రంతులేదు. అప్పుడే, 'రిక్షా ఎక్కడికి తీసుకొనిపొమ్మంటారు బాబు.' అన్న రిక్షావాడి మాటవిని తలపైకెత్తాను. ఇంకేముంది ఇందాక డబ్బులు తీసుకొని పోయినవాడు రిక్షావాడు కాదు. ఇద్దరిలో ఆ రిక్షా ఎవరిదో నని తెల్లబోయి చూస్తూ ఈ రిక్షా నీ దెందుకయింది అని ప్రశ్నించాను. నాదే బాబు అని లైసెన్సు బిళ్ళ చూపించాడు. నా తల తిరుగుడు ఇంకా ఎక్కువయ్యి చేసేదిమీ లేక ఆ రిక్షాలోనే ఇంటికెళ్ళి వాడికి డబ్బులిచ్చి పంపేశాను.

ఎం. రాజారామ మోహనరాయి

(ఏలూరు)

విశ్వామిత్రుడు

(రెండవ బహుమతి రు. 5)

అది నేను ఫస్టుఫారం చదివే రోజులు. ఒకదినం బడికి వెళ్ళలేదు. ఆ మర్నాడు వెళ్ళాను. ఆ వేళ మొదటిపీరియడ్ ఇంగ్లీషు. ఇంగ్లీషు మాస్టారంటే మాస్టర్లు మాస్టర్లకే హడలు, ఇహ వాడు కొత్తం భయం లేదని నేనిలా చెప్పేదా! క్లాసుకు రాగానే అటెండెన్సు వేయడం మొదలెట్టారు. నా పేరువద్ద కొచ్చి ఆగి "నిన్నెందుకు బడికి లేదురా" అన్నారు. (నేనంతకుముందు ఈ రకపు ఈ ప్రశ్న వేస్తారు, నేను సమాధానము చెప్పవలసొస్తుంది అని అనుకోనంటే ఏదో ఒకటి నిర్ణయించుకొని వుండేవాణ్ణేమో) నాకు నోట్లోంచి మాటరాలేదు ఏం చెప్పకుండా గుడ్లప్పగించి చూస్తూ వుండిపోయాను. "ఏరా" అన్నారు మళ్ళీ అప్రయత్నంగా "నాకసుపులోతలకాయ నొప్పిగా ఉండింది సార్" అన్నాను. అంతే, క్లాస్రూం, నవ్వుల నిముషంవరకూ మాస్టారు ఎటు తెలియనే లేదు.

కె. పి. గమునాయుడు నాయుడు,

(నెల్లూరు.)

అనుకున్నారు. అంతి నిద్దరలోను నాకు నవ్వాగింది కాదు. అన్నయ్యకూడా హోటలులోకి వచ్చారు నాకోసం

"ఎవరమ్మాయికి బావా!" అంటున్నారు

"మీ పెళ్లి లీకైనట్టయ్...వంట్లో బాగుండలేదని నా మంత్రం వైరిచ్చావుగా" అంటున్నారాయన.

"పెళ్ళి తనవానికి నువ్వు రాలేదని యిచ్చి వుంటుంది." అని సర్దిచెప్పింది అమ్మ

"తన పేరులో యిచ్చివుంటే అనుమానించే వాడినే కాని మీ నాన్నగారి పేరుతో వుంది. అక్కడికీ తటపటాయించాను.

వాళ్ళు వింటేగా ...తరిమి పంపారు,.. ఇంతకీ ... ఎక్కడుందదీ" అన్నారాయన.

.. గోపలకించారని దొంగనిద్ర నటించాను.

"కాదు బావా! నువ్వు, వండ్రపుల్ ఫూల్" అన్న మాట అని పెద్దమాట ప్రయోగించాడు అన్నయ్య.

"అవేం మాటలురా!" అమ్మ గదిమింది

"దానికేం గాని.. వివరాలు సవిస్తరంగా చెబితే, కాస్సేపు పడుకుందాం ..." అన్నారు నాన్నగారు ఒదిన నన్ను బలవంతాన లేపి లాక్కొచ్చి వాళ్ళముందర కూర్చోబెట్టిందితరువాత మాస్టేవవ్వేపుంది.

జాలేసింది. నేనంటే ఎంత అభిమానం...నిజమా!

"మరి ప్రొద్దున్న నన్ను ఫూల్ చేశావుగా .. ఇప్పుడు తీరిపోయింది," అన్నాను కొంటెగా చూస్తూ.

"మాట్లాడకుండా ఫూల్స్ యిద్దరూ వెళ్ళి పడుకోండి, రేపు మాట్లాడుదాం మిగతా సంగతి." అని ఆదేశించాడు అన్నయ్య.

"యం ... ఫూల్ పడు.." తోయ్యబోయారాయన

"యూ...టూ..." అన్నాను చేయి కలుపుతూ. అందరూ పకాలున నవ్వుకుని ఎవరి గదుల్లోకి వాళ్ళం వెళ్ళిపోయాం. ★

తీర్థయాత్ర

-- పద్మావతి --

"అమ్మా తాతయ్యొచ్చాడే!" అంటూ ఆడుకొంటున్న బొమ్మల నక్కడే వదిలేసి లోపలికి పరుగెత్తింది వసంత. గదిలో పత్రిక తిరగేస్తున్న మంగ పగడాల పెదవులమీద మధుర మందస్మిత మొకటి మనోహర నాట్యం చేసింది. పత్రిక నక్కడ వదిలేసి, తాచులాంటి జడకొస మెలిపెడుతూ హాలోకున్న గది ద్వారం ఆనుకుని నిలబడింది మంగ. ఫలహారం చేసేందుకు కుంపటిలో బొగ్గు లేస్తున్న జానికమ్మ మసి చేతులతోనే హాల్లోకొచ్చింది తండ్రి నాహ్వానించేందుకు.

"ఇప్పుడేనా రావడం నాన్నా! ఇన్నాళ్ళకన్నా మేం గుర్తొచ్చినందుకు సంతోషం!"

"అవునమ్మాయ్! మీకేం మాటలు చెప్తావు! మీ ముగ్గుర్నీ నేను కలగంటున్నా నంటే నమ్ము..."

"పోనీ నాన్నా! మాకోసం నువ్వు బాధ పడ్డమెందుకు. అమ్మా, వెంకట్రమణా కులాసాగా ఉన్నారా? మేం పగవాళ్ళమైపోయాము. పగవాళ్ళింటికి వెళ్ళొద్దని చెప్పారా?" జానికమ్మ కొంచెం రోషంగా అంది.

"అదికాదే అమ్మాయ్! తప్పంతా వెంకట్రమణదే అంటావా?" ముసలాయన బాధగా నవ్వుతూ అన్నాడు.

'ఇంకెందుకు నాన్నా! తప్పంతా మా ఆయనదే... కాళ్ళు కడుక్కుందువుగాని రా" ముసలాయన లేచి కాళ్ళు చేతులు కడుక్కొచ్చాడు. జానికమ్మ కాఫీ తెచ్చేందుకు వంటింట్లోకెళ్ళింది.

"ఇదిగో చూడు! వసంతా! యీ బొమ్మ నీకే! ఎలా వుంది? ఏమే? మంగా! అలా చిక్కిపోయావు."

"బలేబాగుంది తాతయ్యా! రఘు వచ్చాడు. రఘుకు లేదుగదూ తాతయ్యా!"

"ఊహూ!..." రఘును తన దగ్గరకు తీసుకుంటూ తలూపాడు ముసలాయన.

"తాతయ్యా! ఈ పూలెవరికి?" సంచిలోనుండి పూలపొట్లం పైకి తీస్తూ అడిగింది వసంత.

"అది మంగకే! మీబావ పంపాడు." మంగవైపు చూసి నవ్వుతూ అన్నాడు ముసలాయన

"పో తాతయ్యా! బావ నాకెందుకు పంపుతాడు" బాధగా అంది మంగ.

జానికమ్మ కాఫీ తెచ్చి తండ్రికిచ్చింది.

"అమ్మాయ్! మంగ మాటేమో! వెంకట్రమణ ఎలా వున్నాడని కూడా అడగలేదు. తండ్రిని మించిన కూతురే యిది" కాఫీ చప్పరిస్తూ అన్నాడు ముసలాయన.

నిట్టూరుస్తూ కూలబడింది జానికమ్మ.

"ఇంతకూ మీ ఆయన ఏమంటాడు?" కాఫీ గ్లాసు క్రిందపెడ్తూ అన్నాడు ముసలాయన.

"ఏమంటారు? ఎప్పటిమాటే."

"వాడొచ్చి తీసికెళ్తేగానీ మంగను పంపడన్నమాట! అంతేగదూ?"

"ఊ...నువ్వు వాణ్ణి కాస్త కదమాయిస్తే ఏం నాన్నా? వచ్చి తీసుకుపోడూ?" తండ్రివైపు చూస్తూ అంది జానికమ్మ.

"వాడు అచ్చు మీ అన్నను తీసిపెట్టాడే జానకీ! వాడు వచ్చి ఎక్కడున్నాడోగానీ నిన్ను సుఖంగా యిచ్చిపోయ్యాడు. అదే మూర్ఖం విడకి! నే చెప్పక నేమా?" కళ్ళొత్తుకుంటూ అన్నాడు ముసలాయన.

"తాతయ్యెందుకు చెప్తాడమ్మా! బావ ఏమనుకుంటే తాతయ్య అలా ఆడ్తాడు!" కసురుతూ అంది మంగ.

"సరేలే! నువ్వొచ్చి నీ యిష్టమొచ్చినట్టు ఆడేటట్టు చూసుకో"

మంగ కోపంతో ముఖం ముడుచుకుంది.

"సరే! నువ్వేమంటావే" కూతురువైపు చూస్తూ అన్నాడు ముసలాయన.

"నా దేముంది నాన్నా! ఆయన్ను కాదని నేను పంపనా?"

"వాడొచ్చి తీసికెళ్ళడు లేదు. ఈయన గారు పంపేది లేదు.........యింక యింతే నన్నమాట?"

"దాని కర్మ ఎలావుంటే అలా అవుతుంది" పైట కొంగుతో కళ్ళొత్తుకుంటూ అంది జానికమ్మ.

ఇంతలో ప్రకాశరావు ఆఫీసునుండి రావడంతో ఆ సంభాషణ అంతటితో ముగిసింది.

"ఏమండీ! ఎప్పుడు రావడం?" మామగారి కెదురుగా కుర్చీలో కూర్చుంటూ అడిగాడు ప్రకాశరావు.

"ఇప్పుడేనోయ్!"

"ఏమిటి విశేషం!" అన్నట్లు చూస్తున్నాయి కళ్ళద్దాలోనుండి ప్రకాశరావు కళ్ళు ముసలాయన వైపు.

"ఏముంది కొండలవాణ్ణి దర్శించుకుందామని. దారేగదూ పిల్లల్ని చూసిపోదామని..." అన్నాడు ముసలాయన.

"ఓహో!" అల్లుని కంఠంలో వ్యంగ్యం వినిపించగానే ముసలాయన గుండె జల్లుమంది.

మంగ యింక అక్కడ నిల్చోలేక గదిలోకెళ్ళింది. తల్లో ఏవేవో ఆలోచనలు తిరుగుతున్నాయి. అమ్మమ్మమీదా, బావమీదా చెప్పలేనంత కోపమొచ్చింది. బావ నిజంగా మోసగాడు! ఆ కల్లబొల్లి మాటలన్నీ తను నమ్మింది. నిజంగా తనమీద ప్రేముంటే పెళ్ళిపీటలమీదనుండి లేచిపోవడం మళ్ళింటికి కబురు చెయ్యడూ? అడిగేవాళ్ళకు జవాబు చెప్పలేక తను చచ్చిపోతుంది! పోనీ అమ్మమ్మకైనా ఆమాత్రం తెలీదూ? అమ్మమ్మ చెప్తే బావవినకుండా పోతాడా? చిన్నప్పట్నుండి తన చేతులమీద పెంచింది! ఆమాత్రం వినడూ? బావకు తనిచ్చి చేసుకోవాలని తనకు 'మంగా' అని పేరు పెట్టింది అమ్మమ్మేగదూ? మంగ విశాలమైన కళ్ళు నీళ్ళతో నిండాయి. తలుపు గడి పెట్టి మంచం మీద పడుకుని కళ్ళు మూసుకుంది భారంగా; హృదయం బరువుగా మూల్గింది.

ఆరోజు తనకు బాగా గుర్తుంది.

"మంగా! మీ బావ ఎవర్నో పెళ్ళికూతుర్ని చూసుకొచ్చాడు. నీయిష్టం మరి! జాగ్రత్తగా కాపాడుకో" అన్నాడు తాతయ్య నవ్వుతూ.

తనహృదయం విలవిల్లాడింది.

తర్వాత వారంరోజులకొచ్చాడు బావ. అమ్మా నాన్నా, ఆయన ముందే వెళ్ళారు. వాళ్ళ భోజనాలైనై. తనూ అడుక్కుంటాననుకుంది. కానీ తన మనసు నిలబడలేక ఆగిపోయింది. అమ్మ వంటింట్లో ఏమో వుంది. పుస్తకానికని గదిలోకొచ్చిన బావను నిలేసింది తను.

"నిజమేనా బావా!" తనకళ్ళు బావ కళ్ళలోని లోతులను చూస్తున్నాయి.

"ఊ........."

తనహృదయంలో మంటలు రేగాయి.

"పిల్ల పేరేంటి?" బాధనంతా అణిచేస్తూ అంది.

"మరదలు పిల్ల!"

"ఆ!" తను ఆశ్చర్యంతో నోరు తెరవకుండా వుండలేకపోయింది.

"అవును మంగా! మరదలు పిల్లంటే నువ్వే! ఓహో! ఓ పెద్ద బంగళా కట్టుకోవచ్చు! లేకుంటే కాపురం కొనక్కవచ్చు!" తనకళ్ళలోకి తమాషాగా చూస్తూ అన్నాడు బావ. బావ ఆపుకుండానే తనకళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"నీమీదే ఆశలు పెట్టుకున్న నన్నేం చేసావు?" అని అక్కడే బావకాళ్ళమీద వ్రాలి పడాలనిపించింది తనకు. కానీ ఆత్మాభిమానం అడ్డుపడింది. తనంటే లెక్కలేని బావయింకా తన ప్రేమ నెందుకు వెల్లడి చెయ్యాలి?

"అమ్మాయి బాగుంటుందా?" నవ్వుతూ అన్నదేగాని కళ్లల్లో నీళ్లను ఆపలేకపోయింది.

"ఓ! రంభే! అనుకో! గ్యారంటీ కలర్!" తనహృదయం చివుక్కుమంది.

"భగవంతుడిచ్చినదానికి మనమేం చెయ్యగలం బావా! నేను నల్లగా వుంటే నన్నూ అలా అనేవాడివేగా?" అమ్మాయెలా వుంటేనేం? కట్నమిస్తున్నారుగా దండిగా!" కసిగానే అంది తను.

"అవును మరి! అందుకేగా చేసుకోవడం" ఇక బావవైపు చూళ్ళేక తను తలదించుకుంది. కళ్ళల్లో నీళ్ళు చెంపలమీదగా జారాయి. బావ తన మునివేళ్ళతో గడ్డం పైకెత్తి తనతడికళ్ళల్లోకి చూశాడు జాలిగా—బాధగా.

"మంగా!"

"ఊఁ..."

ఏడుస్తున్నావా?"

"లే...దు"

"యీ నీలాలకళ్ళలో నీళ్ళు నే చూడలేను మంగా! తమాషాకంటే నిజమనుకున్నావా? ప్రపంచాన్నంతా కట్నంగా యిచ్చినా, నా మంగను తప్ప మరొకర్ని పెళ్ళి చేసుకుంటానా? పెళ్ళి చూపులకసలు పోలేను మంగా! తప్పనిసరిగా అమ్మాయిని చూడల్సొచ్చింది. ఇన్నిరోజులుగా యింటేవన్నమాట సద్వర్థం చేసుకుంది?" ఎడంచేత్తో తనగడ్డం ఎత్తిపట్టుకుని, కుడిచేత్తో చెంపలమీద కన్నీళ్ళు తుడుస్తూ—బాధగా—బరువుగా ఒక్కమాటే నొక్కిపలికాడు బావ-ఆరోజు.

తనకళ్ళు బావ కళ్ళల్లోకి చూసి నవ్వాయి.


"నీ కళ్ళలో ఎంత కాంతి వుంది మంగా!"

సన్నగా నవ్వుతూ అన్నాడు బావ.

తను బరువుగా కనురెప్పలను దించింది. బుగ్గమీద మెల్లగా మీటి పుస్తకం తీసుకుని వెళ్ళిపోయాడు బావ అమ్మ అటు రావడంతో. ఆలోచనలను ఆపి భారంగా నిట్టూర్చి కిటికీలోనుండి ఆకాశంవైపు సాగి చూసింది మంగ. వర్షాకాలం కావున్నా ఆకాశం మేఘావృతమైవుంది. ఆకాశంలాగే వుంది తన హృదయం అనుకుంది మంగ. కాని తన హృదయంలో మబ్బులు వర్షించే దెప్పుడో! తన హృదయం నిర్మలమయ్యేదెప్పుడో! ఊహు! తన హృదయంలో మబ్బులు వర్షించవు. జీవితాంతం యింతే! లేకుంటే నాన్నకి పట్టుదల ఎందుకూ?

తర్వాత తను బావను పెళ్ళిపీటల మీద చూసింది. తన మెళ్ళో కట్టేందుకు మంగళసూత్రం పట్టుకుని లేచినిలబడ్డ బావ మనోజ్ఞ

ఎప్పుడూ ఇంతే—32 శంకర్.



స్వరూపాన్ని ఏనాటికీ తను మర్చిపోలేదు. అమ్మమ్మ తన బరువైన ప్రాణికెపని తీపట్టుకోగా—ఆ కన్యాంతం తనదాన్నిగా చేసుకున్నట్టు పవిత్రబంధాన్ని తన మెళ్ళో ముడివేసాడు. తను—ఆ మధురమాహ్వానిక జగత్తులో నుంచి మేలుకోకముందే పెళ్ళిపందిర్లో నే ఏదో గోల బయలుదేరింది. బావ స్నేహితుల్తో నాన్న తగువేస్తున్నారు. ఆనాటి—ఆ చిన్న తగవు యింతదూరం దారితీస్తుందని ఎవరనుకున్నారు?

పెళ్ళిపీటలనుండి లేచి బావ, తనస్నేహితుల తరఫున వకాల్తా పుచ్చుకోవడం—మాటా మాటా పెరిగి చివరకు నాన్న బావపై చెయ్యిచేసుకోవడం జరిగింది. బావ ఆ అవమానాన్ని భరించలేక అమ్మమ్మనూ, తాతయ్యనూ, స్నేహితుల్ని తీసికొని బండెక్కాడు. అమ్మ ప్రార్థనలూ, కన్నీళ్ళు వాళ్ళని ఆపలేకపోయాయి. ఇదంతా తనకు కలగన్నట్టు మనోప్రపంచంలో వుండిపోయాయి నాన్న. తర్వాత తాతగారు సంధి నెరపడానికొచ్చారు.

"వాడొచ్చి క్షమాపణ కోరుకుని తీసికెళితే పంపేది!"

"వాడు రాడనుకో! పంపేదిలేదా?"

"ఏం చెడిందానికంటే? మేమేమంత అభిమానం చచ్చిన పిసుగలం కాదు. తీసికెళ్ళకుంటే వుంటుంది. నా బిడ్డ నాకేం బరువుగాదు."

నాన్న హుంకరించాడు.

"అయితే దాన్నింట్లో పెట్టుకుని 'ఊరికి' ఏం జవాబు చెప్తావు?" తాతయ్య తన పిసరి జ్ఞానాన్ని చూపించాడు.

"నేనేం లోకానికి భయపడేవాణ్ణి కాను. వచ్చే సంవత్సరం మెడిసిన్‌లో చేర్పిస్తా. అడ్డమైనవాళ్ళకలా జవాబు చెప్పాల్సిన అవసరం నాకేం లేదు" నాన్న తన ఆఫీసరు హుందా చూపించాడు. అమ్మ కన్నీళ్ళు నాన్న హృదయాన్ని కదల్చలేకపోయాయి.

అంతే! తాతయ్య వెళ్ళిపోయారు. నెలలు గడిచిపోయాయి. బావ రాలేదు. నాన్న పంపలేదు. నాన్నది తప్పంటాడు బావ. బావది తప్పంటాడు నాన్న. ఎవరిది తప్పో తనకీనాటికీ తెలీదు! బావ కఠినత్వానికి, నాన్న మూర్ఖత్వానికీ తన హృదయకుసుమం నలిగిపోయింది.

"ఏమేవ్! మీ నాన్న మళ్ళీ పెళ్ళి చేస్తాడేంటి? అని నవ్వుతూ ఓరోజు పేరంటంలో అన్న స్నేహితురాలి మాటను చిరునవ్వుతో భగభగమండే హృదయంలోకి స్వీకరించింది. అంతే ఆనాడు వెళ్ళిన తను మళ్ళీ యీరోజు చూసుంది. కాని ఫలితం ఒకటే! నాన్నకు ఆత్మాభిమానం జాస్తి. అలకన్నా జాస్తి బావకు. తనకు తెలుసు యిద్దరో ఎవ్వరూ ఓడిపోరు.

"మంగా!" ముసలాయన గొంతు. ఆలోచనలను ఆపి—హాల్లోకొచ్చింది మంగ. ఎఱ్ఱబడ్డ మంగకళ్ళు అసలు విషయాన్ని పట్టిచ్చాయి ముసలాయనకు.

"ఏం చేస్తున్నావే గదిలో? మీ బావను తలచుకొంటున్నావా?"

"అంత అవసరం యిక్కడెవరికీ లేదు" మంగ కోపంగా అంది.

"నిజంగా మీ నాన్నకు కూతురివే నువ్వు! నా బంగారు తల్లీ! మంగా! నిజం

(59-వ పేజీ చూడండి)

ప్రతిమ

భాస నాటక కథ

అక్కడ భరత, సుమంత్రులను చూచి ఆశ్చర్యచకితుడైనాడు సౌమిత్రి.

భరతుడు ఆనందబాష్ప కలిత నేత్రుడై 'అన్నా' అనిపిలచినాడు,

లక్ష్మణుడు సుమంత్రుని దిక్కు తెల్లబోయి చూచినాడు.

"నాయనా ఈతడు చిరంజీవి భరతుడు" అని సుమంత్రుడు తెలిపినాడు, ఈమాట విన్న సౌమిత్రి ఆనంద కందళిత హృదయుడై "ఇక్ష్వాకు కుమారా! నాయనా! భరతా! పూర్వ రాజన్యుల కీర్తితో, రఘుకుల మర్యాదకు భంగంరాని రీతిని సద్గుణరాశివై సకల జగత్తూ ఏలుకోవయ్యా" అన్నాడు.

అన్నగారికి భరతుని రాక చెప్పుటకు సౌమిత్రి లోనికరిగినాడు. అప్పుడు శ్రీరాముని గని "అన్నా! వచ్చిందెవరో తెలుసా. సుమ్మార్ధులా నీవే నని నేనూ భ్రమపడ్డాను. అంతా నీపోలికే. ఆ వచ్చినది మరెవ్వరో కాదు సుమా. ముద్దుల తమ్ముడు భ్రాతృవత్సలుడూ అయిన భరతుడు సుమా' అన్నాడు.

రాముని హృదయము ఆనందముతో నిండిపోయినది. "ఏమి లక్ష్మణా! భరతుడు వచ్చినాడా! విన్నావా సీతా! నా తమ్ముడు భరతుడు వచ్చినాడు నీ కళ్ళు విశాలంగా సిద్ధముగా వుంచుకో." అని సంభ్రమానందమున పల్కినాడు.

శ్రీరాముడు ఇప్పుడు లక్ష్మణుని పోయి భరతుని తోడ్కొని రమ్మనినాడు. వెంటనే మరల సౌమిత్రిని వారించి "సీతా— ఆనందబాష్పాలు తొలికించే నీ దర్శనంతో జననీ స్నేహం స్ఫురించేటట్లు నీవు వెళ్ళి భరతుని దర్శించి ఆహ్వానించు" అన్నాడు.

సీతాదేవి భరతుని పిలువ వచ్చినది. ఆమె ఆర్యపుత్ర భ్రమచేత భరతుని గుర్తించలేకపోయింది.

"అమ్మా—అభివాదనం. నేను భరతుడ నమ్మా" అన్నాడు భరతుడు.

అమ్మవంటి సీత "చిరంజీవి" అన్నది. "నాయనా భరతా. నీ అన్నగారు నిన్ను చూడాలని కలవరిస్తున్నారు. రావయ్యా అన్నగారిముచ్చట తీర్చు" మన్నది జానకి.

సుమంత్రుడు రాలేకపోయినాడు. భరతుడొక్కడే. ఆశ్రమప్రవేశము చేసినాడు. చిరకాలమునకు చిరంజీవి తమ్ముని గన్న రామమూర్తి హృదయము సముద్రమైనది

"భరతుడు అభివాదనము చేసినాడు. ఆ క్షణము వారి వారి మనస్సులలో ఎన్నెన్నో మోహములు పొంగట్టి మాట పెగలకపోయినది.

"నాయనా భరతా, దగ్గరకు రావయ్యా-నన్ను గట్టిగా కౌగలించుకోవయ్యా, నీ ముఖం చిరునవ్వు లొలికించగా నొక్కసారి చూడు నాయనా. శోకానలంలో బొగ్గులైపోతీయున్న ఈ దేహానికి చైతన్యం కలిగించి ఉపశమనం కలిగించు తమ్ముడా" అని కౌగలించుకున్నాడు.

ఇప్పుడు సుమంత్రుడును ఆశ్రమములోనికి ప్రవేశించినాడు.

ఆ సుమంత్రుని జూచినవేళ రాముడు శోకాక్రాంతుడయినాడు. స్వర్గస్థుడయిన తండ్రిని దలచి దుఃఖించినాడు. ఆ దుఃఖము సుమంత్రుని కన్నులలో కూడ ప్రతిబింబించినది.

"నాయనా రామచంద్రా, మహారాజు పరలోకగతుడైనాడు నీవీ అరణ్యాలు పట్టిపోయినావు. భరతుడా, యిలా వేరఅయి నిలువలేకపోతున్నాడు, కులమూ ప్రాపు చెడి పేదదైపోయింది. అయోధ్య అరణ్యమైపోయింది. ఈ ఆపదనీ అనుభవించమని చిరజీవం నన్ను ఆదేశించి చిరంజీవిని చేసింది" అని పాగలిపోయినాడు. ఆర్యపుత్రుడు దుఃఖావేశమునకు లోనయినాడు. కొంతవడికి తేరడిల్లినాడు.

అప్పుడు భరతుడు అన్నగారిని చేరబోయి—"అన్నా! నేను నీవద్దనే వుండి పాదసేవ చేసుకుంటాను. అక్కడ అయోధ్యలో అఖిల రాజ్యపాలనమూ నీ పేరనే నిరాటంకకంగా నిర్వహించడం అవుతుంది" అని దీనదీనముగా వేడుకొన్నాడు.

శ్రీరాముడు తమ్ముని అనునయించినాడు. "నాయనా! భరతా! నేను వనం చేరడానికి కతం వెతకవద్దు, అది గతం. అయినా మన సాక్షిగా చెబుతున్నాను. నాయనగారి అనతివలననే నేను అరణ్యాలకు వచ్చాను. తమ్ముడా! భయమో, దర్పమో, చిత్తచాంచల్యమో అందుకు కారణాలుకావు. పితృచింతతో మనస్సు పాడుచేసికోవలదు. మన అన్వయానికి చిరకాలంగా సత్యమార్గమే తరగనిగని. ఇది గ్రహించు" అన్నాడు.

అందుపై సుమంత్రుడు "అభిషేకము ఎవరికి జరగాలి" అని ప్రశ్నించినాడు.

"మా అమ్మగారికోరిక ప్రకారమే అది జరగాలి. తద్భిన్నంగా ఏమీ జరుగరాదు" అన్నాడు శ్రీరాముడు.

తిరుగ భరతుడు ఖిన్నుడై నా, 'అన్నా, నామనస్సు చిక్కబట్టుకొనలేకున్నాను. నాన్న, నన్ను కన్నతండ్రి ఒక్కడే. మాతృదోషం నేను సహించలేను. నన్ను మన్నించు నన్ను మున్నటివలె నీవు ఆదరించు" అన్నాడు.

సీత జాలితో కరగిపోయినది "ఆర్యపుత్ర! భరతుడేని దయచూపండి. ఇంకా యోచిస్తారేమిటి?" అన్నది.

ఇప్పుడీమాటకు శ్రీరాముడూ మనస్సు నిబ్బరించుకొనలేకపోయినాడు.

"మైథిలీ ఇప్పుడు నేను ఏదో అయిపోతున్నాను. త్రిదివాపగాంబు శీతవారి ధారణలో తడిసిందే తండ్రిగారు అసమానగుణగణ్యుడైన ఈ కుమారుణ్ణి చూచి మెచ్చుకొనకే వెళ్ళిపోయినారు. అహా! దైవమెంత అరితథము! ఇటువంటి పుత్రవంతులు కన్న వారికైన కూడా అఖండాలు వేచుండిరా అయ్యయ్యో నా బాధ ఏమని చెప్పను" అని బాధతో నిట్టూర్చినాడు.

"నాయనా భరతా, నీ ధర్మావేశానికీ, భ్రాతృ ప్రేమకీ సంతోషించినాను. నీ యోగ్యతకు నేను లోనయినాను. వస్తాను, కాని—మహారాజులుంగారి మాట పాలు పుచ్చటం మనకు తగవు కాదుసుమా నీ వంటి సుపుత్రునిగన్న తండ్రిమాట వ్యర్థం కారాదు సుమా" అన్నాడు.



భరతుడు జాలిగా మళ్ళా అడిగినాడు. "అన్నా అయితే నీ శపథం ఎప్పటికి పూర్తి అవుతుందో, అప్పటి దాకా నేను నీపాద సన్నిధినే ఉంటాను." అన్నాడు.

శ్రీరాముడిందుకు అంగీకరించలేదు.

"నాయనా! నాయనగారు సత్యవాక్పరిపాలన గౌరవం పొందేటట్లు నీవు నీ రాజ్యం ఏలుకోనక తప్పదు. అలా నీవు నిర్వర్తించక పోతే ఇదే ఒట్టు పెడుతున్నాను." అన్నాడు.

'అన్నా మరుమాట లేకుండ నాకు ఆన పెట్టినావు. నీవు చెప్పినట్లు చేయడానికి ఒక కట్టుబాటుకు నీవు ఒప్పుకోవాలి' అన్నాడు.

"నాకు దక్కించుకుని ఈ బృహద్రాజ్య భారం పదునాల్గు సంవత్సరాల తరువాతనీవే పరిగ్రహింపవలసి ఉంటుంది." అన్నాడు వినయశీలుడైన భరతకుమారుడు.

శ్రీరాముడిప్పుడు తనపరిపూర్ణాంగీకారము తెలిపినాడు.

భరతుడు ధన్యోస్మియనుకొని తనిసినాడు.

సుమంత్రునీ, జానకీదేవినీ, లక్ష్మణునీ పలుకరించి 'ఆర్యుని వాగ్దానం ఇప్పుడు మీరంతా విన్నారుకదా" అన్నాడు.

తిరిగి అన్నగారిని తనకు మరియొకవరము కావాలని కోరినాడు.

"అన్నా – నీ పాదపద్మాల. లంకరించే పవిత్రపాదుకలను నాకిప్పుడు దయచేయించ వలసినది. నీవు నీ రాజ్యం పరిగ్రహించే పర్యంతం నేనీ పాదుకలకు విధేయుడనై రాజ్యపాలనం నిమిత్తమాత్రుడనై చేస్తాను" అన్నాడు.

శ్రీరామచంద్రమూర్తి హృదయాంతరం లో ఏదో ఉల్లోలము కలిగినది. ఆనందము వెల్లువికినది. అశ్రుగతమున ఏమేమో తలపోసి నాడు. "లేదు చిరకాలం సత్యవాక్య పరి పాలన చేత కొంచెము మంచివాడననిపించు కున్నాను. చిరంజీవి భరతుడు క్షణకాలంలో స్థిరయశుడైపోయినాడు. ఆహా నా తమ్ముడు ఎంతటి ఉదాత్తుడు!" అనుకున్నాడు.

అభిషేకోదకము శ్రీరాముని పాదుకలపై ఉంచవలెనన్నాడు భరతుడు. భరతుని ఇష్ట ప్రకారమే సర్వమూ జరిపించమని సుమంత్రునికి శ్రీరాముడు చెప్పినాడు.

భరతుడీ యుత్తరువునకు ఆశ్చర్యము రూపుగొన్న చిత్తరువై తరువులె ముహూర్త కాలము నిలచిపోయినాడు. అమందానంద కందలిత హృదయారవిందుడైనాడు. "ఆహా నేనిప్పటికి ధన్యుడనైనాను. లబ్ధప్రతిష్ఠుడ నైనాను. స్వర్గతుడైన తండ్రికి ఎక్కువ మక్కువ కూర్చు బద్ధుడనైనాను. గుణోదా రులయిన సహోదరులకు ప్రేమ పాత్రుడను ఇప్పటికి అయినాను. సజ్జనుల ప్రశంసలకు, ఆశంసలకు నేనీనాటికి నోచుకున్నాను. లబ్ధవాంఛా ఫలుడనైనాడు" అని ఉప్పొంగి పోయినాడు.

శ్రీ రామచంద్రుడు భరతుని కౌగిలించు కున్నాడు. "నాయనా! కైకేయీ తనయా! రాజ్యపాలనము కత్తిమీద సాము సుమా. నిస్తంద్రుడవై, అప్రమత్తుడవై పాలనసాగిం చవలసి ఉంటుంది. అలస్యం తగదు. నీవి ప్పుడే తిరోహితుడవై వినయం చేయవలెను"

(50-వ పేజీ చూడండి)



తెలుగు వెలుగులు 34

తెలుగు తెలియని తెలుగువెలుగు అబ్బాస్ అలీ బేగ్.

"... పేరు పడలేదింకాను, పడుతుంది దొరలలో పడ్డయప్పుడు."

మనలను ఏలిన తెల్ల దొరల మెప్పుపొందిన వాడే ఘనుడు అన్న భావం దేశంలో వ్యాపమై ఉన్న కాలంలో ఒకరిని గురించి దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు చెప్పిన మాటలు ఇవి.

అలాంటి భావం ఈనాటికీ ఉన్నది. అందుకు హైదరాబాదు యువకుడు అబ్బాస్ అలీ బేగ్ అనుభవమే తార్కాణం.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్య అభ్యసించిన కాలంలో క్రికెట్ ఆడినాడు బేగ్. సాటివారిలో అగ్రగణ్యుడనిపించుకొన్నాడు. అయినా దేశంలో పరిగణన లభించలేదు. విధివిధానమైనా గ్రహించ శక్యంకావచ్చు కాని మన క్రికెట్ అధికారుల అంతర్యంమాత్రం అంతు చిక్కదు.

దేశం విడిచివెళ్ళినాడు బేగ్. ఉన్నత విద్యాభ్యాసానికి ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో చేరినాడు. భారతదేశపు క్రికెట్ చరిత్రతో బేగ్ జీవితం పెనవేసుకొన్న మహత్తర సమయమది.

క్రిందటివిడాది ఇంగ్లండులో పర్యటించిన భారతీయ బృందం వరుసగా మూడు టెస్టులలో ఘోరమైన పరాజయానికి గురి అయినారు. టెస్టుపోటీలలో మనవారితో పాల్గొనడమే ఇంగ్లీషువారికి అవమానకరంగా తోచిన దుష్కాలమది.

అదే కాలంలో ఆ ఇంగ్లీషువారితోనే నిత్యమూ తలపడుతూ వారి మెప్పుపొందిన భారతీయుడు బేగ్. స్వదేశంలో తనను ఉపేక్షించిన తనవారిని పరాయిదేశంలో ఆదుకొనడానికి ముందుకు వచ్చినాడు. తోడివారిని ఆవహించిఉన్న దైన్యాన్ని నైరాశ్యాన్ని పారద్రోలినాడు. నూతన ఉత్తేజం కలుగజేసినాడు.

టెస్ట్ క్రికెట్‌లో పాల్గొనాలని ప్రతి ఆటగాడు కోరుకుంటాడు. కాని పాల్గొన్న మొదటి టెస్టులోనే నూరు పరుగులు చేయగలిగిన ఘనత అందరికీ సిద్ధించదు. అలాంటిది బేగ్‌ను వరించినది. ఇంగ్లండుతో నాలుగవ టెస్టులో, గాయపడినా సరకుచేయక 112 పరుగులు చేసినాడు.

నాటివరకు భారతీయులలో కేవలం ఆరుగురికి మాత్రమే ఈ ఘనత సిద్ధించినది.

ఆక్స్‌ఫర్డ్ చరిత్రలో ఏ విద్యార్థి కాని చేయనన్ని పరుగులు చేసిన ఘనతకూడా ఈ యువకునిదే.

బాట్స్‌మన్‌కు బౌలరకు నిరంతరాయంగా సాగే పోరాటమే క్రికెట్ ఆట.


యుద్ధంలో ఎదిరిపక్షం ఎత్తులకు పై ఎత్తులు వేయడం ఒకవంతు. ఎదిరిపక్షం ఎత్తులను ముందుగానే ఊహించుకొని వాటిని సాగనివ్వకుండా చేయడం మరోవంతు. ఇక రంగంలో అడుగుపెట్టడంతోడనే ప్రతిపక్షుల ధైర్యం హరించి సగం విజయం చేజిక్కించుకొనడం మహావీరులకు మాత్రమే సాధ్యం. బేగ్ బాటింగు నైపుణ్యం అలాంటిది.

సైన్యంలో దళవాయికి మహాసేనాధిపతికి ఉండే భేదమే తక్కుంగల ఆటగాళ్లకు బేగ్‌కు క్రికెట్‌లో ఉన్నది.

భారతదేశంలో తొలుత పేర్కొనదగిన ఆటగాడు బేగ్ అని, క్రికెట్‌లో ప్రపంచంలోకెల్లా మిన్నగా ఉన్న ఆస్ట్రేలియా నాయకుడు రిఛీ బెనాడ్ నమ్మిక. ప్రపంచంలోకెల్లా అగ్రగణ్యుడు అయిన ఆస్ట్రేలియా బాట్స్‌మన్ నీల్ హార్వేకు సమానమైనవాడని విజ్ఞుల అభిప్రాయం.

బేగ్ సమున్నత శరీరుడు. గౌరవర్ణుడు. శిలావంటివాడు. మైదానంలో నిలిచితే చూపులకు అందడు. కాని ప్రతిపక్షాల గుండెలు అదరజేయగలవాడు.

22 సంవత్సరాల ప్రాయంలోనే ఇంతటి ప్రశంసకు పాత్రమైన ఈ తెలుగుబిడ్డ భావి భారత క్రికెట్ నాయకుడు అనడంలో సందేహమేమి! ★



కొన్ని తరాలనుండి ప్రస్తుత కాలం వరకూ జ్యోతిశ్శాస్త్రంలోని అన్ని శాఖలలోనూ అద్వితీయ పాండిత్యానికీ, అసమాన ప్రజ్ఞకూ ప్రసిద్ధిచెందిన అనేక సభల్లో అసమాన సన్మానాలను పొందిన అఖండకీర్తి సార్జించినవారు పిడపర్తివంశీయులు యీ ఆంధ్రదేశంలో. అట్టి వంశమునకు చెందిన ఒక శాఖవారు రామచంద్రపురం తాలూకాలోని మహేశ్వరగ్రామంలో వున్నారు. ఆ శాఖకు చెందినవారే పిడపర్తి సుబ్బయ్యశాస్త్రిగారు. జాతక ప్రశ్న భాగాల్లో అఖండ ప్రజ్ఞాశాలి. అట్టి మహాపండితుడు. తపశ్శాలి నభూతో న భవిష్యతి అంటే అతిశయోక్తి కాదు.

సుమారు డెబ్బై ఎనభై సంవత్సరాలకు పూర్వం ఒకనాటి ఉదయమే సుబ్బయ్యశాస్త్రిగారు స్నాన సంధ్యానుష్ఠానాలను పూర్తిచేసుకుని వారి ఇంటి అరుగుపై కూర్చుని వేదాధ్యయనం చేసుకుంటూ యజ్ఞోపవీతాన్ని వడుకుతున్నారు. రెండవ అరుగుమీద కూర్చుని వారి ప్రియశిష్యుడు శ్రీధర తాళపత్రగ్రంథాన్ని చదువుతూ ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. అట్టి సమయంలో తాసీల్దారుగారూ ఆ ఊరి పెద్దలు కొందరూ లోనికి రావడం చూచి శాస్త్రిగారు కలవరపడి లేచి నిలుచున్నారు.

"నమస్కారమండీ శాస్త్రిగారూ! తమరు పెద్దలు. మమ్ములను మీరు గౌరవించడం న్యాయమా? దయచేయండి" అంటూ తాసీల్దారుగారు శాస్త్రిగారిని కూర్చుండమని వారు కూడా అరుగుమీద కూర్చున్నారు. కూడావచ్చినవారు రెండు అరుగులమీదా కూర్చున్నారు.

శాస్త్రిగారికి వారి రాకకు కారణం తెలియదు. "ఏం. తమరు వేంచేసిన కారణం?" అన్నారు నెమ్మదిగా.

"శాస్త్రిగారూ! మహారాజాగారి దగ్గర నుండి వార్తాహరుడు నిన్న వచ్చేడు. ప్రభువులు తమ దర్శనాన్ని కోరుతున్నారు. వారి కోటలోనికి ఒకసారి దయచెయ్యమని మిమ్మల్ని ప్రార్థించవలసినదిగా నన్ను ఆదేశించేరు. మీకు ఎప్పుడు ప్రయాణానికి వీలుగా ఉంటుందో చెబితే నేను వాటికి ఏర్పాటు చేస్తాను."

శాస్త్రిగారికి అర్థమయింది. మహారాజావారికి జ్యోతిశ్శాస్త్రంలో చాలా ఆసక్తి కలదని వారు విన్నారు. ఏదో ఏదైనా ప్రశ్న తెలుసుకోడానికిగాని, ఏదైనా జాతకం చూపడానికిగాని ఆహ్వానించి ఉంటారని అనుకున్నారు. కాని దివాను గారికిమాత్రం యీ శాస్త్రమన్న నమ్మకమే లేదు. ఆయన యీ శాస్త్రాన్ని, యీ శాస్త్రజ్ఞుల్ని కూడా చాలా చిన్నచూపు చూడడమే గాక ముఖస్థంగా కూడా దూషిస్తారని ప్రతీతి. కోటలోనికి [illegible] వెళ్ళి అక్కడ ఉండడం శాస్త్రిగారికి యిష్టంలేదు. సరస్వతికి తగిన గౌరవం జరగదని ఆయన అనుమానపడ్డారు. అందువలన అది నిష్కారణమే కలిగే సాకుగా వెళ్ళకుండా ఉండడానికి నిశ్చయించుకున్నారు.

శాస్త్రుల్లు

"మన్నించాలి. నేను కోటలోనికి పోవడమెందుకు? దర్బారులో అడుగుపెట్టడానికి యోగ్యతలేనివాణ్ణి. నాకెందుకు రాజసభాప్రవేశాలు బాబూ? క్షమించవలసినదిగా [illegible] నా మాటగా మన్నించండి." అన్నారు శాస్త్రిగారు.

"శాస్త్రిగారూ! తమరు పొరబడుతున్నారు. మీరిక్కడ ఉండిపోయినంత మాత్రంచేత మీ పాండిత్యం, ప్రతిభా యిక్కడే ఉండిపోయాయనుకుంటున్నారా? దేశదేశాలు ప్రాకిపోయాయి. మీ ప్రతిభనువిని, మీ విద్వత్తును ఆశ్చర్యపడి మీ దర్శనం చేసుకోవాలని ఉన్నట్టు సమస్త దర్బారులో ఒకసారి అందరియెదుటా తమ కోరికను వెలిబుచ్చారు మహారాజావారు. ఇప్పుడు ప్రభువులకు మీవలన ఫలమో యేదైనా కావలసి ఉండవచ్చు. అది నెరవేర్చడం మన విధికదా శాస్త్రిగారూ!"

సరస్వతి శాపం

అన్నారు ఖాజేదారుగారు,

"ఏమిటా... ప్రభువులకు నా ప్రణతుల అందజేసి క్షమించవలసినదిగా కోరండి" అన్నారు శాస్త్రిగారు.

ఖాజేదారుగారికి ఏమనడానికీ తోచలేదు.

"శాస్త్రిగారూ! మీ యీ నిరాకరణకు కారణం మేము తెలుసుకోవచ్చునా?" అని మృదువుగా ప్రశ్నించేరు.

"బాబూ! సరస్వతికి తగిన గౌరవం ఆదర్బారులో జరగబోదని నాకు తోస్తోంది. అది నేను సహించలేను."

ఖాజేదారుగారికి అర్థమయ్యింది. దివాన్జీగారు విశ్వగోచి పండితుల్ని అగౌరవపరచడం అనకు తెలిసిన విషయమే... అరాచకీవి, అదర్పం దివాన్జీగారి సొంత్తులు కల్పేయంటే అసత్యమేమీ లేదు. ఆయన ధర్మార్థమై వచ్చేటి ద్రవ్యాపేక్ష గల పండితుల నతడు ఎట్లు కించపరిచినా అది చెల్లేది. కాని తపస్సంపన్నులూ, కవీంద్ర గల కీర్తిమంతులూ అయిన శాస్త్రిగారి లాంటి పండితులను ఆయన ఎరుగడు, శాస్త్రిగారి అనుమానానికి కూడా అవకాశమున్నట్లు తోచింది ఖాజేదారుగారికి... మారు చెప్పలేక కొంతసేపు అవనత శిరస్కుడై

"ఉచితం, ఇంకా ఆలోచించండి." అంటూ లేచాడు.

శాస్త్రిగారూ పెద్దలా కూడా లేచేరు.

వారు వెళ్ళిన తరువాత ధైర్యాన్ని చిక్కబట్టి శ్రీధర "అయ్యా! రాజా సన్నిధానానికి పోవటం మనకు వద్దండి" అన్నాడు.

శాస్త్రిగారు వానివైపు తీక్షణంగా చూసేరు.

"ఏమిరా శ్రీధర! ఎందువలన?"

"ఆ దివానుగారు చాలా చెడ్డవాడనిపిస్తుందండి. మొన్న మా వేసమూరు అవధాన్లుమీద ఎగిరి ఉంటారు. వేదసభలో అందరూ చేసిన చేయిలేదండి. అతడు ఘనచెప్పుతూంటే విని తలవంచేరండి. ఆయన దివాన్జీగారి దర్శనానికి వెళ్ళలేదు. మహారాజావారి ఆస్థానంలో వారికి ఏర్పాటుచేసుకుంటాడని, ఇంటివద్ద దివాన్జీగారిని కలుసుకుని ఒక పసన అందుకునే వారికి ఆయన ఉగ్రుడై "ఏమిటి విధవగోడవ! అంతలకు పొమ్మను" అని చేతిదారుడివైపు తిరిగి అరిచేడుట... "అల్లా ఉంటుందండి ఆయన ఆహ్వానం."

శాస్త్రిగారికి ముఖ కంఠగద్గదలా అయింది. విద్యకు ఎంత అపచారం జరిగిందోనని చాలా బాధపడ్డారు.

జాజిపాట

నీ మేను నిలువెల్ల
బంగారమే-జాజీ!
నీ మోము తలుకెల్ల
సింగారమే.

నీ పలుకు ఒక ముత్తె
ముల హారమే-జాజీ!
నీ అలుక ఒక క్రొత్త
వయ్యారమే.

నీ చెలువె సరిక్రొత్త
విన్నాణమే-జాజీ!
నీ చూపు నెఱవిచ్చు
పున్నాగమే.

నా మనసు నా ప్రాణ
నాయికా! జాజీ
ఏమనుచు నిన్ను వ
ర్ణింతు, నారాణీ!

నీ మేను నిలువెల్ల
బంగారమే-జాజీ!
నీ మోము తలుకెల్ల
సింగారమే.

పైడిపాటి సుబ్బరామశాస్త్రి.

"శ్రీధర! పాపం పండాలిరా నాయనా! అంతవరకూ అంతే" అన్నారు శాస్త్రిగారు.

శ్రీధర్ తన చదువులో పడ్డాడు.

2

"ఆ విశ్వగోచి పండితుని ఎక్కడా యింత అహంభావం ఉంది చూసేరా ప్రభూ!" అన్నారు దివానుగారు మహారాజావారితో. దివాన్జీగారికి శాస్త్రిగారి సమాధానం అందింది. అది మహారాజావారికి విన్నవిస్తూ పై విధంగా అన్నారాయన.

"దివాన్జీ! శాస్త్రిగారిని సామాన్య పండితునిగా అనుకుంటున్నారా! జైమిని అవతారమే ఆయన" అన్నారు మహారాజావారు.

"సందేహమే లేదు ప్రభూ! ఊరూరా ఆయన ప్రతిభ వినపడుతోంది. జాతక భాగంలో నయితేనేం, ప్రశ్న భాగంలో నయితేనేం ఆయన ప్రజ్ఞ అమోఘం. నిజంగా పూర్వ మహర్షులకోవకు చెందినవారాయన" అన్నారు కవిగారు.

"నాలుగు గీతలు గీకకలిగినవాడల్లా జాతకం చెబుతానని బయలుదేరే యీ రోజుల్లో ఆ విద్యకు తగిన గౌరవం లభించడం చాలా కష్టం."

మహారాజావారికి శాస్త్రిగారి యందున్న గౌరవ ప్రపత్తులు అసమానమైనవని గ్రహించేరు దివానుగారు. మౌనంగా కొంతసేపు ఊరుకున్నారు.

"ఆయన విద్యకు తగిన మర్యాద లభిస్తుందని వారికి తెలియజేసి సగౌరవంగా వారినిక్కడకు తోడితేవలసిందిగా ఖాజేదారుకు కబురుచేయండి." అన్నారు మహారాజావారు.

"చిత్తం" అన్నారు దివానుగారు. కాని ఆయనకు యిష్టం లేదు. ఈ శ్రోత్రియ బ్రాహ్మణున కింత గౌరవ మివ్వడమా అని ఆయన వ్యథ.

"కాని... ప్రభువులకు నాదొక మనవి. శాస్త్రికి తగిన గౌరవ మివ్వవలసినదే. కాని ప్రభూ! శాస్త్రం తెలిసినవారు వేలకు వేలున్నారు. వారందరూ ఆ గౌరవానికి అర్హులేనా ప్రభూ!"

"అదేమి దివాన్జీ! సుబ్బయ్యశాస్త్రిగారిని యితరపండితులతో జమచేస్తున్నారే! పొరపాటు... ఆయన శాస్త్రం తెలుసుకున్నవారూ పండితులూ కాదు. ఆయనే శాస్త్రం. శాస్త్రం ఎంత గౌరవానికి అర్హత కలిగి ఉందో అంత గౌరవానికీ ఆయన అర్హులు"

దివాన్జీగారికిది రుచించలేదు.

"సరే ప్రభూ! అట్లే సందేశం పంపిస్తాను. ఒక్క మనవి నాది అనుగ్రహించండి. ఆయన విద్య నొకసారి పరీక్ష చెయ్యాలనిపిస్తోంది. బంగారాన్ని గీటురాయిమీద రాస్తే కదా దాని గొప్పతనం తెలిసేది...... అనుమతించండి."

మహారాజావారు నిర్ఘాంతపోయేరు. దివానుగారివైపు ఆశ్చర్యంగా చూసేరు.

కవిగారు చాలా కంగారుగా అన్నారు.

"అపచారం ప్రభూ! అటువంటి పని తలపెట్టడం కొరివితో తల గోక్కోడమే"

"ఏమి? అందులో దోషమేముంది? మన పరీక్షకు నిలిస్తే బహుళంగా సత్కరిద్దాం వారిని" అన్నారు దివానుగారు. మహారాజావారు మౌనంగా ఉండటం అనువుగా తీసుకుని.

"దివాన్జీ! విద్యతో చెలగాటం మంచిది కాదు. మూర్తీభవించిన జ్యోతిశ్శాస్త్రమాయన. కొంచెం నిదానంగా మంచిచెడ్డలు ఆలోచించి ముందుకు వెళ్ళండి" అన్నాడు కవిగారు.

"కవిగారి అభిప్రాయమేమిటో?" అన్నారు దివాన్జీ.

"నా అభిప్రాయం మీరు తలపెట్టిన కార్యం విషాదాంత మవుతుందని."

"ఏమి? పరీక్షకు నిలిచి శాస్త్రిగారు సత్కారాల నందుకోలేరా?" అన్నారు దివానుగారు కోపంగా.

కవిగారికిది సహించరానిదయింది.

"ప్రభువులు మన్నించాలి. సత్కారాల కాశించిన వారైతే శాస్త్రిగారు ఎప్పుడో మహారాజావారి సత్కారాలనందుకుని ఉండేవారు. వారికవి అవసరం లేవు, అదిన్నీ కాక శాస్త్రిగారి అనుమానాని కారణం కూడా యిప్పుడు నాకు అర్థమయింది. మహారాజావారు యువరాజావారి జాతకం చూపించడానికి శాస్త్రిగార్ని పిలిపిస్తున్నారు. ఇటి సమయంలో వారిని సగౌరవంగా ఆహ్వానించి సగౌరవంగా సాగనంపడమే అందరికీ శ్రేయస్కరం నాకు తోచిందిమనవిచేసెను. ఆ తర్వాత ప్రభువుల చిత్తం." అని మౌనం వహించారు.

మహారాజావారు ఏమీ అన లేక ఊరుకున్నారు. దివాన్జీ ఈ అవకాశం చూసుకుని,

"ప్రభూ! ఆయన గౌరవ మర్యాదలకేమీ లోటు రానివ్వను. ఆస్థానానికి అప్రతిష్ఠ తెచ్చేటంత అవివేకిని కాను. కాని ప్రభువులే శాస్త్రిగారి ప్రతిభను పొగుడుతూ ఉంటే నాకు కూడా వారి పాండిత్యాన్ని తెలుసుకోవాలని ఆసక్తిగా ఉంది ప్రభూ! తమరు అనుమతించాలి"

మహారాజావారికి ఎటు చెప్పడానికీ తోచలేదు.

"దివాన్జీ! బాధ్యతంతా మీదే...అయినా ఆయన్ని పరీక్షించదలుచుంటే...ఎల్లా చెయ్యదలచుకున్నారో తెలియచేయండి."

"ప్రభువులు మన్నించాలి. ఇంకా నేనేమీ ఆలోచించలేదు. కాని తమరు త్వరలో విన్నవించుకుంటా..." అన్నారు దివాన్జీ.

కవిగారికిదేదో విషాద పరిణామానికి దారి తీస్తుందని తోచింది.

"ప్రభువులు సెలవిస్తే నే రేపు ప్రస్థానం చేసుకుంటాను" అన్నారు కవిగారు.

సరేనన్నారు మహారాజావారు. ఆ తర్వాత ఒక గంటసేపు మహారాజా వారూ దివానుగారూ మాట్లాడుకున్న తర్వాత దివానుగారు వారింటికి వెళ్ళిపోయేరు.

3

మహారాజావారి ఆహ్వానాన్ని రెండవ సారి కాదనలేకపోయేరు శాస్త్రిగారు. జాగీదారుగారు తగిన మర్యాదలతో సగౌరవంగా పాలకీపై రాజధానికి తీసుకువచ్చేరు శాస్త్రిగారిని. కోటలోనూ ఆస్థానంలోనూ కూడా అఖండమైన గౌరవం చూపించేరు శాస్త్రిగారికి...దర్బారు ముగిసిన అనంతరం దివానుగారు శాస్త్రిగారిని కలుసుకొని

"నమస్కారం శాస్త్రులవార్లకు...మహారాజావారు తమతో ఆంతరంగికంగా మాట్లాడాలని కోరుతున్నారు. తమరు అభ్యంతర మందిరానికి ఒకసారి దయచేయాలి" అని వినయంగా మనవి చేసేరు.

ఈ గౌరవోన్నతికి చాలా ఆశ్చర్యపోయేరు శాస్త్రిగారు. తను అపోహ పడ్డందుకు చాలా విచారించేరు. దివాన్జీగారితో కలిసి సేవకులు ముందు దారి చూపుతూండగా అభ్యంతర మందిరంలోనికి ప్రవేశించేరు. ఆ మందిరంలోని ఉన్నతాసనాలు తీసివేయబడ్డాయి. ఒకే ఒక రత్నకంబళి పరిచి ఉంది. దానిపై కూర్చుని ఉన్నారు మహారాజావారు. శాస్త్రిగార్ని చూచి లేచి నిల్చుని నమస్కరించి లోనికి ఆహ్వానించేరు, శాస్త్రిగారు కూడా ఉచితరీతిని ఆశీర్వదించి దివానుగారితోపాటు ఆ రత్నకంబళి మీదనే ఆసీనులయేరు. అర్ధఘడియసేపు సంభాషణ ముగ్గురికీ మధ్య చాలా సరసంగా నడిచిపోయింది. ఆ తర్వాత దివానుగారు మహారాజాగారివైపు చూసి వారి అజ్ఞ తెలుసుకుని యీ క్రింది విధంగా ఉపక్రమించేరు.

"శాస్త్రిగారూ! మీరు వేదమూర్తులూ, తేజోమూర్తులూ, మా రీథించిన శాస్త్రవేత్తని మా ప్రభువులు ఎప్పుడూ అంటూంటారు. తమ ప్రత్యక్ష దర్శనమే కాని తమ దర్శన భాగ్యం నా కెప్పుడూ కలగలేదు. మహారాజాగారు కూడా మిమ్మల్ని ప్రత్యేకంగా ముఖపరిచయం చేసుకోలేదనుకుంటాను.."

"దివాన్జీగారూ! తమరు అనవసరంగా నన్ను చాలా గౌరవిస్తున్నారు. మన్నించమని ప్రార్థన...తమరు నాకు చూపిన గౌరవానికి నేను అర్హుణ్ణి కాను...నేను అనుమానాన్ని వెలిబుచ్చినందుకు ప్రభువులు నాకు సరిగానే బుద్ధిచెప్పేరు..." అన్నారు శాస్త్రిగారు.

"తప్పు తప్పు శాస్త్రిగారూ, మీరల్లా అనకండి. తమ పాండిత్యానికి తగిన గౌరవం చేయలేకపోయినందుకు యింకా చింతిస్తున్నాం. అదల్లా ఉంచండి. తమర్ని మహారాజావారు ఒక విషయం తెలుసుకుందుకు పిలిపించేరు."

"సెలవీయండి"

దివానుగారు వారి కోటుజేబులోనుండి ఒక కాగితం తీసేరు. అందుపై ఒక జాతక చక్రం వ్రాసివుంది. కావలసిన ఉదాహరణలూ గ్రహస్ఫుటాలూ వగైరా అన్నీ కూడా



'ముందు తమరు దయచెయ్యండి"
"అబ్బే...ముందు తమరు పదండి...పెద్దలు"

అంగుళాలో ప్రాకిపోతున్నాయి. దివానుగారు ఆ జాతకచక్రం శాస్త్రిగారికిచ్చి:


"ఈ జాతక నిర్ణయం భవిష్యత్తులో ఎల్లా వుంటుందో కొంచెం మనవిచెయ్యండి" అన్నారు.

మహారాజావారు-దివానువ్వు నవ్వుతూ చూస్తున్నారు.

శాస్త్రిగారు జాతకాన్ని చూశారు, కళ్ళు

సరస్వతి శాపం

పెద్దవిచేసి మళ్ళీ చూసేరు. చాలా ఆశ్చర్యపోయేరు. ముఖంలో అనుమానం ప్రవేశించింది. వెంటనే కోపంగా మారింది. ముఖం కందగడ్డలా అయింది.



మహారాజా ఇది చూసి కొంచెం చకితులయ్యారు. కాని దివాన్జీ తన తెలివికి లోలోపల మురిసిపోతూ ఇదేమీ గమనించలేదు.

"మౌనం వహించేరు? సెలవియ్యండి"

"చెప్పమన్నారా?" అన్నారు శాస్త్రిగారు. మేఘం ఉరిమినట్లుంది ఆ మాట. దివానుగారు తెల్లబోయేరు. జాతకచక్రాన్ని దివానుగారి ముందుకు విసిరి ఇట్లా అన్నారు శాస్త్రిగారు.

"చూస్తున్నాను...ఈ జాతకుడికి గడ్డి తినే యోగమే కాని అన్నం తినే యోగం లేదు. తెలుసుకోండి...ప్రభువులు మన్నిస్తే ఒక్క విషయం చెబుతాను. దివాన్జీ చేసిన యీ పండితావమానం సహించరానిది. శాస్త్రానికే యిది తీరని అపచారం. నా విద్యను పరీక్ష చేయడానికి ఆయన కాదు ఆయనను పుట్టించిన బ్రహ్మదిగి రావాలని తెలుసుకోవలసి వుంది ప్రభువులు. ఆ జాతకం ఒక కోడెదూడ పుట్టిన సమయానికి గ్రహకూటమిని తెలియజేస్తోంది. మానవశిశువు ఆ గ్రహకూటమి సమయంలో ఎన్నడూ జన్మించదు... ఇంతకూ ప్రభువులు నా విద్యను సగౌరవంగా ఆదరిస్తారని హామీ యిచ్చిన మీ మాటకే గమనించి వచ్చేను. వచ్చినందుకు తగిన గౌరవమే జరిగింది... దివాన్జీ! పండితులతో చెలగాటం మనికి రాదయ్యా నీకు... విద్వాంసులూ, పండితులూ అంత నీదగ్గరకు ద్రవ్యాపేక్షతో చేరిన బ్రాహ్మణులను కొంటున్నావయ్యా! మహాపండితుల్ని, శాస్త్రాల్ని కూలంకషంగా తెలుసుకున్న మహానీయుల్ని నువ్వు ఎరుగవు. వారిని పరీక్షించడానికి నీ తాహతు ఏమయ్యా? నీకూ వారికీ మధ్య హస్తిమశకాంతరం ఉందని గుర్తుంచుకో... ఇంతకీ నువ్వు చేసిన అపచారం సహించరానిదయ్యా...మా సరస్వతి చాలా దుఃఖపడుతోంది. నా ముఖతః నిన్ను శపిస్తోంది... నిరంతరం నీతోనే వరయ్యా!...ముందుకైనా బుద్ధికలిగి వుండు...

"ప్రభూ! ఈ బ్రాహ్మణుని మన్నించండి...మా సరస్వతి మీకున్నూ కూడా దోషిగానే నిర్ణయిస్తోంది. ఇందులో మీ ప్రోత్సాహం లేకపోయినా మహారాజుగా దీనిని వారించలేకపోయినందుకు మీరుదండనార్హులని ఆమె తీర్పు...మీరు యువరాజావారి జాతకం చూపడానికి నన్ను పిలిపించి ఉన్నారు. అవని కాలేదు. ఆ మహారాణా కోడెదూడ జాతకం నా చేతికి వచ్చింది. ప్రభూ!...మీ యువరాజావారు జీవించి ఉన్న కాలంలో నే రాజ్యం మాసిపోతుందండి...ఆఖరి రోజుల్లో ప్రభూ! వారూ గడ్డి కరవాలిసిందే...యిది సరస్వతి శాపవాక్కు ప్రభూ!...సెలవు ప్రభూ...పునర్దర్శనం వలవండి...సెలవు" అంటూ నిష్క్రమించేరు.

మహారాజావారూ దివానుగారూ నిశ్చబ్దులల్లాగే ఉండిపోయేరు. ★



పరిష్కారం

తూలికాభూషణ్

“దైన్యానికి నిజంగా చికిత్స సమచే అర్థం. కాదంటే దానిని మూర్ఖత్వం అనాలని సిద్ధాంతీకరించాడు మా నరసింహం.

ఈ సిద్ధాంతంతో మనుష్యులు సంపకు. నీకు మూర్ఖత్వం ఉంటుంది. సంగతి ఏమిటో చెప్పు. సరియైన విధంగా మేము దానిని అర్థం చేసుకొంటా”మని నలుగురము ముక్తకంఠంతో ప్రార్థించాము.

నరసింహం హృదయం కరిగింది.

అతను చెప్పినది ఇది:

‘వేసవి సెలవులకు మా తాతగారి ఊరికి వెళ్ళాను. ఊళ్ళో పరిస్థితి ఏమీ బాగుండలేదు.

తాతగారి ఇంటిదగ్గర ఒక చెరువు ఉంది. ఆ చెరువులో చేపలు పట్టడం గురించి రాజులకు తగాయిదా ఏర్పడింది. కొట్లాటలు సాగుతున్నవి. ఉద్రిక్తమైన వాతావరణం నెలకొన్నది. ఈ కొట్లాటలకు ఊళ్ళో ఉన్న అభిమానులు అంతా భీతిచెంది ఉన్నారు. రాత్రులు ఏమిటి పగళ్ళు కూడా కదిలి బయట అడుగు పెట్టడానికి భయపడుతున్నారు పెద్ద పెద్దవాళ్ళు. ఇక పిల్లవాళ్ళమాట చెప్పనక్కరలేదు.

నేను మామూలుగా ఊళ్ళో షికారులకు బయలుదేరబోతే అమ్మమ్మ నన్ను కదలనివ్వలేదు. “బ్రతికి ఉంటే బలుసాకు అయినా తినవచ్చు నిష్కారణంగా ప్రమాదానికి ముప్పం తెచ్చుకోకు ఇలువిడిచి కదిలావంటే నన్ను చంపుకు తిన్నట్టే నా తండ్రీ, ఇంట్లో కూర్చుని చదువుకో నాయనా” అని బతిమాలుకొంది. అమ్మమ్మను ఏడిపించడం ఇష్టంలేక కారాగారవాసం ప్రారంభించాను. అది కారాగారవాసం కన్న నికృష్టం అనుకోండి. పైగా నా వీరత్వం గురించి అమ్మమ్మకు నమ్మకం అణుమాత్రమైనా లేకపోవటంతో అభిమానము దెబ్బతిన్నది. ఇది నా సంగతి కాదు కనుక అంతటితో నా గోడు చెప్పటం మానుకుంటాను.

“ఆ గ్రామంమీద క్షత్రియులకే ఆధిపత్యం క్షత్రియులు ఎక్కడ ఉంటే అది ఎక్కడ ఉన్నా ఉండనివ్వండి ఆధిపత్యం” మాత్రం తామే వహించాలంటారు.

“మా తాతగారి ఊరిలో ఉన్నవి రెండు క్షత్రియకుటుంబాలు. ఆ రెండు కుటుంబాలవారూ మోతుబరులే.

“ఇంక్రమికి కక్షలు కొనసాగ్య లకు, తగాయిదాలు కొట్లాటలు

పరిష్కారం

కావలసిన సరంజామా అంతా ఉన్నదన్న మాట.

"పాపం క్షత్రియులు ఎవరికీ శత్రువులు కారు. కేవలం తమకు తామే శత్రువులు. మొదటినుంచి అలాగే కదా! ఇద్దరు ఉంటే ఎవరు గొప్పవారో తేల్చుకోవాలి. లేకపోతే పౌరుషం ఎలా నిలబడుతుంది

"ఎక్కడైనా అయినా సరే ఎంతమంది క్షత్రియులు ఉంటే అన్ని పార్టీలు. మా తాతగారి ఊళ్ళోనూ అంతే

"చేపలవలె తగాయిదాలో న్యాయం ఎవరిది అన్న మీమాంసతో మనకు నిమిత్తం లేదు. మా తాతగారి ఊళ్ళోనూ అవ్వాను ఎవరికీ నిమిత్తం లేదు. ఎవరిపార్టీ అన్నది ఒక్కటే ప్రశ్న. తటస్థులు ఉభయపక్షాల వారికీ శత్రువులే. అందుచేత వారికి స్థానం లేదు.

"మూలంగా వివరిస్తాను. తాతగారి ఊళ్ళో ఒకటి సుబ్బరాజు గారి పార్టీ రెండవది లక్ష్మీపతిరాజు గారి పక్షం

"సుబ్బరాజు గారు లక్ష్మీపతిరాజు గారు కూడా ధర్మబుద్ధికలవారు యోగ్యులు. స్నేహపాత్రులు. గౌరవనీయులు. అన్ని సుగుణాలూ ఉన్నవి. ఏమి లేనిదీ ఒక్కటే గల పొడకట్టదు వారికి. పేరు నిలబెట్టాలు మండిపడతారు. వారిలో ఎక్కడో అణగి మణగివున్న రాక్షసత్వం అంతా విజృంభిస్తుంది.

"ఆ బలవంతుల కొట్లాటలతో కక్షలతో గ్రామంలో వాతావరణం కలుషితమైపోయింది.

"ఇది ఇలావుండగా పొలకంలో పుట్టి కలా నరసింహమూర్తి రంగంలోకి గాను నరసింహమూర్తి సుక్షత్రియులబిడ్డ. పూర్తి పేరు వీరన్నరసింహమూర్తి రాజు. మనిషిని చూస్తే ఎవరూ అతనిని వీరుడను కొనలేరు. నృసింహస్వామి అవతారమని అసలు భ్రమించరు.

"నరసింహమూర్తి సన్నగా పీలగా ఉంటాడు. గట్టిగా గాలి వీస్తే పడిపోతాడేమో అనిపిస్తుంది. పరమశాంతుడు. ఒకరి జోలికి పోయేరకం కాదు. ఒకరితో అధికంగా మాట్లాడకూడా ఎరగడు.

"నరసింహమూర్తిది ఆ ఊరు కాదు. ఆ ఊళ్ళో రాజులు ఎవరితోనూ బాంధవ్యమూ లేదు.

"తాతగారి ఊళ్ళో ప్రతి శనివారం పశువుల సంత జరుగుతుంది. ఎన్నికైన పశువులు వస్తూ ఉంటవి.

"ఎద్దు జత కొనడానికి వచ్చాడు నరసింహమూర్తిరాజు.

"వచ్చేటప్పుడు క్షత్రియకుల సాంప్రదాయం ప్రకారం ఒక తైనాతీని వెంటబెట్టుకొని మరీ వచ్చాడు నరసింహమూర్తి. క్షత్రియులకు తోడు తక్కువకదా! తైనాతీగా వచ్చినవాడు లక్ష్మణ్ణ

"తాతగారి ఇల్లు సంతకు దగ్గర. ప్రతి శనివారం జరుగుతుంది తాతగారి ఇంట్లో తాత్కాలిక నివాసం ఏర్పరచుకొంటూ ఉంటారు. ధర్మసత్రంగా ప్రసిద్ధి చెందినది తాతగారి పూర్వీకులు.

"లక్ష్మణ ద్వితీయుడైన నరసింహమూర్తి కూడా తాతగారి ఇంట్లోనే చేరి సందు ఉంచి సంతకు వెళ్ళాడు.

"ఆ సాయంకాలం సంత అయిపోయింది. మకాం పెట్టుకొన్న అందరూ తమ పశువుల బంక బెట్టుకొని వెళ్ళిపోయారు లక్ష్మణ ద్వితీయుడైన నరసింహమూర్తి మాత్రం రాలేదు. ఆ రాత్రికి ఊళ్ళో ఉండిపోతానని చెప్పిపోలేదు. అయినా అతిథి మర్యాదకు ఎక్కడ లోటు వస్తుందోనని రాత్రి భోజన కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా వేశాడు తాతయ్య. వీధి అరుగుమీద కనిపెట్టుకొని కూర్చున్నాము. మాకో అనుమానము ఉంది — ఊరివారి కొట్లాటల్లో ఈ పరాయి రాచబిడ్డ చిక్కుకొన్నాడేమోనని.

"ఎనిమిదిగంటలవేళ లక్ష్మణుడు ఎక్కడనుంచో రొప్పుకుంటూ పరుగునవచ్చి వీధిలో దగ్గర పడిపోయాడు. 'మా రాజుగారిని దేవాలయందగ్గర ఎవరో కొట్టి బంధిస్తున్నారండోయ్. ఎవరినైనా మగాళ్ళను పంపి రక్షించాలని గోలపెట్టాడు.

"ఇంటికివచ్చే పాలేరు కూడా లేడు. అయితే ప్రక్కల దగ్గరలో కొంపలు లేవు. తాతగారి ఇల్లు కొబ్బరితోట ఆనుకొని ఉంది. ఏమి చేయడానికీ వీలు లేదు. వృద్ధుడు అయినా తాతయ్య బయలుదేరాడు. చిన్నవాణ్ణి నేను కూడా తోడి రాచబిడ్డలతో కలిసి వాణ్ణి త్రిప్పుతున్నాను. కర్రదండం పట్టుకొని తాతయ్యను అనుసరించాను. లక్ష్మణుడు మాత్రం ఇల్లు విడిచి రావడానికి అంగీకరించలేదు. భయంతో ఒకచోట నక్కిపోతున్నాడు.

"దేవాలయంముందు వీధికొమ్ము తిరగడానికి పుప్రహరీగోడదగ్గర చిన్నయుద్ధం జరుగుతున్నది. పున్నమివెన్నెలవల్ల స్పష్టంగా కనిపిస్తున్నది.

'నరసింహమూర్తిరాజు గోడ ఆనుకొని నిలబడి కర్ర తిప్పుతూ ఆత్మరక్షణ చేసుకొంటున్నాడు. నలుగురు మువ్వురు అతనితో కర్రతో పోరాడుతున్నారు. ఒకని చేతిలో కత్తికూడా కనుపించినది.

"నేను ఆ వేళపడి ముందుకు ఉరకబోయాను. వని చెప్పలేను. కాని ఒంటరిగా ధైర్యంగా నలుగురిని నిర్మానుష్యమైన ప్రదేశంలో ఎదుర్కొన్న ఆ యువకునికి తోడ్పడాలని మాత్రం అనిపించింది – ఏమైనా సరే అని.

"నాకు అర్థంకానిది మా తాతయ్య అర్థం చేసుకొన్నాడు. ఆ ఒంటరివాడిదే యుద్ధంలో పైచేయి అని ఎలా అర్థంచేసుకొన్నాడో నాకు ఈనాటికీ బోధపడదు. ముందుకు వెళ్ళవద్దని సంజ్ఞచేసి నన్ను వారించాడు.

"పదినిమిషాల్లో పోరాటం సమాప్తమైనది. నలుగురూ ముక్కచెక్కలా తలలు బద్దలై క్రిందపడ్డారు. నరసింహమూర్తిని విజయం వరించినది.

"ఆ తరువాత నరసింహమూర్తి స్వయంగా చెప్పినదానినిబట్టి మేము తెలుసుకొన్నది ఇది: సంతకువచ్చిన జతల్లో చాలా మట్టుకు నరసింహమూర్తికి నచ్చలేదు. నచ్చినవాటికి బేరం కుదరలేదు.

"సాయంత్రం అయింది. సంతఅయిపోయింది. దగ్గరలో దేవాలయం కనుపిస్తే దేవుని దర్శనం చేసుకోవాలనుకొన్నాడు నరసింహమూర్తి. లక్ష్మణుని వెంటబెట్టుకొని అక్కడికి వెళ్ళాడు.

"గ్రామస్థులకు తగాయిదాలతో తీరిక లేకుండా పోయిన కారణంచేత సాధారణంగా ఆలయంవద్ద మనుషులు ఉండరు. చీకటిపడటం తడవుగా పూజారులు తలుపులు మూసివేసి ఇళ్ళకు జారుకొంటూరు.

"ఆలయం మూసి ఉండటం చూచి నిరుత్సాహపడ్డాడు నరసింహమూర్తి. కోనేరులో స్నానంచేశాడు. విశ్రాంతి తీసుకొనడానికి ఒడ్డున కూర్చున్నాడు.

"నరసింహమూర్తి సంతలో తిరుగుతూ ఉండగా అతనివద్ద అధికంగా డబ్బు ఉన్న సంగతి పసికట్టిన దండుగులు అతని వెన్నంటి ఉన్నారు. ఇది నరసింహమూర్తి కూడా పసిగట్టాడు. కాని సంతలో దౌర్జన్యానికి పూనుకొంటారని అనుమానించలేదు. సాయంకాలం అయ్యేసరికి ఈ సంగతి మరిచిపోయాడు.

"కోనేరుగట్టున ఉన్న నరసింహమూర్తిని, లక్ష్మణుని దుర్మార్గులు చుట్టుముట్టారు. వారి పాలకం చూచి భయపడ్డాడు లక్ష్మణుడు. మా అమ్మమ్మలాంటివాడు. నరసింహమూర్తి వీరత్వం మీద నమ్మకంలేదు. కనుక పలాయన మంత్రం పఠించాడు. ఆ సంఘటనలో లక్ష్మణుని పాత్ర అంతమాత్రమే.

"దుండగులు నాలుగువైపులా చుట్టుముట్టిరే ప్రాణానికి ముప్పని గ్రహించాడు నరసింహమూర్తి. వెనుకభాగం రక్షించుకొనడానికి మొదట ప్రయత్నించాడు.

'తెలివిగా ఆ నలుగురిని తప్పించుకొని ఆలయం గోడ చేరుకొని దానిని ఆనుకొన్నాడు. మొలలోనుంచి కైజారు తీశాడు. ఒకచేతితో దుడ్డుకర్ర పట్టుకొన్నాడు. దుండగుల కర్రదెబ్బలు అడ్డుకొనడానికి చాలు అయింది ఆ దుడ్డుకర్ర. కుడిచేత కైజారు. పోరాటం చాలాసేపే సాగింది. నిమిషంలో అయిపోవలసిన పని ఎంతసేపటికీ సాగకపోయేసరికి దుండగులు సాహసించారు. సమయంచూసి ఒడుపుగా ఒకనిచేతి కర్రపట్టి లాక్కొంటున్నాడు నరసింహమూర్తి. అంతలో మేము అక్కడికి చేరాము.

"ఆ తరువాత ఒక్కొక్కరి తల బద్దలు కొట్టి చిత్తు చేశాడు దుండగులను నరసింహమూర్తి.

"మా తాతయ్యతో అన్నాడు కదా— 'నేను చేయగలిగిన పనికి ఒకరి సహాయం ఎప్పుడూ కోరలేదు. ఎవరైనా తమంతట తాముగా జోక్యం చేసుకొంటే సహించనూ లేదు. మీ అబ్బాయిగారు (నేను అన్నమాట) ఎక్కడ కలుగజేసుకొంటారో అని అనుమానపడి త్వరగా ముగించాను. కోపమూ వచ్చింది నాకు. క్షమించండి'—అని.

పాపి : నీకు లెక్కల్లో నూటికి నూరొచ్చాయట. పదకొండు లోంచి పదకొండు తీసివేస్తే ఎంతరా?

గోపి : అంత తెలీదనుకున్నావా? ఆన్సరు సున్నా!

పాపి : తప్పు. పదకొండు లోంచి పదకొండు తీసి మళ్లీ వెయ్యమన్నాగా. కనక ఆన్సరు పదకొండే.

—కె. ఎస్. శాస్త్రి

"మా తాతయ్యను మెచ్చుకోకుండా ఉండలేకపోయాను.

"ఇలా కబుర్లు చెప్పుకొంటూ ఇంటికి చేరుకొన్నాము. రాత్రికి రాత్రి వెళ్ళిపోదామన్నాడు నరసింహమూర్తి. ససేమిరా కదలనన్నాడు లక్ష్మణుడు. అందుచేత ఇద్దరు ఆ రాత్రికి మా ఇంటిలో ఉండిపోయారు.

"ఇదంతా ముందు జరగబోయేదానికి నాంది ప్రస్తావనమాత్రమే అని మాకు ఎలా తెలుస్తుంది?

"తెల్లవారింది. నరసింహమూర్తి లక్ష్మణుడు స్నానం ముగించుకొని ప్రయాణమైనారు.

"లక్ష్మణుడు పెరట్లో అమ్మమ్మకు ధన్యవాదాలు చెబుతున్నాడు. నరసింహమూర్తి వీధిలో నిలబడివున్నాడు. తాతయ్య, నేను అరుగుమీద ఉన్నాము. అంతలో పెద్దకోలాహలం వినిపించింది.

"ఇరవై ముప్పయిమంది జమాజెట్టీలాంటి మనుషులు కర్రలతో మా వీధిలో కేల ఈనినట్లు ప్రత్యక్షమై ఇల్లు చుట్టుముట్టారు.

"ఒక కోరమీసాలవాడు నిప్పులు చెరిగే కనుగుడ్లవాడు—ఆ గుంపు నాయకుడు కాబోలు—నరసింహమూర్తిని అదిలించి 'నువ్వేనా రాత్రి కోనేరుదగ్గర మా మనుషులను కొట్టింది' అని గద్దించి అడిగాడు.

"వాళ్ళు మీ మనుషులు అవునో కాదో తెలియదు కాని, కొట్టింది నేనే" అన్నాడు నరసింహమూర్తి.

"అంతే. జనం విరుచుకొని నరసింహమూర్తిమీద పడిపోయారు. కర్రలతో కొట్టి ఒళ్ళు హూనంచేశారు. నరసింహమూర్తి స్మృతితప్పి పడిపోయేవరకు కొడుతూనే ఉన్నారు. తరువాత కూడా బాదినారు.

"స్మృతితప్పి పడిపోయేవరకు లేచి నిలబడి ఎదిరించి పోరాడడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాడు ఆ మహావీరుడు. లాభంలేకపోయింది. ఒక్కడు అయిపోయాడు.

"ఇద్దరు వస్తాదులు మా తాతయ్యను పట్టుకొని ఒకమూల నిలబెట్టారు. మా తాతయ్య కేకలను వారు లక్ష్యపెట్టలేదు. ఆ మహోదారుణమైన దృశ్యాన్ని చూడడం మాకు తప్పలేదు. నా మట్టుకు నేను భగవంతుని నిందించుకొంటూ కళ్ళుమూసుకొని గోడకి చేరగిలబడి ఉన్నాను.

"పడిపోయి ఉన్న మనిషిని చూచి చచ్చాడని నిశ్చయించారు ఆ పెద్ద మనుషులు. అయినా కొనవూపిరి ఎక్కడైనా ఉన్నదనుకొన్నారు కాబోలు. అతనివంక చూచి 'మేము మళ్ళీ అరగంటలో ఇక్కడికి వస్తాము. వచ్చేసరికి ఊరి పొలిమేర దాటిపోలేదో—చంపేస్తాము. ఖబర్దార్" అని అరిచాడు నాయకుడు అయిన మిడిగ్రుడ్లవాడు. కోనేరుదిశగా వెళ్ళిపోయారు.

"నరసింహమూర్తిని కొట్టుతూ ఉన్నంతసేపూ ఆ జనం వేసిన కేకలుబట్టి మేము అర్థంచేసుకొన్నది ఇది:

క్రిందటి సాయంకాలం కోనేరువద్ద నరసింహమూర్తిగారి చేత దెబ్బలు తిన్నవారిలో లక్ష్మీపతిరాజుగారి మనుష్యులు ఉన్నారట. వారు లక్ష్మీపతిరాజుగారిని రాత్రికి రాత్రి కలుసుకొని సుబ్బరాజుగారు ఎక్కడినుంచో ఒక మహావీరుని తన తరఫున పోరాడడానికి రప్పించారని, అతడు అన్యాయంగా, అక్రమంగా తమను పట్టుకొని కొట్టాడని చెప్పుకొన్నారట. ఆరా తీయగా ఆ మహావీరుడు ఎక్కడ ఉన్నాడో తెలిసింది. ఇంకేమి?

(43-వ పేజీ చూడండి)



నచ్చినపిల్ల

సూర్యుడు ఉదయిస్తున్నాడు. నిప్పు కత్తుల్లాంటి కిరణాలతో చీకటి పరదాల్ని కిరిబాకిరిగా చింపి పోగు పెట్టేస్తున్నాడు. గాని ఆ తాసీల్దారుగారి గుండెల్లోని చీకటిని త్రం తరిమివేయలేకపోతున్నాడు.

చీకటి!

ఆ తాసీల్దారు హృదయంలో మాసిపోని చీకటి!

అమ్మాయికి పెళ్ళి కాలేదు. "అమ్మాయికి పెళ్ళి కాదు" అని అతని చీకటిగుండెలో గుబులుగా పిసాలుగు.

ఆ అమ్మాయి! [illegible]

తేటతోటల కోనేరులా నిర్మలమైన మనస్సు. మాటలు ఎరుగాడని మృదుస్వభావం. విప్పారిన కళ్ళు కమనీయమైన గుణగణాలు. కాని-ఏం చేతనో ఆమెకు పెళ్ళి కాలేదు. ఆమెకు పెళ్ళి కాలేదని తాసీల్దారుగారి హృదయంలో చీకటిలాంటి ఓ బెంగ. సూర్యుడిలాంటి వాళ్ళు వెయ్యిమంది ఒక్కటైనా ఆ చీకటిని పోగొట్టలేరు. అలా పోగొట్టగలిగేది ఒక్కటే—అదేదో ఓ

కలువకొలను సదానంద

అద్భుత దీపం. ఆ అద్భుత దీపమే ఓ అల్లావ్!

నవజీవనానికి నాందిలా — ఉషస్సు!

నిద్రనుండి లేచినా శయ్యమీదనుంచి లేవకుండా కిటికీలోంచి బయటికి చూపులు సారించాడు పాణిగ్రాహి.

నుంచి మనసు మనస్సులా మనోహరంగా వుంది ప్రభాతం. దూరంగా, నీలికొండల అంచులకు పదును పెడుతూ ఆకాశంలో కాలు మోపుతున్నాడు సూర్యుడు. తలపు తంపులో ప్రక్కవాయే కెమ్మపల నెక్కటడ్డంలా— అరుణరాగంతో నిండి, అందాలు విరజిమ్ముతోంది అంబరం. పెరట్లో మల్లెతీగపైన కూర్చుని ఉయ్యాలలూగుతూ, రెక్కలు పటపటలాడిస్తూ కిచకిచమంటోంది—ఓ పిచ్చుక. 'ఝుం' మ్మంటూ ఎగిరివచ్చి, దానిమ్మ పూవుపై వాలి రేకులన్నీ తోసి లోపలికి జొంబనే— బలాత్కారంగా అందులోంచి తేనెనంతా జుర్రుకుంటోంది ఒక తుమ్మెద.

పానకంలో లేటబదనంలా నీరెండ్కు పుత్తడిల్లా— చక్కగా పొడుగాటి విడల పొన్న పానకంలో పుడకలా కాద రాక...

"నీవు రుద్దే వంకతో ఒళ్ళంతా రక్కేసింది. అబ్బబ్బ!...ఆ గోళ్లు అలా పెంచుకుని, నాకు వాతలు దీయకపోతే-మట్టమంగా కత్తిరించేసుకోరాదూ?" అంటూ గదిలోకి వచ్చాడు నారాయణ. పంచె, బనీను, భుజం మీద తుండుగుడ్డతో - విచ్చిపోయిన పత్తికాయలా వున్నాడతను.

పాణిగ్రాహి - దేవతలా. దేవతాశిల్పంలా కళ్ళార్పక, ఒళ్లు మెదల్చక బయటికే చూస్తూ వున్నాడు. నారాయణ స్టూలుమీద కూర్చుని "బావమరదీ!" అన్నాడు. బావమరిది పరాకునబడి పలుకలేదు.

"ఆలోచనా?"

అంతరాయానికి లొంగని ఆలోచన.

"లేవవూ? గడ్డం చేసుకోవూ? నీళ్ళోసుకోవూ?..."

"మూడు చక్కని చిన్నది..." అన్నాడు పరాకునబడి బయట పడలేని పాణిగ్రాహి.

"ఎక్కడా?" అన్నాడు బావ విస్తుపోతూ.

"ఆ మేడ గదిలో నున్నది..."

* * *

పాణిగ్రాహి సెలవుల్లో అక్కయ్య యింటికి కాలక్షేపంకోసం వచ్చాడు. అక్కయ్య యింటే అతని ఇల్లు. ఎందుచేతనంటే - అతనికి 'నా' అన్నవాళ్ళింకెవరూ లేరు. అమ్మ, నాన్న పోయారు. లంకంత ఇల్లూ, మాయలేనంత ఆస్తీ వున్నాయతనికి. కాని, ఎంత వున్నా ఏం ప్రయోజనం?... చిలకకు గోరింక తోడైతే కదా అందమూ, ఆనందమూ?...

"వచ్చే జన్మానికేమో గానీ, ఈ జన్మలో మాత్రం 'పాహి! పాణిగ్రాహి!' అంటూ ఏ లేడన్నా కాళ్లపై బడినా పెళ్లి చేసుకోను.." అంటూ భీష్మప్రతిజ్ఞ ఒకటి చేసేశాడు పాణిగ్రాహి.

అతడామధ్య స్త్రీజాతినిగురించి కాలేజీ మ్యాగజైనులో ఒక ఊహాకల్పన వ్రాశాడు ......పూర్వం రాక్షసులందరూ బ్రహ్మను గురించి ఘోరతపస్సు చేశారట. బ్రహ్మ ప్రత్యక్షమై ఏం కావాలన్నాట్ట. "స్వామీ మాకీ మానవులబాధ భరింపరానిదై పోయింది. బ్రహ్మాస్త్రాలూ, ఆగ్నేయాస్త్రాలూ— యింకా ఏవేవో ప్రయోగించి ఎక్కడున్నా మమ్మల్ని వెతికి వేటాడి చంపుతున్నారు. ... ముందుగా రామాయణం రచియించుకుని లోకప్రసిద్ధుడైన మా లంకాధీశుడంతటి వాడినే పగబట్టి, పట్టి, కొట్టి, పొట్టను బెట్టుకున్నాడు. రక్షించు తండ్రీ!...పగ తీర్చుకునే శక్తులు ప్రసాదించు స్వామీ..." అని మొరలు బెట్టుకున్నారట.

అప్పుడు బ్రహ్మ— 'నాయనలారా! అలాగే వరమిస్తున్నాను. కృతయుగం అంతమై కలియుగం అవతరిస్తుంది. ఆ యుగంలో — స్త్రీలోకం ... —రాక్షసజాతి అవతరిస్తుంది. అప్పుడు మీరందరూ ఆడవాళ్లుగా పుడతారు. మీ నోటే మీకు వజ్రాయుధమౌతుంది. మానవజాతిమీద మీకున్న ద్వేషాన్ని అప్పుడు చూపించి పగతీర్చుకొండి..."అని వరమిచ్చి అంతర్ధానమైపోయాట. అందుకేనట— ఆడవాళ్లంతా వాళ్ల వాళ్ల మొగుళ్లను నల్లులు కరిచినట్లు కరిచేస్తున్నారట; నలుల్లి రాసినట్లు రాచేస్తున్నారట!

ఒకసారి ఒక బాలకవి పాణిగ్రాహిని— 'స్త్రీ' కి పర్యాయపదాలు తెలిస్తే కొన్ని చెప్పు— అన్నాడు. అప్పుడు పాణిగ్రాహి —"వనిత, ముదిత, ముగుద, (సూర్య) కాంతం. గయ్యాళి' అన్నాడు.

'స్త్రీ అనగా గయ్యాళి అని ఎలా చెప్పగలవు?' అని ఎవరైనా అడిగితే—దానికి నిఘంటువులాంటి నిదర్శనాలు బోలెడు చెప్పగలడు—పాణిగ్రాహి...

...నోట్లో నాలుక లేని ఓ పద్మావతి— నాలుకలో ఎముక లేని అతడి భార్యమణి— నాలుగు చీపురుకట్టలు ఒకటిగా కట్టి (సినిమాలో) బాదుతూంటే— పాణిగ్రాహి చూసి, గాంధీగారి కోతుల్లో ఒక కోతి జ్ఞాపకంవచ్చి కళ్లు మూసుకున్నాడు. గోలను సుతో చెప్పుకుక్క, గోలను లేకుండా భర్తను (అతని ఎడమ చంకలో పాపాయి, కుడిచంకలో పాపాయి అందుకునే 'టాయి') చెంపదెబ్బ కొని, విలాసంగా వాహ్యాళి కెళ్ళుతోన్న నవనాగరికపు వనితలాడిని చూసి 'లోకమే ఒక పెద్ద 'జూ'— అనుకుని నిట్టూర్చాడు. ఇంట్లో దండికదిటుగా ఒక అరిత (పరుబోతు) యిరవై నాలుగ్గంటలూ—'వెధవ, శుంఠ, దౌర్భాగ్యుడ్ని సుగ'— అని తిట్టితిట్టి సొమ్మసిల్లిపోతూంటే ఒక భక్తయ్య 'రామా, కృష్ణా, గోవిందా' అనుకోడానికి వీలులేక, సన్యాసం పుచ్చుకున్న సందర్భంలో— పాణిగ్రాహి కాలేజీ విద్యార్థులనుండి తీర్థయాత్రల ఖర్చుకుగాను అతనికి ధర్మమిప్పించాడు; ఆత్మహత్య చేసుకున్న ఒక కిరంగాడి జేబులో— "నా చావుకు ఎవరూ కారకులు కారు. అసలిది చావు కాదు... బ్రతికి బయటపడడం. నా యింటిదాని పోరు పడలేకుండా, విశ్రాంతికోసం ఆత్మహత్య చేసుకుంటున్నాను."— అన్న మాటలతో వున్న చీటీ వుదంతం తెలుసుకుని, గబగబా యింటికెళ్ళి— గ్రామఫోను దులిపి. తనకు శెపస్వంగా—ఒక విషాదగీతం పాడించుకున్నాడు!...వీటికన్నా తార్కాణాలు మరేం కావాలి?...

వాళ్ళమ్మ—చనిపోయే తరుణంలో— "ఒసేయ్! మన పాణి బుద్ధుడై ఉద్ధరించేదిమీ లేదు. త్వరగా ఓ పిల్లనిచ్చి, వాడికి ముడి పెట్టేసే భారం నీది!" అని నవనీతం మీద ఓ పెద్ద భారాన్ని మోపేసింది. "ఛీ! దానికి పిల్ల బుడితే యింకెన్నయినా తెస్తాను గానీ—ఛస్తే పెళ్లి చేసుకోను—" అన్నాడు పాణిగ్రాహి—నీటబోసిన చేపలా విలవిలలాడిపోతూ.

"మంచు వెధవ! ఏది పంతమే ఏది! ఏడికి పెళ్ళిచేయకుండా నేను కన్నయినా మూస్తానా?" అంటూనే పాపం—అమె తన పంతం నెగ్గించుకోకుండానే కన్ను మూసేసింది.

"ఓరే పాణీ! అమ్మగారి ఆత్మశాంతి కోసమన్నా పెళ్ళిచేసుకోరా బాబూ!"— అంది నవనీతం.

"నా మనశ్శాంతే గదా—అమ్మకు ఆత్మశాంతి?" అన్నాడు పాణి

"ఇంకెట్టి బ్రహ్మచర్యదీక్ష. లోకమంతా మురిపించవగానీ. మరి లోకమంతా ఏమనగా గలవు?..." అంటూ ఋక్కున నవ్వేశాడు నారాయణబావ

పాణిగ్రాహి వాళ్ళ సాంతంలు వద

లాయరు సాక్షితో : "నీకు చదువు రాదన్నావే! మరి నా ప్రశ్నలకెలా జవాబులిచ్చావు?

సాక్షి : అర్థంలేని ప్రశ్నలకు జవాబు లిచ్చేదానికి చదువు అవసరం లేదండి!

★ నచ్చిన పిల్ల ★

లేః — "ఇదిగో! ఇక నేను శివంగాడినై పోతాను. మీరు ఊరికెళ్ళినా వెళ్ళిపోండి; ఇక్కడైనా ఉండిపోండి; నేను మాపోస్టలు కెళ్ళిపోతున్నానుసుమండీ!" అంటూ విసుక్కున్నాడు.

నవనీతం చిన్నబోయి — "ఛీ! నీ అఘాయిత్యం కూల! నువ్వు ఎవరో కావద్దూ, ఎక్కడా పోవద్దు! ఇలా యోగిగానే ఉండిపో!— నాకేం?" అంది.

తర్వాత అక్కా, బావా ఊరు వెళ్ళిపోయారు. పాణిగ్రాహి కాలేజీకి వెళ్ళిపోయాడు.

సెలవుల్లో అక్కగారి దగ్గరున్నాడు పాణిగ్రాహి. నవనీతం గట్టినిశ్చయం ఒకటి చేసుకుంది—"ఈసారి విడిగా ఒంటరిగా పంపకూడదు"—అని.

కొన్నాళ్ళ సంఘీభావంతో — బాగా యీ కూడా పాణిగ్రాహి అభిప్రాయంతో ఏకీభవించక తప్పలేదు.

"నువ్వన్నది నిజమేనోయ్ పాణీ!... అప్పాలన్నీ ఈ ఆడవాళ్ళనోట్లో నీవున్నై. ఈ వేలం వేటులున్నా మోటైన విల్లు నోటి మాటపోటులు మగవాడుమాత్రం భరించలేడు..." అని ఒప్పుకు నేనాడు ఒకరోజున.

"మాడు బావమరదీ! మా ఆవిడకి మీ అక్కయ్య ఎలాగుంది?..."

"అచ్చు కోకిలమ్మ!"

"ఒప్పుకున్నావా?..."

"రాసిస్తా..."

"ఇక విను! జాతిప్రేమయినా వుండేమో ఇంగులో!... అన్నాడు—నవనీతం, నేనూ కాలేజీ చదువు చేరోజుల్లో— ఓ స్నేహితుడు "ఒరే నారాయణా! అందరి నెనుకోలేపోయినా — నువ్వు అనుకవిత్వంలో తెలివి దువుకదా? — యేది అక్కడ నిల్చున్న అమ్మాయిలో నీకు నచ్చిన అమ్మాయిని దవ్వుతన్నం చేసెయ్యి" అన్నాడు. నా రహస్యాయం పొంగిపోయింది. పొంగింది పొంగి ఊగుతోక-పోయింది..."ఆకాశము నీలంగా నున్నది; ఆకుపచ్చగా నున్నది; గిలుక మొక్క ఎర్రగా నున్నది; సీమబొగ్గు నల్లగా నున్నది; కాని—మా నవనీతం పలు చూడండి-ఎంత తెల్లగా వున్నదో!... అను నిత్యమూ దినాకొటూత్ వేసునే వాడును..." అంటూ ఏదో నాకు తోచింది కొస్తా అనేలోను ఆమె గిరున ఎటు తిరిగి, చురచురా చూసింది. "పెళ్ళి కానీ, ని ఆట కట్టిస్తా" నంటూ—జడను తిప్పేసోలా ఒక్క విసురు విసిరింది. ఇప్పుడు ఆమె ప్రతిజ్ఞ అతి రాలా నా వేశ్యాగంటో దేనుకో! లాగా టూత్ పేస్ట్ కావాలంటుంది; పొంటిరోజే సినిమాకు వెళ్దాంలంటుంది. ఆమె పెట్టెలు తెరిచి, ఒక చిన్న చీర కొట్టు పెట్టొచ్చు. పూల దుకాణంలో ఒక పువ్వు మిగిలిపోయినా ఈవిడ మనసొప్పదు. దినిమాట కాదన్నానా—అలిగి మూల కూర్చోవడం, సాధింపులూ, ఎత్తిపొడుపులూ, గుసగుసలూ—అబ్బ ఎందుకులే! పన్యాసపుళి....!

"నేనుకున్నది అనుభవించక చెప్పుతుంటావా బావా?... నీ ప్రారబ్ధం! ఏం చేద్దాం? ఏకాంతంగా ఏడువు!" అన్నాడు పాణిగ్రాహి.

"అయితే బావమరదీ! నువ్వు పెళ్ళి చేసుకోవన్నమాట?"

"మాటంటే_మాట తప్పుతానా?...మాట దప్పడం మా వంశంలో లేదు..."

వంటింట్లోంచి ఈ మాటలన్నీ విన్న నవనీతం-గరిటెతో నారాయణ ఎదుటకొచ్చి- "చాలే ఊరుకోండి! ఏమిటా మాటలు?" అంటూ భర్తను చివాట్లు పెట్టింది.

"నే నేమన్నాను? మీ తమ్ముడేగా ఆడజాతి మీద కత్తి కడుతాడు?...అన్నాడు నారాయణ- వెళ్ళి కోపం దాచుకున్నాంగదా అనుకుంటూ.

"వాడిప్పటికే కథిప్పుడం కున్నాడు. వాలుకు మంచిమాటలు చెప్పక, లేనిపోనివి చెప్పి, వాడి మనస్సింకా విరగ్గొట్టండి. ఇంకెవరున్నారు వాడికి? అమ్మ అంటే, నాన్న అంటే?.. వాడికి ఒక దారి చూపించడం పోయి, యిదా మీరు చేసే ఘనకార్యం" అంటూ చెమర్చిన కళ్ళను చీరకొంగుతో తుడుచుకుంటూ వంటింట్లోకి వెళ్ళిపోయింది నవనీతం.

"మిగిలిన ఆడవాళ్ళ విషయమేమో గానీ బావా-మా అక్కయ్య మనస్సుమాత్రం నవనీతమే!" అన్నాడు పాణిగ్రాహి నవనీతంలా కరిగిపోయి.

* * *

పాణిగ్రాహికి ఒక సుందరి కనిపించింది! ఎక్కడ అని అడగండి ఆ మేడలో!

ఆ సుందరి కనిపించడంలో ఆశ్చర్యమేమీ లేదని మీరూ ఒప్పుకుంటారు మనం ఆశ్చర్యపడవలసిందంతా ఒక్క పాణిగ్రాహి విషయంలోనే! ఆ తరాని వాడు ఈగలాడుతూ కనిపిస్తే మనం ఆశ్చర్యపోము? అతడామెను మనసారా ప్రేమించాడు. కనుక ఆమెను "వకన్య" అనవచ్చు. అటువంటి కన్య ఆ ఇంటిలో తప్ప మరెవరిలో వుంటుంది?...

నచ్చిన పిల్ల

గడచిన రాత్రి—అతని అంతరాత్మ అతన్ని అడిగింది..."ఆమెకోసం అగ్నిలో దూకమన్నా దూకుతావా?..."

"నల్లగా!......" పాణిగ్రాహి సమాధానం.

"సంజీవిపర్వతాన్ని తేగలవా?"

"అరక్షణంలో..."

"దేవదానవులతో పోరాడగలవా?..."

"సవాల్!"

* * *

"ఆ మేడగదిలో వున్న చిన్నదెవరు?" అని అడిగాడు పాణి.

"ఎందుకా నీకెందుకు?...నచ్చేవున్నా పెళ్ళిచేసుకోబోతావా, ఏమన్నావా?" అన్నాడు రావు

"తప్పకుండా" అని మాటజారబోయి, మాట తప్పినవాడని అనిపించుకోవటం ఇష్టం లేక— "పూర్తిగా—తెలుసుకున్నాకని నీకు తెలిస్తే చెప్పు." అన్నాడు పాణిగ్రాహి.

"అది తాసిల్దారుగారి మేడ. కొత్త తాసీల్దారు ఈ వూళ్ళో అంటే ఆ మేడలో కాపురం పెట్టి ఒక వారం అవుతోంది అంతే! అంతకన్నా నాకేం తెలీదు. నిజం." అనేసి — రాఘవరావన్న నవనీతం దగ్గర కెళ్ళి! "మా తమ్ముడి బ్రహ్మచర్యం ఇంకెన్నాళ్ళో సాగేటట్టు లేదు! అప్పుడే— ఆ తాసీల్దారింట్లో అమ్మాయిని కన్నేశాడు!" అంటూ నవ్వి పోయాడు— నారాయణ.

"నిజంగానా?" అంటూ నోరు తెరుచుకున్నది నవనీతం.

"[illegible]!"—అనుకుంటూ వెళ్ళిపోయింది.

తొమ్మిదిన్నరకల్లా మిత్రగి నారాయణ బి. ఎ., బి. ఇడి. స్కూలుకెళ్ళిపోయాడు.

పాణిగ్రాహికేం తోచలేదు. కిటికీ దగ్గర కూర్చుని గడ్డం గీసుకున్నాడు. స్నానం చేశాడు. తిరిగివచ్చి కిటికీదగ్గర కూర్చోబోయాడు. అక్కయ్య పిలిచింది. టిఫిను తిని, కాఫీ తాగాడు. కిటికీ దగ్గరికొచ్చి కూర్చున్నాడు.

ఆ మేడగది కిటికీలోంచి—అతని ప్రణయ సామ్రాజ్ఞి తెరిసుబ్బుల దమక దండ 'భూ'ములా కనిపించి, మైమరపించి, మాయమైపోయింది.

పాణిగ్రాహి ఏకో తత్వం పాడబోయి, దటుక్కున నాలిక్కరుచుకుని, "అయ్యో, ప్రేమగీతమన్నా నేర్చుకున్నా నుగాదే!" అని గిలగిల్లాడిపోయి, అటుపిమ్మట— 'ప్రేమగీతం రాకపోతే పోయె; అన్యాయంగా నాలిక్కరుచుకున్నానే!' అంటూ వాపోయాడు.

తలలో కలలు మెదిలి, కలలో అతను మెదిలి, కలకరిగి, ఇంట్లో కొరిగి, "నేనెక్కడున్నాను?" అని ఆశ్చర్యపడిపోయి, "ఇది కలా?" అని నిరాశ పడిపోయాడు.

చదివి బాగుపడదామని పుస్తకం తీసుకున్నాడు. తెరిచాడు. చదవబోయాడు. అంతలో — తన ప్రియురాలు నవ్వుతూ కనిపించింది. పేజీ తిరగేశాడు. అక్కడా అమ్మాయి బొమ్మ! కవిత్రి పుస్తకంలో తాసీల్దారుగారి అమ్మాయిలా బొమ్మ వెందుకేస్తున్నారో అనుకొని, కళ్ళు నులుముకున్నాడు. పుటంతా తిరగేశాడు. అన్ని పుటల్లోనూ ఆ ఎలనాగ నగుమోమే ...పుస్తకం మూసి, ఆ మేడ గదికేసి చూశాడు. సర్వాంతర్యామిలా అక్కడా సాక్షాత్కరించి, అంతలో అంతర్ధానమైంది ఆ సుందర హాసిని.

పాణిగ్రాహి లేచి బయటికొచ్చాడు. అతన్ని చూసి భర్తన మండిపడుతున్నాడు సూర్యుడు.

"ఇప్పుడే భోంచేస్తావా, బావతో బాటు భోంచేస్తావా?" అంటోంది వదినగారు ఇంట్లోంచి. అతని చెవులు మరవ్వూడిపోయిన మిషన్‌లా వూగుతున్నాయి. అతడు గడియారం చూసుకున్నాడు. పదకొండు గంటలా ఏభైనిమిషాలైంది. నడిచాడు. నదీ వంతెనలో పాళ్ళాన్న ఆటగాడిలా నడిచాడు. ఆ మేడదగ్గర ఆగాడు. "అమ్మయ్య! ఎంతదూరం! ఎంతసేపు!" అంటూ నిట్టూర్చాడు. గడియారం చూసుకున్నాడు. పదకొండు గంటలా ఏభైఒక్క నిమిషాలు.

ఆ మేడ చాలా అందంగా వుంది. ఆ అమ్మాయి లేకపోతే—ఆ మేడకు అందమే లేదేమో! ఆ మేడకు ప్రహరీగోడ లేదు. ఇంటిముంగిట అమ్మాయి నవ్వుల వంటి చిన్ని పువ్వుల తోట! ఆ తోటకు మూడు వైపులా వెదురుబద్దల తడికెలు. నడుమ చిన్ని తలుపు ఆ తలుపుకు, మేడ తలుపుకు కలుపుతూ తారుడుము సన్నటి త్రోవ.

మేడ వసారాలో—ఆ అమ్మాయికి కాపలాదారులా—ఒక పెద్ద కుక్క గొలుసులో కట్టబడి వుంది. పాణిగ్రాహి—తోట తలుపుల దగ్గర నిలబడి తటపటాయించాడు. కుక్క దగ్గరగా 'లోపల' వుండి పాణిగ్రాహి ఎగిరి పడి, గుండె సర్దుకుని, గుండీ పెట్టుకుని— "నువ్వే వెళ్ళు!" అన్నాడు.

గుమ్మమీద నిలబడి దూరంగా లోయల్లోకి చూసి పెద్దపులిలా—నిలబడి—'ఏదీ, గుండెలుంటే రా చూద్దాం' అన్నట్టు చూసింది కుక్క. తన ఆత్మాభిమానానికి నిగ్రహించి తలతిప్పుకున్నాడు పాణిగ్రాహి.

ఇంట్లోంచి ఒకడు బయటికొచ్చాడు. కళ్ళగోచి, బనీను, పెదమీసాలు—చేతిలో పంచీ—వాడి నౌకరీ నౌకరుగిరి అని చూడగానే చెప్పొచ్చు. వాడు పాణిగ్రాహిని చూసి, "ఎవరు నువ్వు?" అన్నాడు. మళ్ళీ గబుక్కుని "ఏం కావాలి?" అన్నాడు.

పాణిగ్రాహికి ఏమీ తోచక—మాటలు తడబడి—"నువ్వు తాసీల్దారువా?" అన్నాడు.

వాడు ఏమీ చెప్పలేక యిరుకున బడి "ఏం?" అన్నాడు.

"తాసీల్దారుతో పనుంది."

"తర్వాత రాండా"

"ఇంట్లో లేరా?"

"తర్వాత రమ్మంటే—లేరనే అర్థం."

"ఇంట్లో మరెవ్వరూ లేరా?"

"అమ్మాయిగారూ, వంటావిడ తప్ప

డో మైనా లేదు."
"నలులూ?"
"నౌకరు పీకేస్తున్నాయ్!"
"నువ్వెవరవు? అమ్మాయికి బాడీ గార్డువా?"
"నీ మాటలూ, నీ వాలకమంతా చూస్తుంటే—తహసీల్దారుగారి మేనల్లుడివిలా వున్నావే?..."
పాణిగ్రాహి పులకరించిపోయాడు. "నీనోట మంచిమాటే - నువ్వన్నట్టే - 'నల్లు'డినో, అల్లుడినో కాబోతుంటే?..."
"ఏందీ?—ఇటువంటి మొగనా తేనె దిసేకి అని—నీయట్లా మొగవా అల్లుడయ్యేది? - వెళ్ళవయ్యా వెళ్ళు!" అంటూ ఆ 'నౌకరుడు' బజారుకు గాబోలు వెళ్ళిపోయాడు.
పాణిగ్రాహి కోపాన్ని చల్లార్చుకొందుకు - మేడ ప్రక్కన నీడలోకి వచ్చాడు. తలెత్తి పైపైకి చూశాడు. కిటికీ సరిగ్గా కనిపించలేదు వెనక్కి ఒక్కొక్క అడుగే వేశాడు. రాయి తగిలి - 'సహజమైన నటన అంటే యిదే!' అనిపించేలా దభీమని క్రింద పడ్డాడు.
నీళ్ళల్లో తెడ్లు కదలాడించినట్లు, నాలుగు చిలుకలు పకపకలాడినట్లు - 'కిలాగు' మంటూ ఓ నవ్వు వచ్చి చెవిలో పడింది. పాణిగ్రాహి - కిటికీ వూచలకు తల కిసికిపోతూన్న రెండు నీలి నక్షత్రాలను, ఓ ముత్యాలదండను చూశాడు. తల తెగిపోయినంత బాధపడ్డాడు. అలిగిన సత్యభామలా ముఖం పెట్టాడు. ఆమె నవ్వడం ఆపి వూరుకుంది. వెళ్ళిపోతే నన్నట్లు రెండడుగులు వేశాడు, తిరిగి చూశాడు. ఆమె బొమ్మలా అలాగే వుంది "వెళ్ళిపోనా లే?" అన్నట్లు చిరునవ్వు నవ్వాడు. ఆమె కూడా జంకు లేకుండా నవ్వింది. చారెడు తేనె నాక్కున్నట్లయింది పాణిగ్రాహికి. అతని శరీరం బరువుగా లేకపోతే - అతని మనస్సు బొందితో బాటు పైకి తేలిపోయేదే!...
"నువ్వు పైన. నేను కింద. పైకి రానా?" అంటూ సంజ్ఞ చేశాడు. ఆమె సిగ్గుపడి లోం చు , చేతిగాజులు సవరించుకోసాగింది.
పాణిగ్రాహి చుట్టూ చూశాడు. చుట్టూ చెట్లే! ఆ చెట్లపందుల్లోంచి బావగారియిల్లు ఆ యింటికి ఒంటికన్నులా తన గదికిటికీ కనిపిస్తున్నాయి మేడ ప్రక్కన దగ్గరగా ఓ నేరేడు చెట్టుంది. ఆ చెట్టులోంచి, స్వర్గానికి వంతెనలా ఓ కొమ్మ కిటికీ దగ్గరగా వెళ్ళి ఆగింది
చెట్టెక్కాలంటే భయపడే పాణిగ్రాహి వానరంలా చెట్టు పైకి లంఘించాడు. కొమ్మ మీదికి దాటుకున్నాడు కిటికీకి వీలైనంత దగ్గరగా ప్రాకి నిలబడ్డాడు...ఆమె అతని కేసి తెల్లబోయి చూస్తూ నిలుచుంది.
"నా పేరు పాణిగ్రాహి!" అన్నాడు.
"బి. ఏ. చదువుతున్నాను!" అన్నాడు.
"నీ పేరేంటి?" అన్నాడు.

ఆమె చెప్పలేదు.
"చెప్పవూ?..."
ఆమె సిగ్గుతో-కోసిపారేసిన తమ్మిపూవులా ముడుచుకుపోతోంది...
"పోనీలే!...నువ్వంటే నాకు చాలా యిష్టం!—మరి నేనంటే నీకిష్టమేగదూ?..."
ఆమె చెంపలు చిదిమివేసినట్లు ఎర్రనై పోయాయి.
"మరి తే-మనిద్దరమూ పెళ్ళాడుదాం.." అన్నాడు పాణిగ్రాహి. ఆమె రెండు చేతులతో ముఖం గట్టిగా కప్పుకుని—పరుగెత్తి పోయింది. పాణిగ్రాహి కిటికీమాట కూడా మరిచిపోయి-తన వలపులకొమ్మను పట్టుకుందామన్న తొందరలో పట్టుకొమ్మనొదిలిపెట్టి, మళ్ళీ చెట్టుకొమ్మనే పట్టుకున్నాడు.
ఇంతలో—యింటిముందు ప్రత్యక్షమైన తాసీల్దారు-యింటి ప్రక్క నేరేడుకొమ్మ కేసి చూశాడు. 'అక్కడ వనమున నా మనమంతు డిలా' పాణిగ్రాహి అతని కంట పడ్డాడు. తసీల్దారు రాక పాణిగ్రాహి ఎరుగడు అతనికి ఓ బాలికే మాత్రం వినిపించింది. "ఎవరది చెట్టు మీద?"

ఈ కేక చెట్టు మీదున్న వాడి చెవిని పడే లోగా-తాసీల్దారు చెట్టుకిందకొచ్చేశాడు.
మరో కేక: "ఎవరు నువ్వు?..."
"నేను స్వర్గంనుంచి వస్తున్నాను. భూలోకాని కిటూ దారి?" అన్నాడు - కొమ్మపై నుంచి-పాణిగ్రాహి.
"ఏమ్! తాసీల్దారుతోనా నీ పరియాచకాలు?..."
"మీరు తాసీల్దారులా?—" పాణిగ్రాహి గుండె జారిపోయింది.
"దిగొండు కక్కావ?..." అన్నాడు తసీల్దారు—మూలిగే నక్కమీద తాటికాయ వేస్తూ.
పాణిగ్రాహి భయంతో గడగడలాడిపోయాడు. అతని కాళ్ళు చేతులు వణికి పోయాయి. అతడెక్కిన కొమ్మంతా వణికి పోయింది.
అతడిమాటలూ వణికిపోయాయి. "మరి... మరి....మరిగా....మరిగా....గా. .గాలి పటం...చి...చి...... చిక్కుకొంది...

★ నచ్చిన కథ ★

తాసీల్దారుకది—"తరిగాం తరిగాం తరిగాం తిదిగిణ తికతోం తదిగాం..." అని వినిపించింది. "దిగిరా కిందికి" అంటూ గర్జించాడాయన.

పాణిగ్రాహి ప్రాణాలు పైకెగిరి పోయాయి. గుండెదడతో కాళ్ళు గడగడలాడి దిగబోయే గడబిడలో - నేరేడు పుల్ల ఒకటి పుటుక్కున విరిగింది. హడలిపోయి, "అమ్మోయ్" అని కేకేసి కళ్లుమూసుకుని, మెల్లిగా కళ్లు తెరచి—విరిగినది తానున్న కొమ్మ కాదని, తాసీల్దారు తలపైనబడిన చిన్న రెమ్మ అనీ తెలుసుకున్నాడు.

"దిగిరమ్మంటుంటే?..." అయ్యో దురదృష్టమా! ఇంత మొండివాడుగా వున్నాడేం ఈ తాసీల్దారు?...

"లేదండీ! తెలియక ఎక్కానండి! బుద్ధుంటే యికెప్పుడూ ఎక్కనండీ!" ఏడుద్దామనుకుని ఏడవలేక పోయాడు పాణిగ్రాహి.

"నిన్నేమీ అననులే! రా కిందికి!"

పాణిగ్రాహి ముఖం చూస్తే—అతి సనుభవించిన శిశువు—యావజ్జీవిత కారాగారవాస శిక్ష కూడా దీటురాదేమో అనిపిస్తుంది.

తాసీల్దారు తనని బట్టలూడదీసి, చింతబరికెతో వాతలెగరగొట్టిగాని విడిచిపెట్టడు- అని నిశ్చయించుకున్నాడు పాణిగ్రాహి. అంతటిభయంలోనూ, అతనికొక ఆలోచన కనిపించింది. అది-కిందికివెళ్ళాక పలాయన మంత్రం పఠించడం!...తప్పుతూ తారుతూ కిందికి దిగివచ్చాడు.

తాసీల్దారు-యింట్లోకిదారితీస్తూ—"లోపలికి రా" అన్నాడు.

"ఈసారికి నన్ను విడిచిపెట్టండి!..." అంటూ బామాలుతూనే లోపలికివెళ్ళాడు పాణిగ్రాహి.

తాసీల్దారు కుర్చీలో కూర్చున్నాడు. పాణిగ్రాహి అతనికి కొంతదూరంగా నిలబడ్డాడు. "కూర్చో" అన్నాడు తాసీల్దారు!

"ఫరవాలేదండీ! నిలబడే వుంటానండీ. ఇంటికెళ్ళాలండీ!"

"ఫరవాలేదు కూర్చో!"

"మీరు పెద్దలు! మీ ముందిలా కూర్చోవడం తప్పు." అంటూ అతిప్పు కాస్తా చేసేశాడు పాణిగ్రాహి.

"నీ పేరేమిటి?..."

"పాణిగ్రాహి అంటారండీ!"

"ఎవరి పాణి గ్రహించి?"

"నాకింకా పెళ్ళే కాలేదండీ!!!"

"ఎవరు నువ్వు? ఎక్కడుంటున్నావ్?"

"మాదీవూరు కాదండీ! ఇక్కడ మా బావ నారాయణ అని బి. ఇ. డి. అసిస్టెంటు-ఆయనింటికి వచ్చానండి"

"చదువుకున్నావా?"

"బి. ఏ. చదువుతున్నాను."

"నేరేడు కాయ కోయాలని బి. ఏ. లో చదువుతున్నావా?"

"ఇంకెప్పుడూ ఎక్కనండీ! నేరేడు చెట్టుగాదు-మరే చెట్టూ ఎక్కనండీ!..."

"ఇప్పుడెందుకెక్కావ్ - చెప్పు."

"బుద్ధిగడ్డితిని..."

"అదే! బుద్ధిగడ్డితినడానికి కారణమేమిటి?..."

"ఇంకా భోజనమైనా చెయ్యలేదు. నే వెళ్ళాలండీ!"

"ఇదిగో! ఇలా మొండికేసుకొని లాభం లేదు. నీ నాటకమంతా నాకు తెలుసు. నిజం చెప్పెయ్యి! నేనేమీ అనను!"

"ఏమీ అనరు కదా?"

"అనను."

"మరి, మొన్న గది కిటికీలో మీ అమ్మాయిగారు కనిపించారండీ! నన్ను చూసి నవ్వారండీ! నేనూ నవ్వానండీ! చెట్టెక్కి రమ్మని చేయి వూపారండీ. అందుకని చెట్టెక్కానండీ!..." నీళ్లు నములుతూ అన్నాడు పాణిగ్రాహి.

"తరువాత?"

"తరువాతండీ-నా పేరడిగారండీ, ఏం చదువుతున్నావన్నారండీ! 'నువ్వు నాకు నచ్చావు, మా నాన్నతో చెప్పి నిన్ను పెళ్లి చేసుకుంటాను' అని చెప్పి, సిగ్గుపడి పారిపోయారండీ...నా తప్పేమీ లేదండీ!"

"అబద్ధం!" అంటూ తారెత్తున లేచాడు తాసీల్దారు.

"ఏది అబద్ధం?" అన్నాడు పాణిగ్రాహి.

"ఇప్పుడు నువ్వన్నదంతా పదారణాల పచ్చి అబద్ధం!"

"పచ్చణాలు యిప్పుడు మూరతండీ!"

"నీకు పిచ్చిబట్టింది...నువ్వు మా అమ్మాయిని ప్రేమిస్తున్నావన్నమాట..."

"అంతమాట నే నన్నానాండీ? వారే నన్ను ప్రేమిస్తున్నారు."

"అయితే వారిని పెళ్ళాడతావా?" భుజం తట్టి అడిగాడు తాసీల్దారు.

పెళ్ళాడతా ననడానికి గుండెలు చాలక సందిగ్ధంలో పడ్డాడు పాణిగ్రాహి. నిన్నటి రాత్రి అంతరాత్మ అడిగిన ప్రశ్నలు, సమాధానంగా తన ప్రగల్భాలు అన్నీ జ్ఞాపకం వచ్చాయతనికి. ఒక్కసారిగా ఒళ్ళుమరచిపోయి, ఛాతి ముందుకు నెట్టి, పిడికిలి బిగించి గట్టిగా బల్లగుద్ది, "ఆమెకోసం ప్రాణాలిమ్మన్నా యివ్వడానికి తయార్..." అన్నాడు బల్లగుద్దినంత గట్టిగా.

తాసీల్దారు విస్తుపోయి కోరచూచుకున్నాడు. "ముందు ముందు అందరూ నీలా గప్పాలుకొట్టినవాళ్ళే! వాళ్ళకుమల్లే నువ్వూ తేలుకుట్టిన దొంగలా వెళ్ళిపోక ఏముంది లే?..."

'లేదండీ! - మీరు ఏ ప్రమాణం చేయమన్నా చేస్తాను. మాటంటే - మాట తప్పను. కావాలిస్తే - యిప్పుడే రెండు పూలదండలకు ఆర్డరివ్వండి..."

ఇదిగో - పాణిగ్రాహీ! చెబుతున్నాను విను! నువ్వు తొందరపడ్డావు. మా అమ్మాయికి-ఆ విధాత తప్పు మరొకరు సవరించలేని లోపం ఒకటుంది. అందచందాలు, గుణగణాలు యిచ్చిన దేవుడు ఆమెకు నోరు మాత్రం ఒకటి లేకుండా చేశాడు..."

"ఏమిటీ?..."


"ఔను. ఆమె మూగది!"

ఇది విని పాణిగ్రాహి అజాండమంతటి ఆశ్చర్యానికి లోనయ్యాడు. మాటలాడలేక సిగ్గుతో చిగురుటాకులా తత్తరించిపోయాడు. ఆ అమ్మాయి మూకవిగ్రహం అతని హృదయ దర్పణంలో ప్రతిబింబించింది.

చిరుదెబ్బలు తిన్న నవ్వాయిమ్మాడు నవనాగరకపు వన్నెలాడి మగడు, వన్యాభ వృమ్ముపున్న భక్తయ్య, ఆత్మహత్య చేసుకున్న కవం గాడు-అందరూ జ్ఞాపకం వచ్చారతనికి. అతడు అర్థంలేని సంతోషంతో తాసీల్దారు చేతులు పట్టుకొని, ఆయన ఆశ్చర్యపోయేలా, ఆనందంతో పెళ్లి అని నెన్నుదరిచేలా-యిలా అన్నాడు.


"అయినా సరే మామగారూ! తాము చేసిన పూర్వఫలము! మీ అమ్మాయిని పాణిగ్రహణం చేసుకోడానికి నేను వెనకాడను. మూగదానికన్నా మంచి పెళ్లాం ఎక్కడ దొరుకుతుంది కలియుగంలో?..."

"ఎక్కడన్నా యిలా జరగడం కద్దా అకోచ్చ మీరు-అంతా చదివి ఇది కంచేనా-అన్న సందేహం యిక్కడ అనవసరం, ఇది-కథ!









బహుమతి ప్ర


1959 లో ఉత్తమచిత్రాలకు మే 1
సత్కరించారు. ఎడమనుండి వరుసగా: అపూ
అందుకొంటున్న దర్శకుడు సత్యజిత్ రాయ్ ర
నిర్మాత యార్లగడ్డ వెంకన్నచౌదరి; ఆ చిత్రం
మాయింటిమహాలక్ష్మి దర్శకుడు జి. రామినీ
నటి జమున. పై బొమ్మ: ఢిల్లీవచ్చిన తెలుగు సి
సన్మానించింది. కె. సి. రెడ్డి అధ్యక్షతవహించా
చిత్రాలలో ముఖ్యనటుడుగా అభినందనపత్ర







దానోత్సవం


న భారత ఉపరాష్ట్రపతి బహుమతులిచ్చి
ర సన్నాక్ చిత్రానికి రాష్ట్రపతి సువర్ణపతకం
జితపతకం అందుకొంటున్న 'నమ్మినబంటు'
దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు. కుడివరుస
ను. ఆ చిత్రంలో ముఖ్యనటుడు గుమ్మడి
ని కళాకారులను దక్షిణభారతనటీనటులసమాఖ్య
డు. దిగువ చిత్రం నమ్మినబంటు, జయభేరి
అందుకొంటున్న ఎ. నాగేశ్వరరావు











జీవనగంగ

పురాణం సూర్యప్రకాశరావు

(గత వారం తరువాయి)

"ఇంతకీ తల్లి తండ్రీ వున్నారా?"

"వున్నారనుకుంటాను. బహుశా లేక పోవచ్చు."

"ఒకచోట వున్నారనగా వాళ్ళగురించి నీకు తెలియదా?" అన్నారు లక్ష్మమ్మగారు ఆశ్చర్యంగా.

"అవసరం లేదనుకున్నాను"

"ఎప్పుడూ కాలేదా?"

"కాలేదు. ఆ అదృష్టవంతురాలు ఎవరో అనుకుంటాను నేను."

"మొదట్నుంచీ చెప్పు. ఎవర్నీ పూర్తిగా వాళ్ళ గురించి తెలుసుకోకుండా ఇంట్లో తోటి ఇవ్వటం పనికి రాదు. ఒక్కొక్కప్పుడు ప్రమాదిస్తుంది" అని హెచ్చరించి సమాధానం కోసం ఎదురుచూడకుండానే లోపలికి వెళ్ళిపోయారు.

లోపలనుంచి ఈ సంభాషణంతా వింటున్న రాధ ఇవతలికి వచ్చింది.

లక్ష్మణరావు! "ఆఫీసులో ఉండవలసిన వాణ్ని ఎలా ఉండగలను చెప్పు. నాకెవరో ఒకటే భారం ఇచ్చారు. అందులో ఒకనాడు తలదాచుకొని పెట్టుకున్నాను. ఎవరికీ ఇబ్బంది కలిగించను. నీకు ఇబ్బంది కలిగితే నాకు తెలిసినంతవరకు ఒక్క మూరల మాటలేదు. ఏంచాలా ఆలోచించి నాకు విడువకుండా ఉంచుతావా ఏమిటి?"

"అతని తల్లిదండ్రులగురించి నీకేం తెలియదా?" అంది రాధ పరధ్యానంగా.

"తెలియదు. కాని ఏదో ఇబ్బందిలో పడ్డారు. కుటుంబంలో ఏదో అశాంతి పెరిగి వచ్చిందేమో. అప్పుడప్పుడు బాధగా కనిపిస్తాడు."

"ఏమనుకుంటావులే బాబూ. ఎక్కడ చూసినా అశాంతి తప్పించి మరేం లేదు. ఎవరికివారికి ఏదో బాధపడుతూనే వుంటారు. కొంతమంది దానికోసం ప్రయత్నం చేస్తారు. కొందరు బయటపడి పోతారు."

"బాధలు అందరికీ వుంటాయి. కొంతమంది మాత్రమే బాధలు పైకి ఏమిటో చెప్పు కుంటారు. కొంతమంది అమాయకంగానో మూర్ఖంగానో బాధలు తెచ్చి పెట్టుకుంటారు. సుఖపడటానికని వాళ్లు చేసే పనులన్నీ కొనకి దుఃఖాన్నే కలగజేస్తాయి."

ఎవర్ని ఉద్దేశించి ఈ మాటలు ఆయన అన్నాడో రాధ గ్రహించలేకపోలేదు. ఆమె మనస్సు కొంత చివుక్కుమన్నా అతనన్న మాటల్లో ఏమీ లేకపోలేదని ఆలోచన కూడా వచ్చింది.

ఇంతలో ఒకరిద్దరు వచ్చి గుమ్మంముందు ఆగింది. అందులోంచి సుజాత, రాధవుడు దిగారు. రాధ దవ్వర ముందుకు అడుగువేసి ఆ పిల్లలిద్దర్నీ తోటి మల్లి బాబు దిగడంతో ఆమె ఆగిపోయింది. పిల్లలు పరుగెత్తుకుంటూ వచ్చి పిన్నమ్మని చుట్టేసారు. ఈ పిల్లలతోపాటు రాధ లోపలికి వెళ్ళిపోయింది.

"ఏం మల్లిబాబూ ఇంత ఆలస్యం అయిందేం?"

"వాళ్ళ కేదో ఆటలపోటీలట" అని సమాధానం చెప్పి కారు దగ్గర కొంచెం నుంచుని వచ్చి గుమ్మం దగ్గర లోపలికి పోవటానికి తడబడు తూంటే "మా వాళ్లు వచ్చారు. ఫర్వాలేదు. లోపలికి వెళ్ళనవ్వు" అన్నాడు లక్ష్మణరావు.

అతను లోపలికి వెళ్ళి మరో పది నిమిషాల్లో ఇవతలకి వచ్చి "మీకేమీ ఇబ్బంది గా ఉండకపోతే, నేను వాళ్ళకు రోజులు ఎక్కువయినా గడుపుతుంటాను" అన్నాడు.

"అవసరం లేదు. కావల్సినంత ఇల్లు వుంది."

కొద్ది నిముషాల్లో ఇల్లు పెద్దదయి మిన్నూ మన్నూ ఏకమయే దాక పెరిగిపోయింది.

ఆ రోజు అలా గడిచిపోయింది. ఆ కుటుంబ వర్తనలో ఈ రోజుకి చాలా ప్రాధాన్యత ఉంది. అయితే లక్ష్మమ్మగారి ప్రవర్తనం ఎక్కువగా గాయపరచటం జరిగింది. ఎవరికయినా ఇలాంటి సంఘటన బాధాకరంగానే ఉంటుంది. ఇదొక తల నొప్పి అనుమానంగా బాధపడటంలో కూడా అర్థం లేకపోలేదు. అయితే ఎవరూ కూడా అని బుద్ధిపూర్వకంగా ఆమెని అవమాన పర్చాలని ఇలా చెయ్యలేదు. ఆ పరిస్థితు లలాంటివి. కాబట్టి అలా చెయ్యవలసి వచ్చింది. నిజం చెప్పి ఆమెని ప్రయాణం చెయ్యటం సాధ్యపడే విషయం కాదు. ఆ సంగతి మనుషులందరికీ తెలుసు. దీనికంతా బాధ్యత మధుప్రభదే అని ఆమె అను కోవటం మరింత అక్కసున్న వాళ్ళకి బాధ కలిగించింది. ఇది ఎంతమాత్రం నిజం కాదని తెలిసిన వాళ్ళంతా ఆ సందర్భం అలాంటిది కాబట్టి ఏమీ అనలేకపోయారు. రాధమ్మ మనసులో అస్పష్టంగా మెలుగుతూన్న కొన్ని విషయాలు క్రమంగా అర్థం కాసాగాయి. లక్ష్మణరావుని ఒక కొత్త తరహా మనిషిగా ఆమె అర్థం చేసుకుంది. కుటుంబ వ్యవహా రాలు అన్నయ్య చూసిన ఈ తీరుతో ఆమెకి చాలావరకూ బోధపడ్డాయి. ఏ విపరీత విప త్కర పరిస్థితిలో అన్నయ్య ఈ పని చేసాడో ఇంచుమించు లక్ష్మణరావు ఎటువంటి త్యాగం చేసాడో ఆమె సానుభూతితో అర్థం చేసుకుంది. అంతే కాదు. పొగడగా ఉన్న సంసార క్రమాన్ని కొత్త మార్పు లతో, పరిణామాలతో చూడాలని ఈ కాల చేస్తున్న ప్రయత్నాలకి తాను యథాశక్తి సహకరించాలని కూడా ఆమె నిశ్చయించు కుంది. ఆ ఇంటి పద్ధతులన్నీ మొదటి మాపులోనే ఆమె అర్థం చేసుకుంది.

12

అర్ధరాత్రి రెండుగంటలవేళ ఇల్లు విడిచిన మల్లిబాబు తిన్నగా స్టేషనుకి వెళ్ళాడు. అప్పటికి ప్లాట్‌ఫారంమీద వాల్తేరు పోయే బండి సిద్ధంగా వుంది. టిక్కెట్టు తీసుకుని ఆ బండి ఎక్కాడు. ఫలానా చోటుకి పోవా లనే ఉద్దేశమేమీ అతనికి లేదు. తిన్నగా వాల్తేరులో దిగాడు. సామాన్లు క్లోక్ రూంలో వదిలేసాడు. అతిథ్యవసరమైన వస్తువులు కొన్ని సంచిలో వేసుకున్నాడు. ఊళ్ళోకి నడిచాడు. ఆకలయింది. హోటల్లో భోజనం చేసాడు. కాఫీ తాగిందాడు. ఎక్కడికీ వెళ్ళాలని లేదు. ఏమున్నిటి తిరిగాడు. అన్నీ అర్థంకాకుండా తిరిగాడు. రాత్రి

లేకపోగా అతనిలో అంతవరకూ మరుగు తూన్న ఉద్రేకం చప్పచప్పగా చల్లారి పోసాగింది ఉద్వేగంతో కొంతసేపు అన్నది అంత సులువైన విషయం కాదని తెలిసినా ఎంతటి అసాధ్యం అయిన విషయం అయిందో అంతవరకూ తెలియదు.

సాయంత్రం బీచివైపు నడిచాడు!

మెత్తటి ఇసకలో కూర్చుని ఉవ్వెత్తుగా లేచి పడుతూన్న కెరటాలను చూస్తూంటే ఉన్నదాంట్లో ఉన్నంతగా వేళకి పదు పాయంగా చేసే భోజనం, అభిమానంగా అమాయకంగా 'అన్నా' అనిపిలిచే చిన్న ముఖాలు, తీరగడి, ఆప్యాయంగా పలకరించే మనిమనిషి, నిర్మలంగా పలకరించే బీరువాలో పుస్తకాలు, కిటికీలోంచి దూసుకొచ్చే రంగు ఆకాశంలో తేలి తేలిపోయే మేఘాలు, దూరంగా రైలుపట్టాల వార ఒంటరిగ బంకళాలో ఎవరూ లేని ప్రహరీగోడమీంచి కొట్టవచ్చినట్లుగా కనిపించే ఎర్రమెట్ట తొగ్గర పువ్వులూ అన్నీ జ్ఞాపకానికి వచ్చి ఇక్కడ విధి బ్రతుకు తల్చుకుంటే ఈ ఒక్కరోజూ అనుభవం ఇరవై సంవత్సరాల జీవిత మాధుర్యాన్ని సమూలంగా తెచ్చి తప్పు చేసానా? అనిపించింది.

బీచిలో రంగు రంగుల చీరలు కట్టుకుని కుచ్చెళ్ళు పైకి పట్టుకుని నీలి సముద్రపు అంచులో, నురగలో, కింద భూమి కోసుకుపోతుంటే చక్కిలిగింతలు పెట్టినట్టుగా నవ్వుతూన్న స్త్రీలూ, గంతులు వేస్తూ పిచ్చిక గూళ్ళు కట్టుకు వాటిని పడగొట్టుకుంటూ కేరింతలు కొడుతూన్న పిల్లలూ అతని మనసులో కొంత ఉత్సాహాన్ని కలిగించ సాగారు. అతనిలో అభిమానం తిరిగింది. గట్టిమనిషితో "నా తల్లికి జరిగిన అన్యాయం మర్చిపోగలనా! రమణమ్మకి జరగబోయే దురన్యాయం చూడగలనా? అక్కడ వుండి అదంతా చూస్తూ మనసు పాడుచేసుకుని ద్వేషంతో దహించుకుపోతూ జీవించగలనా" అని అనుకున్నాడు. తల్లి ముఖం మనసులో మెదిలేసరికి దీపంమీదికి వాలబోయేకీటకంలా రమణమ్మ మెదిలేసరికి అతని హృదయం భగ్గుమని మండింది. గాలిలో రెపరెపలాడే ఎర్రచీర అంచులు మంటలు చాచే నాలికల్లాగా తోచసాగాయి.

"ఇక తనకి ఆకుటుంబానికి ఋణం తీరిపోయింది. ఎవరిదారి వారిదే. నాకు నావాళ్లు అనుకునే వాళ్ళంతా ఎవరూ లేరు లేరు" అని మనసు ఘోషించింది. అతను చాతీ అరిచేత్తో రాసుకుంటూ ఇంతవరకు బడిలో నే చదువుకున్నారు. ఇకమీదట ప్రపంచమే పాఠశాల. అనుభవమనే అమూల్యమయిన విద్య ఈ ప్రపంచం నేర్పుతుంది' అనుకున్నాడు.

బీచిలో జనం చిక్కబడుతున్నారు.

సముద్రం అరుపో సే ఉంది

మల్లి బాబు నీటిదగ్గరగా వెళ్ళనిలబడాడు నీళ్లు సుడిమన్ని దోసుకొంటూంది పిల్లలు సంతోషంతో పరుగులు తీస్తున్నారు. అతని పక్కనే వచ్చి ఓ పిల్ల నిలబడింది. రంగ పువ్వులంచు పరికిణీ వేసుకుంది. తెల్లటి సిల్కుజాకెట్టు తొడుక్కుంది. పరికిణీకు చెళ్లు పైకి పట్టుకుని నిలబడింది. మల్లి బాబు ముఖంలోకి చూసినవ్వింది.

"నీ పేరేమిటి పాపా?"

"సుజాత" అందిపాప.

"మీ వాళ్ళంతా ఎక్కడ ఉన్నారు?"

పాప వెనక్కి చూసింది. అక్కడ కూచున్న వాళ్ళలో తనవాళ్లు ఎవరికీ కనబడ లేదు కాబోలు బిక్కమొహం వేసి "ఏరీ నాన్నా వాళ్లు?" అంది.

"ఒక్కతెవీ ఎందుకు వచ్చావు?"

"ఆడుకుంటూ వచ్చేసాను"

"మంచి పని చేసావు"—అని పిల్లని వెంట బెట్టుకుని మనిషి మనిషి దగ్గరికి వెళ్ళి వాకబు చేసాడు. ఎవర్నీ గాపి చినా వినిపించ కొదం టుంది పాపం. చీకటి పడిపోతోంది బీచిలో దీపాలు వెలిగాయి. జనం వస్తూ వెళుతున్నారు. పాపం ఏడుపు మొదలుపెట్టింది. బిస్కట్టు కొని తినిపిస్తూ 'మీ నాన్న పేరు తెలుసా పాపా?' అన్నాడు.

లక్ష్మణరావు 'అంది పాప. ఆ పేరు చెప్పి కనబడినవారినల్లా అడిగాడు. చాలాదూరం వచ్చాం తర్వాత అదిగో మా నాన్న' అంటూ చెయ్యి విదుల్చుకుని ఒక పొడుగు పాటి వ్యక్తిదగ్గరకు వెళ్ళిపోయింది. ఆయన సమీపించగానే "పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలండీ" అన్నాడు మల్లి బాబు.

ఆయన సిగ్గుపడుతూ "ఎప్పుడూ జాగ్రత్తగానే ఉంటామండీ ఇవాళే పిల్లల్తో ఆడుకుంటూ విడిపోయి వెళ్ళిపోయింది. అక్కడ

జీవనగంగ

తిన్నానని అనుకున్నాను. మీకు శ్రమకలిగించాను. క్షమించండి" అన్నాడు

మల్లిబాబు వెనక్కి తిరగబోతుంటే 'మీ పేరు' అన్నారు లక్ష్మణరావు.

"మల్లిబాబు."

"ఏం చేస్తున్నారిక్కడ?"

మల్లిబాబుకి ఇలాంటి అవకాశాలు వినియోగించుకోవటం ఇంకా తెలియలేదు. చిన్న అబద్ధం చెప్పాడు "చదువుకుంటున్నాను" అని.

లక్ష్మణరావు మరోమారు కృతజ్ఞతలు చెప్పి వెళ్ళిపోయాడు.

ఇలాంటి సంఘటన మరొకటి జరగడంతో మల్లిబాబు అదృష్టరేఖ బయటపడింది. దగ్గరవున్న డబ్బు చాలావరకు అయిపోయింది.

ఒకనాడు దుర్భరమయిన యూనివర్శిటీ రోడ్డుమీద పోతూ వెనకనించి ఎవరో పిల్చినట్లయితే ఆగి వెనక్కి తిరిగి చూశాడు మల్లిబాబు

ఆ వ్యక్తి దగ్గరగా వచ్చి "ఆ అరటితొక్కలు ఇలా దారిపొడుగూతా వేసుకుంటూ పోతే నడిచేవాళ్ళకి ప్రమాదం కదూ. కాస్త శ్రమ అనుకోకుండా అవతలికి విసిరెయ్యండి" అన్నాడు.

మల్లిబాబు సిగ్గుపడి "క్షమించండి. పొరబాటు చేశాను" అంటూ వెనక్కి నడిచి ఆ తొక్కలు తీసి దూరంగా పారేసి వస్తుంటే "మిమ్మల్ని యెక్కడో చూసినట్టుగా జ్ఞాపకం వస్తోంది" అన్నాడా వ్యక్తి.

"అవును. ఒక వారం రోజుల క్రితం బీచిలో మీ అమ్మాయి తప్పిపోతే."

ఆఁ...ఆఁ...జ్ఞాపకం వచ్చింది. మీరా. ఏమీ అనుకోకండి ఏదో చెప్పాను."

"తప్పు చేస్తే ఒప్పు చెప్పారు. తప్పేముంది?"

ఆ వ్యక్తి దగ్గరగా వచ్చి "మీలాంటివాళ్ళని చాలా కొద్దిమందిని చూశాను. ఆనాడు ఒక సహాయం చేశారు. మనసు సంతోషంతో నిండిపోయింది. ఇవాళ కూడా మనసుకి ఈ సంఘటన చల్లగా ఉంది. ఇంతకీ నే నెవరో చెప్పనేలేదు. నా పేరు..."

అడ్డుపడి 'నాకు తెలుసు" అన్నాడు మల్లిబాబు.

'బహుశా మా సుజాత చెప్పివుంటుంది."

అవునన్నట్టుగా తలవూపి "మిమ్మల్ని సావకాశంగా ఒకమారు కలుస్తాను. అవకాశం ఇప్పిస్తారా?"

"తప్పకుండాను"

లక్ష్మణరావుగారి ఎడ్రసు తీసుకుని మల్లిబాబు వారంరోజుల తర్వాత ఒక ఉదయం వారింటికి వెళ్ళాడు. లక్ష్మణరావు సగౌరవంగా ఆహ్వానించాడు. మల్లిబాబు అతనితో చెప్పదల్చుకున్నదేదో చెప్పాడు. లక్ష్మణరావు ఆలకించి ఆదరించాడు. తన పలుకుబడిమీద మూడు ప్రయివేట్లు కుదిర్చాడు. అతనో పదిహేనొండు కుదుర్చుకున్నాడు. జేబులో దండిగా నాణాలు మోగుతున్నాయి. డ్రస్సుల సంఖ్య పెరిగింది. తిండికీ, బట్టకు చదువుకీ పోను పైన ఇంకా మిగుల్తుంది. ఆ మిగిలేది లక్ష్మణరావుదగ్గర దాచుకుంటున్నాడు. కాలేజీలో బి. ఎ. లో చేరాడు.

ఎన్నడూ "మీ చరిత్ర ఏమిటి" అని లక్ష్మణరావు అడిగిందిలేదు. తాను ఫలానా అని అతను తనగోడు చెప్పుకున్నదిలేదు.

భార్యమాటకు అంది 'కులంగోత్రం తెలియకుండా పరాయివాళ్ళని ఇంట్లో పెట్టుకుంటమా?" అని.

"ఇన్నాళ్ళనించి కాపురం చేస్తున్నావు. నన్ను ఇంతే అర్థం చేసుకున్నావా? నీమనసు అంతలోనే కుదించుకుపోయిందా?" అన్నాడు లక్ష్మణరావు.

ఆమె మళ్ళీ ఆ ప్రసక్తి తీసుకురాలేదు.

కొన్నాళ్ళు పోయింతర్వాత మల్లిబాబు తనువున్న గదిలోంచి పదిరూపాయల అద్దె తానే భరించుకుంటానన్నాడు. లక్ష్మణరావు ఒప్పుకోలేదు. 'నాకేమీ ఇబ్బందిలేదు. నువ్వు మా కుటుంబంలో ఒకడివి" అన్నాడు.

"మీరు చేసిన సహాయం నా జన్మలో నేను మర్చిపోలేను. అది చాలు. నా జీవితానికి స్వతంత్రంగా జీవించాలని వుంది. మీరు అందుకు అభ్యంతరం చెప్పరు" అని.

లక్ష్మణరావు వెంటనే అంగీకరిస్తూ 'అతను స్వతంత్రంగానే జీవించు. ఆ జీవితంలో మా ధర్మం ఉంది' అన్నాడు.

అప్పట్నించి ఒక గది పూర్తిగా అతని ఆధీనంలోనే ఉండిపోయింది.

మల్లిబాబు జీవితం ఒక గాడిని పడి సాగిపోతున్నా అతని ఆశలూ, కోరికలు ఒక చెంప తీరుతున్నా మరో చెంప ఎందుకో బాధపడుతూనే వుంటాడు. ఎవరెవరో జ్ఞాపకానికి వస్తారు. ఆ పూట మనసంతా అల్లకల్లోలం అయి చెదిరిపోతుంది. ఏ పని చెయ్యబుద్ధిపుట్టదు. గుబులు గుబులుగా ఉంటుంది. ఒక పెద్ద సుఖం వెనకాల మరొక చిన్న ముఖం మెల్లి 'అయ్యో' అనిపిస్తూంటుంది.

ఉద్యోగం లేక వీధులవెంట తిరుగుతున్న రోజుల్లో అమ్మ చేయించిన ఉంగరం అమ్మాల్సిన అవసరం వచ్చింది. అది బేరానికి సమయానికి లక్ష్మణరావు అనుకున్నాడు. కొంత డబ్బు ఎడ్వాన్సుగా తన కోరకుండానే అతనే సర్దుబాటు చెయ్యటం జరిగింది. ఆ

ఒక్కొక్కగా ఒక్కొక్క జ్ఞాపకచిహ్నం దక్కే యోగ్యత ఉంది. ఎంతో ఆప్యాయంగా అమ్మ చేయించిన ఉంగరం! ఆ వుంగరం చూస్తుంటూ ఎన్నో సంఘటనలు జ్ఞాపకం వచ్చి కాలేజికి ఆలస్యంగా వెళ్ళిన సందర్భాలు అనేకం ఉన్నాయి.

ఒక అర్ధసంవత్సరంలో అతను ఇంట్లో వాళ్ళకి బాగా పరిచయం అయిపోయాడు.

"నేను మీకు మల్లే కొన్ని దురలవాట్లు మానెయ్యాలనుకుంటున్నాను" అన్నాడు ఒక సారి.

"మంచిది. అయినా నీకున్న దురలవాట్లల్లా ఒక్క కాఫీయే అనుకుంటా. మరేవీ లేవుగా?"

"లేదు. అదికూడా లేదు."

"మరి మానటానికేమున్నాయి"

"చప్పగా లోంచి పడుతూంటాను. ఆ ప్రేకపడి మాట మీరుతూంటాను. ఎదుటి వాళ్ళు బాధపడతారనే యోచన వుండదు. మనసులో ఏదైనా పడితే ఒకంతట వదుల్చుకోలేను. ఏదో కసిగా ఉంటుంది. దాంతో హృదయం భగ్గుమంటూ మండుతూంటుంది"

"అప్రను ఉద్రేకపడటం మంచిది కాదు. అది తగ్గించుకోవాలి. అందుకు సత్సాంగత్యం అవసరం అని నేననుకుంటాను" అన్నాడు లక్ష్మణరావు.

మల్లిబాబు మదిలో అన్నపూర్ణ అలనాడు అన్న మాటలు గుర్తుకు వచ్చాయి. అందంగా గాలిలో తేలే రెండు గులాబి పువ్వులు మెదిలాయి.

"ఒక గులాబీ చెట్టు మన దొడ్డిలో లేకపోవటం ఏమీ బాగులేదు. రేపే రెండు చెట్లు తెస్తానుండండి" అన్నాడు మల్లిబాబు.

"చిన్న మొక్కలు చాలవూ..."

"నాకు గులాబీ లంటే చాలా ఇష్టం."

"ఎవరికి ఇష్టం ఉండదు?"

ఈ మల్లిబాబు హృదయంలో ఏదో ఒక అవ్యక్తమయిన బాధవున్నది. అది పైకి వ్యక్తం కావాలని లక్ష్మణరావు ప్రయత్నం. ప్రశ్నలు వేస్తున్నాడు.

"స్వభావం ఎంత ప్రమాదకరమైనదో ఒక స్త్రీ నాకు చెప్పింది. ఒళ్ళు తెలియని కోపంలో ఉన్న తల్లి పిల్లకు పాలిస్తే అది విషం కన్న ఎక్కువగా పనిచేస్తుందట అని ఆమె అంది. ఆమె తలపు నా మదిలో చల్లదనం ఇస్తుంది. ఆ తలి స్మృతిచిహ్నంగా రెండు మొక్కలు నాటాలనుంది. అవి నాతో అనేక విషయాలు చెబుతాయి"

లక్ష్మణరావు నిట్టూర్చి "మంచిది. అలాగే చెయ్యి. ఆ మొక్కని నేను పూలు పూయిస్తాను" అన్నాడు.

ఇప్పుడు ప్రతినిత్యం పువ్వులు పూసే గులాబి చెట్లు అప్పుడు అతను నాటినవే. ఆ పువ్వులు ఎవ్వరూ కొయ్యకద్దని లక్ష్మ

జీవనగంగ

రాఘు భాగ్యతో చెప్పాడు. ఆఖరికి అందు
బాటులో వ్రాసినా పిల్లలు కూడా నటిని
ముట్టుకోరు. మల్లి కాబు స్వయంగా
రెండు పువ్వులుకోసి పాపకి ఇస్తూంటారు.

13

ఎవరి పంట వారిది. ఎవరి బాధ్యత
వారిది. ఒక శుభ ముహూర్తాన ఈ ఏర్పాటు
జరిగాయి. లక్ష్మమ్మగారు చివరో జ్ఞాప
కాలు నక్కినక్కి ముసిముసిగా గుర్తిం
చారు. 'నాలుగు సంవత్సరాలు నిరీక్షిం
చినాను' అని రామచంద్రం జానకమ్మకి
ప్రతిజ్ఞ చెప్పుకున్నాడు. ఆ పూట
రామచంద్రాన్ని వెంట పెట్టుకుని

లక్ష్మణరావు బజారు వెళ్ళి రెండు సంసారాలకీ విడివిడిగా కూరలు కొన్నాడు.

దారిలో లక్ష్మణరావు చిన్న ఉపన్యాసం మొదలుపెట్టాడు. "ఈ కూరలు కొనటం ఒక టెక్నిక్. నేను ఒక రూపాయి తీసుకువెళ్ళి వారంరోజులకి సరిపోయే కూరలు తెస్తూంటాను. అందులో నిలవ వుండేవి కొన్ని, తాజాగా వండుకోవాల్సినవి కొన్ని తెచ్చుకోవాలి. మన మార్కెట్టులో బేరం చెయ్యందే తొందరపడి కొనకూడదు. బేరం చెయ్యటం నామోషీ అనుకోకూడదు. ఎందుకంటె మనవాళ్ళు బేరం చెయ్యాల్సిన అవసరం లేకుండా ధరలు చెప్పరు. పైగా మార్కెట్టంతా ఒకటే ధరలు వుండవు. అదో విచిత్రమయిన విషయం. ఒకే వస్తువు ఒకచోట ఒకధర, మరోకచోట ఇంకో ధర ఉండటం జరుగుతూంటుంది. నే చెబుతున్నది వాళ్ళని ఎప్పుడూ అనుమానిస్తూ ఉండమని కాదు. మన వ్యాపారాలు అంత నిజాయితీగా వుంటున్నాయి. అందువల్ల మనం జాగ్రత్త పడకతప్పదు" అని.

"ఇది నాకు మొదటిపాఠం అనుకుంటా" అన్నాడు రామచంద్రం.

"ఇవాళ తీసుకున్న కూరలు నాలుగు రోజులు సరిపెట్టుకోవాలి. ఈ మధ్యలో అయిపోయాయంటే లాభం లేదు."

"తినకుండానేమో బావా??"

"నామీదకు నెట్టెయ్యవద్దు."

లక్ష్మమ్మగారు అనుకున్నట్టుగా నే రెండు రోజుల్లో అవి పూర్తిచేసింది. మూడో నాడు ఉదయం 'అబ్బాయి కూరలు పట్టుకురా' అంది.

"అదేమిటి అప్పుడే అయిపోయాయా" అన్నాడు రామచంద్రం భయంగా.

"మా అన్నదమ్ములంతా ఒకటే పద్ధతిరా. వాడూ అలాగే అనేవాడు. తినే పదార్థాలు అటక ఏమవుతాయి."

'అయితే ఈ రెండురోజులు ఉత్తి అన్నం వండెయ్యి. అదే తిందాం. ఊరగాయ లున్నాయిగా."

"అదేమిట్రా. తిండిదగ్గర కక్కుర్తి పనికిరాదురా. వెళ్ళి పట్రా"

"నాదగ్గ రేముంది పట్టుకురావటానికి?"

"మరెవరిదగ్గర వుంది?"

బావదగ్గర వుంది"

"అతన్ని అడిగి తీసుకో"

"అతనివ్వడు."

"అదేమిట్రా?" అంది లక్ష్మమ్మగారు విసుగ్గా.

"అది అంతే. అతనివ్వడు. ఈ కూరలు నాలుగురోజులపాటు వాడుకోవాలి అని అతను చెప్పాడు. నాలుగు కూరలు రెండు రోజుల్లో పూర్తి చేసావు. నేను నీకు చెప్పాను కూడాను. మళ్ళీ అయిపోగోజు వరకూ ఉన్నవి తినాల్సిందే. లాభం లేదు. అతను ఇవ్వడు."

"ఏడిసినట్టేవుంది సంసారం. నువ్వు సంపాదించుకుంటూ అతని దగ్గర డబ్బు వుండటం ఏమిటి? పెద్దదాన్ని నేనున్నాను. అన్నీ నే చూసుకుంటాను. ఆజీతం నా చేతిలో పడేస్తూవుండు. ఆ పచారీ కొట్టు, కూరల మార్కెట్టు దగ్గరేనా? కాస్త పిల్లవాడ్ని తీసుకుపోయి ఓమారు చూపిస్తే అవసరముంటే ఏమన్నా తెప్పించుకుంటూంటాను."

"అవేం దగ్గరదేం కాదమ్మా. ఆ కొట్టు చాలాదూరం. సుమారు రెండు మైళ్ళు పోవాలి. అక్కడ అరువులు ఇవ్వరు. డబ్బు పెట్టి తెచ్చుకోవాల్సిందే."

"ఇదేం ఖర్మరా! అని ఆమె నుదురు బాదుకుని" నన్ను ఇలా ఇబ్బంది పెట్టానికిరా ఇలాంటి చోటుకి తెచ్చిపడేసారు. సుఖంగా తినటానికి కూడా ఇన్ని అష్టంకు లేమిటిరా?" అంటూ విసుక్కుంటూ లక్ష్మమ్మగారు పొయ్యిముందుకు వెళ్ళిపోయారు.

ఇదంతా ఆద్యంతం వింటూన్న రాధ ఉండబట్టలేక బయటికి వెళ్ళి పగలబడి నవ్వేసింది. కాని వెంటనే ఏదో స్ఫురణకు వచ్చి నవ్వు హఠాత్తుగా ఆపుకుని బయటికి వచ్చి చూసింది. పిల్లలు చదువుకుంటున్నారు. మల్లి బాబు పుస్తకం చేతబట్టుకుని ఏదో క్లిష్టమయిన విషయాన్ని సులభంగా చెప్పటానికి ప్రయత్నిస్తున్నాడు.

'ఎందుకే అంత నవ్వు?" అన్న రామచంద్రం గొంతువిని ఆమె వెనక్కితిరిగి "మంచి రసవత్తరమైన నాటకం చూస్తున్నట్టుగా ఉందిరా అన్నయ్యా" అంది.

రామచంద్రం వరండాలోకి వచ్చి టైము ఎంతయిందండి అన్నాడు మల్లి బాబు నుద్దేశించి.

మల్లెబాబు చేతిగడియారం చూసి 'తొమ్మిదయిందండి' అన్నాడు. రామచంద్రం లోపలికివచ్చి తల్లిని తొందర చెయ్యసాగాడు.

"అబ్బాయి. ఈ ఆసరా బాదరా వంటలు నాకు అలవాటే. నువ్వు కంగారుపడ నక్కర్లేదు వేళకి వండిపెడతాను. మీ అన్నయ్య ఇలాగే ఉడికించేవాడు.?

బయట పిల్లలు ప్రశాంతంగా గురువుగారు చెబుతూన్న విషయాలు వింటున్నారు. ఆ పిల్లలలో ఒకవార గోపీకూడా వున్నాడు. వాడు పలకమీద అక్షరాలు దిద్దుతున్నాడు. మల్లి బాబు బుద్ధులకే కాదు. రూపంలో కూడా మల్లెపువ్వే అన్నాడు లక్ష్మణరావు ఒకసారి. ఆ జుట్టులో వంకీలు, చక్కటికోల ముఖం, తెల్లటి శరీర ఛాయ, మిసమిసలాడే దుస్తులు ఈ విషయం నిజమని నిర్ధారణ చేస్తాయి. 'ఐశ్వర్యవంతుల కుటుంబాలలో అన్నీ ఉండి చదువుకోకుంటె పిల్లలు బద్ధాయిలవుతూంటారు. ఈ పేద కుర్రవాడు కష్టపడి చదువుకుని వృద్ధిలోకి రావాలనుకుంటున్నాడు' అనికూడా ఒకమారు లక్ష్మణరావు అన్నాడు. రాధ మనసులో ఈ విషయాలన్నీ తిరిగి పోయాయి.

గులాబి పువ్వులు గాలికి వయ్యారంగా కదులుతున్నాయి.

లక్ష్మణరావు చేతిలో పేపరుతో కంగారుగా లోపలికివచ్చాడు. "అమ్మాయ్ రాధా నీ నెంబరేమిటి"

రాధ గుండె గుభేలుమంది ఒక్కసారి. కాస్త తెప్పరిల్లి "రిజల్ట్సు వచ్చాయా" అంది.

"అవును. నెంబరు చెప్పు"

రాధ చెప్పింది. అందరిముఖాలు పేపరు మీద కేంద్రీకరించబడివున్నాయి. "అచ్చా! పాస్ అయావు" అన్నాడు లక్ష్మణరావు.

అయినా తృప్తిలేక తనంతట తాను చూసుకుని దాగరంత ముఖం చేసుకుని 'హమ్మయ్య!' అనుకుని తృప్తిపడింది రాధ.

"మరి బహుమానం ఏమిటిస్తావు?" అన్నాడు లక్ష్మణరావు. లక్ష్మమ్మగారు గోలపెడుతున్నా వినకుండా రామచంద్రం అన్నందగ్గిర్నుంచి లేచి ఎంగిలిచేత్తో వచ్చేడు. లక్ష్మమ్మగారు ఈ హడావిడంతా గమనించి 'ఏమిట్రా అది' అంటూ ఇవతలికి వచ్చారు.

"నేను పాసయ్యానమ్మా" అంది రాధ.

"సంతోషం" రాధమ్మ చదువుకోవటం ఇష్టంలేక పోయినా లక్ష్మమ్మగారు తనకు తెలియకుండా నే మనఃపూర్వకంగా ఈ మాట అన్నారు.

(సశేషం)


ఏరా! ఇదివరకు లాగా నేనా, ఏమన్నా నీలో మార్పు వచ్చిందా?

చాలా వచ్చింది. ఇది వరకు లాల్చీజేబులు లాంటివి రాత్రిళ్లు గాని కొట్టలేకపోయే వాణ్ణి ఇప్పుడు పాంటుజేబు కూడా పట్టపగలు కొట్టగలను.

* * *

ఏరా నీకూ సిగరెట్లు తాగేజాడ్యం అంటుకుందా?

ఎలాగైనా మరి నిప్పు కాదురా!



ఆడవారూ - దేవుడూ

పవని నిర్మలప్రభావతి

["వేదాంతం అంటే ఏమిటి?" అన్నాడుట ఓ చిన్న మనిషి, ఓ పెద్దమనిషితో. "చెప్పేవాడికీ, వినేవాడికీ అర్థం కానిదే వేదాంతం!" అన్నాడుట పెద్దమనిషి.

—వ్యాసం పేరు చదివి అల్లాగే అర్థంకాని వేదాంతమేదో వ్రాసి, బాధపడి, బాధపెడతానని పాఠకులు అపోహపడకుందురుగాక!]

రుద్రాభిషేకం పూర్తయిన తర్వాత, తీర్థం పుచ్చుకు వెళ్ళమని, పక్కింటి డాక్టరుగారి దంపతులకు కబురంపాము మా దంపతులం. కాలక్షేపయిన తర్వాత, బహుశా ఏదో సంకోచించారేమో, వచ్చారు వాళ్ళు. తీర్థం పుచ్చుకుంటూ "ఇలాటివన్నీ ఎందుకు చేయిస్తారండీ?" అన్నారు డాక్టరుగారు.

"ఏదో పుణ్యంకోసం!" అన్నారు మావారు.

"ప్చ్! పాపపుణ్యాలూ, స్వర్గనరకాలూ_ ఇవన్నీ స్వయంకల్పితాలండీ! నాకేమాత్రమూ నమ్మకంలేదు. తెలుసన్నా, ఏదో ఒక 'పూజ చేసుకుంటేగానే చేసిన పాపాలన్నీ పోయేపనైతే, భయంలేదు — వాటంగానే వుందిపని!" పూజనూ, భగవద్భక్తినీగురించి, మూడు ముప్ఫైఏడు సంవత్సరాలవయసూ, ఎం.బి.బి.ఎస్. డిగ్రీ తెలివితేటలూ జోడించి, నిర్వచనం చెప్పేశారాయన.

ఓ పేర్రు ఉపవాసమూ, పూజానియమాల ననుసరించి, సమాధానాన్ని అటే ఘాటుగా ఇవ్వక, "ఒక్కొక్కరి నమ్మకం ఒక్కొక్క విధంగా వుంటుందిలెండి!" అంటూ చెప్పేశారు మావారు.

నాకు ఆ సంఘటనా, ఆ డాక్టరుగారి మాటలూ తల్చుకున్నప్పుడల్లా, చిరాకూ, అసహ్యం కలుగుతాయి. తాను "నాస్తికుడు" కావొచ్చు, అంతమాత్రాన ఎదుటివారి పూజనుగురించి — అదేదో కొత్తగా హేయమైన పని అన్నట్టుగా మాట్లాడ్డం ఎంత సబబు చెప్పండి! అయినా, కొత్తేమీ ఆ డాక్టరుగారికేగాదు, ఈరోజుల్లో అలాటి "నాస్తిక" వాదులు, ఆడవాళ్ళల్లోకూడా చాలామంది వున్నారు. పాశ్చాత్య నాగరికత పులుముకున్న తర్వాత, విస్మరించి, వదిలేసిన భారతీయ పద్ధతుల్లో "పూజ" ఒకటి! నాగరికత జాస్తి అయిపోయే కొద్దీ, టౌన్లల్లో, పేటలలో ఇంచుమించు ఇంట్లో దీపారాధన చెయ్యటం, ఎప్పుడేనా దేవాలయానికి వెళ్ళి రావటం లాటి నియమాలు అసలే మాయమై పోతున్నాయి!

"బాబూ భాగవతంలోని పద్యమేదైనా చెప్పరా!" అంటూ అడిగితే "గరుడుని మూపుపై..." అంటూ గరగరా చెప్పేస్తుంటూ వెళ్ళే బిడ్డల్ని పుత్రాణ్ణి చూచి మురిసి పోయేవారు ఓనాటి శ్రోతలూ, ప్రేక్షకులూ!

"నాన్నా ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్" చెప్పరా! అనగానే తడబడూ, నానా అవస్థపడి, భయం కొద్దీ చెప్పే బిడ్డల్ని పిల్లాడ్ని చూస్తూ "ఇదీ సివిలిజేషన్ అంటే!" అంటూ తల తిప్పేస్తుంటారు సామాన్యంగా ఈనాడు.

నింపాదిగా ఆలోచిస్తే రెంటికీ ఎంత తేడా! సృష్టిస్థితిలయాలకు కారణభూతుడైన భగవంతుణ్ణిగురించి, అమాయకంగా ఆలోచిస్తూ, ఊహాచిత్రాన్ని గీసుకుంటూ చెప్పే మొదటి పుత్రాడికీ, తాను చెప్పే భాష ఏమిటో, ఆ పదాలకు అర్థమేమిటో అర్థం కాకుండా "చిలక పలుకు" పలికే రెండో పిల్లాడికీ, వాళ్ళ ఊహాలకూ ఎంత భేదం వుంటుందో చూడండి!

ఆ మధ్య ఓసారి. తోడు ఎవ్వరూ లేక, మా ఫ్రెండ్ సీతను కబురంపాను "కాస్త దేవాలయందాకా వెళ్ళొద్దాం రమ్మ"ని. అదేదో చాలా బాధపడిపోయి. ఇక తప్పనిసరిగా బయల్దేరివచ్చింది పాపం! నడుస్తున్నంత దూరం, దారిలో "మనుష్యుల" కంటపడకుండా వుండటానికి మాయకునిలా ప్రయత్నించింది సీత! మ్యాటనీ సినిమాకుగానీ, మహిళామండలి మీటింగుకుగానీ, మరెక్కడికేనా సరే నిస్సంకోచంగా ఝమాయించి వెళ్ళే సీత, ఆ రోజు అలా ఎందుకు బాధపడిందో నాకర్థం కాలేదు అప్పట్లో! తీరా గుడిలోనుంచి బయటికి వస్తూండగా, వీధిలోని ఎవరినో చూచి, చటుక్కున నా వెనక దాక్కుంది.

అర్థం కాక "అదేమిటి?" అన్నాను.

"ఆ వెళ్ళే ఆవిడే సావిత్రి....మా మహిళా మండలి వైస్ ప్రెసిడెంట్" అంది.

"అయితే నేం?" అన్నాను.

"అబ్బో ఇంకేమైనా వుందా? రేపు మండలి మీటింగులో—నన్నిక్కడ చూచిందంటే, ఎగతాళి చేసి చంపెయ్యదూ?" అంది బెదురుతూ. ఓ విధంగా సావిత్రిగారి కంట పడనందుకు గర్విస్తూ!

నాకు తగని కోపం వచ్చింది. అంత సిగ్గుపడాల్సిన విషయమూ అది! మరెవరేనా ఎగతాళి చేస్తారేమోనని అంతగా భయపడాల్సిన పనా అది? నాగరికత జాస్తి అయిపోయే కొద్దీ ఆధ్యాత్మికంగా సమాజంలో ఎంత పతనదశ ఆరంభమైందా? అని కూడా అనిపించింది నాకు!

ఒక్క సీతే కాదు, ఇలాంటి వాళ్ళు నేడు కోకొల్లలు! మొన్నోసారి ట్రెయిన్‌లో వెడుతుండగా, ఓ యువకుడు మరొకాయనతో గర్వంగా చెబుతున్నాడు "సంధ్యా, గింధ్యా అలాటి "పిచ్చి" లేవి నాకు లేవండీ!" అంటూ ఆ విషయం చెప్పకోటానికి అతనెంతగా గర్విస్తున్నాడంటే నాకు తేళ్ళూ జెర్రులూ పాకుతున్నట్లనిపించింది. ఓ నాడు మన భారతదేశంలో ఎటు చెవి ఒగ్గినా, వేదఘోష వినిపిస్తుండేదట! భగవద్భక్తిని గురించి, ఆ మాధుర్యాన్ని గురించి పురాణాలు చాటి చెబుతుంటాయి. మన దేశంలో తయారైనంత మంది ఆధ్యాత్మిక వాదులు (బుద్ధులూ, యోగులూ మొదలైన వారు,) మరే దేశంలోనూ ఇంచుమించు లేరనే చెప్పొచ్చు! అటంతా రానురాను కాల

స్వభావాన్ని బట్టి తగ్గిపోయాయి! కాని ఆ తగ్గిపోవటంలోనూ "సింప్లిసిటీ" వా సయి పోయి ఎవరేనా దేవుడి విషయం కాని, "పూజ"ను గురించిగానీ మాట్లాడితే అది "పిచ్చి" అనేస్తున్నారు! అసలు వాళ్లు చేసే నోములూ, వ్రతాలూ చాలా వరకు తగ్గిపోయాయి. కనీసం ఇంట్లో, ప్రత్యేకం "దేవుడిగది" ("పూజామందిరం") అంటూ లేకున్నా. ఒక వైపుగా చిన్న పీఠం తయారు చేసి, దీపారాధనం కూడా చేసుకోవచ్చునని సంగతి కూడా పూర్తిగా మర్చిపోయారు ఆధునాతన యువతులు!

ఈ విషయంలో క్రైస్తవులను చూస్తుంటే నాకెంతో సంతోషం కలుగుతుంది ఈనాడూ! ఎంత చిన్న ఇల్లైనా కానీ, ఎంత ఫాషనబుల్ గా వున్నా వుండనీండి శిలువగుర్తుగాని క్రీస్తుకు సంబంధించిన ఫోటో గాని లేకుండా వుండదు సర్వసాధారణంగా! ఎంత పెద్ద ఉద్యోగస్తులైనా సరే, పిల్లా పాపలతో సహా అందరూ చర్చికి వెళ్ళి వస్తారు! ఆ వెళ్లటానికి ఎలాంటి సిగ్గూ కనబరచరు సరికదా గర్విస్తారు కూడా! "చర్చి" లేని ఊళ్ళల్లో ఓ ఇంట్లో సమావేశమై, భగవధ్యానం చేసుకుంటారు.

అదే మనలో! ఇంట్లో దీపారాధన వెలిగించటం నామోషీ! పూజ చేసుకోటం తప్పు! దేవాలయానికి వెళ్ళటం "డిగ్నిటీ"కి లోపం! అన్నిటిలోకీ పలుగురిలో ఖర్మం చాలక దేవుడి దర్శనకి అందులో పాల్గొనడం కానీ, భక్తివున్నట్లు తెలియటం కానీ చెయ్యరానిదని! "ప్రగతి"వాదుల తంతా ఇలావుంది!


ఇక అన్నిటికీ తెగించిన వాళ్లు కొందరున్నారు. అంటే పై చెప్పిన వాటన్నిటినీ పట్టించుకోకున్నా, వాళ్లు ఓ ప్రశ్న వేస్తారు చటుక్కున. "పాపాలు చేస్తే కదా భక్తి— దేవుడు కావాల్సింది! లేకుంటే మా బోటి వాళ్లకు ఎందుకు?" అంటారు. అంటే వాళ్ల ఉద్దేశ్యంలో ప్రపంచంలోని పుణ్యాత్ములలో ఆ గుణ్యాలు లేవని! కాని అలా అయినా, పాత పుణ్యాల పట్టిక తయారు చేసుక, పాపం సంఖ్య ఎక్కువైతే గబుక్కున దేవుడిని అనుకోడం లేకుంటే దేవుడి విగ్రహాన్ని చూచినా పాపం పసుందనే రూల్సు ఏదైనావుందా? భగవద్భక్తికీ పాపపుణ్యాలకూ లంకె ఏమిటి?

మరోరకం వాళ్లున్నారు. "డాంబికంగా పూజాపునస్కారాలు చేస్తేనే భక్తి లేకుంటే మాకు లేదా?" అంటారు. మంచిదే; మనస్సులో భక్తిభావం ఉండటం చాలా మంచిదే—కాని బాహ్యపద్ధతులు కొన్ని, ఉదాహరణకు ఇంట్లో దేవుడిముందు దీపారాధన చెయ్యడం వగైరాలు, ఇంటి వాతావరణాన్ని కొంత ప్రశాంతంచేసి, పిల్లలక్కూడా భక్తిభావాన్ని ఉదయింప జేస్తాయి! అయితే అలాటివాళ్లు, మరొకర్ని ఈ విషయంలో విమర్శించరు. ఇదో కొంతనయం!

ఇంకో జాతివాళ్లున్నారు. "ఉదయం లేచి ఆఫీసులూ, ఇంట్లో పనిపాటలతో సతమతమయ్యే మాకు తీరిక ఎలా వుంటుంది?" అంటారు. ఇది సుతరామూ నమ్మదగినది, ఒప్పుకోదగినది కాదు.

ఆఫీసులో పర్కూచేసే 'లేడీ టైపిస్టు'ను గురించి "పరదాగా" వ్యాఖ్యానించే టైములో నాలుగోవంతు తీరిక చేసుకున్నా భగవధ్యానం చేసుకోవచ్చు.

పక్కింటావిడ 'రాధ" గొంతును గురించి పోకడచేసే కాలంలో సగభాగం దైవసాన్నిధ్యంలో గడపవచ్చు.



ఆడవారూ - దేవుడూ ★

మ్యాటినీ షోకు వెళ్ళటానికి మేకప్ అయ్యే టైములో ఒకటీ రై మూడో వంతు ఉపయోగించవచ్చునే!

మహిళామండలి మీటింగులో, ఓ సభ్యురాలి తోడికోడలి "అసభ్య" ప్రవర్తనను గురించి ఆడిపోసుకునే కాలంలో నాలుగో వంతు అదా చెయ్యొచ్చుగదా!

ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో నావున్నాయి. భక్తిభావం అంటూ ఉండాలే కానీ తీరికే దొరకదా!

ముఖ్యంగా మరోమాట ఏమిటంటే, మగవాళ్ళల్లోకంటే, ఆడవాళ్ళకీ విషయంలో శ్రద్ధ, ఓపిక, తీరిక కూడా వుంటాయి. అలాటప్పుడు-మడి ఆచారాలూ ముఖ్యమని కాదు చెప్పేది-పనిలో పని తీరిక చేసుక ఓ దేవుడి ఫోటో ఇంట్లో ఒకవేపు అమర్చి (పీఠంలా) రోజూ దీపారాధన చేస్తే ఎంత బావుంటుంది. మొదట్లో కాస్త కొత్తగా వున్నా, అలవాటయిపోయింతర్వాత, అప్రయత్నంగా, పిల్లలూ, గృహస్థూ చేతులు జోడిస్తారు, దీపారాధన కనపడగానే, ముఖ్యంగా పసిపిల్లల లేత హృదయాలలో భగవంతుణ్ణి గురించిన తియ్యని ఊహలు చిగురిస్తాయి! మానసికంగా ఎంత ప్రశాంతిలో లభ్యమవుతుందికూడా! రిజల్టు వచ్చేనాడు "పాసయితే నాలుగు కొబ్బరికాయలు కొడతా" ననో "వారికి ప్రమోషన్ గస్తే ఎనిమిది కొబ్బరికాయలు ఇస్తా" ననో అమాంతం ఓ రోజు మొక్కుక, ఆ పిత పికాయలు పగలకొట్టే దాన్లోనూ, రోజూ అలవాటుగా, కొద్ది క్షణాలు దేవుడిని ధ్యానించేదాన్లోనూ ఎంత భేదముంటో చూడండి!

మరో చిన్న సంఘటన చెబుతాను. "ఆ వూళ్ళో" మాపక్క వాటాలో ఓ గజెటెడ్ ఆఫీసరుగారి కుటుంబం ఉంటూండేది. వాళ్ళ పిల్లలంతా పదిహేనేళ్ళలో వువాళ్ళే. సాయంత్రం ఆరుగంటలయ్యేసరికి ప్రతిరోజూ, ఆఫీసరుగారి దంపతులూ, నలుగురు పిల్లలూ, ప్రార్థనాపద్యాలు మొదలెట్టే వారు ముక్తకంఠంతో! వినగా వినగా కొన్నిరోజులయ్యేసరికి, ఏకనాదంగా వినిపించే ఆ సంకీర్తనానికి ఇవతలి వాటాల్లో పరవశ్యం చెంది పోయేదాన్ని నామటుకు నేను. "దేవుడికి రోజూ దణ్ణం పెట్టుకోవాలి బాబూ" అంటూ ఎన్నిమార్లు చెప్పినా అటకాయించే మా బాబు, సాయంత్రం వాళ్ళటు ప్రార్థన మొదలెట్టంగానే అక్కడికి వెళ్ళి కూర్చొని, వాళ్ళతోపాటు పలికేవాడు! అలవాటంటే అలా! మరి ఆ ఆఫీసరుగారూ పగలంతా ఆఫీసులో వర్క్ చేసి వస్తారు; ఆవిడా పిల్లలతో పొద్దస్తమానూ పనిలో మునిగివుంటుంది. కానీ ఏ ఒక్క రోజూ "ప్రార్థన" మాత్రం మానరు!

ఇంతకూ ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే. మనసమాజంలో ఆధ్యాత్మికంగా పతనం నానాటికీ ఎక్కువై పోయింది. అదేదో చాలా నాగరకత అన్నట్టుగా భావించి, ఇష్టం లేకున్నా, మరొకళ్ళు ఏదైనా అనుకుంటారేమో ననే భయంతో "నాస్తికవాదం" చేస్తుంటారు చాలామంది. అది ఎంత అర్థంలేనిపనో కాస్త నింపాదిగా ఆలోచిస్తే అర్థం అవుతుంది. ఉదయం లేచింది మొదలు, యంత్రాల్లా, సాంసారిక వ్యాపకాలలో పడి, బాధపడే మనం, నియమిత వేళల్లో రోజూ, భగవత్సాన్నిధ్యంలో కాస్సేపు గడిపామంటే, మనస్సెంతో తేలికపడుతుంది. అలవాటయ్యే కొద్దీ మనం పొందే ఆనందం అపారం. అంతే కాకుండా, ఇంట్లోని పిల్లలూ, పెద్దలూ కూడా, అప్రయత్నంగా, తెలీకుండానే భక్తిభావంతో నిండిపోతారు! క్రిమి కీటకాలకంటే చతుష్పాదులూ, చతుష్పాదులకంటే మానవులూ ఉన్నతమైనవారు. దానికి అలాటి ఉత్తమోత్తమమైన మానవజన్మ ప్రసాదించిన దేవుణ్ణి కాస్సేపు కృతజ్ఞతతో చింతించడం, మానవులమైన మన విధి అని గుర్తించాలి అంతలో సిగ్గుపడాల్సిన అవసరంగానీ, భయపడాల్సిన సంగతిగానీ ఏమీ లేదు.

"తనుహృద్భాషల, సఖ్యమున్, శ్రవణమున్, దాసత్వమున్, వందనార్చనముల్, నాత్మలో నెఱుకయున్, సంకీర్తనల్, చింతనంబను నీ తొమ్మిది భక్తిమార్గముల..." అంటూ "ఛాయిస్" ఇచ్చి మరీ చెప్పాడు ప్రహ్లాదుడు "భగవంతుణ్ణి సేవించండి" అంటూ భాగవతంలో!

చివరి రెండైనా చెయ్యటానికూడా మనకు బద్ధకమైతే ఎలా చెప్పండి? ఈ వ్యాసం అందరికీ కాదు - నాస్తికంగా మాట్లాడుతూ (లేనిపోని గొప్పకోసం) మనం భారతీయులం అనే సంగతి బొత్తిగా మర్చిపోయినవాళ్ళకోసమండీ!

ఇంతకూ చెప్పొచ్చేదేమిటంటే, రోజూ పొద్దునలేచి భజనచెక్కలు పట్టుక, సన్యాసుల్లా కూచోమని కాదు నా ఉద్దేశ్యం. రోజూ ఇతరత్రా లేనిపోని కాలక్షేపాల్లో, విమర్శల్లో గడిపే కాలంలో ఒక్క అరగంట-ముప్పై నిముషాలు చాలు-ప్రశాంతంగా భగవధ్యానం చేసుకోడం, దీపారాధన చెయ్యడంలాటి పనులకు వినియోగిస్తే! "ముక్తిమార్గం" అనుకునేటంతటి "దారుణ"మైన భక్తిలోకి పోకున్నా, మన మనస్సు ప్రశాంతతకోసం స్వార్థంగానే మొదలెడదాం! ఏమంటారు? ★

ప్రసూతి సమయంలో బాధ తగ్గించే ఉడుపులు

ప్రసవ సమయంలో స్త్రీలు వాడేందుకు కిందటి సంవత్సరం తయారుచేసిన ఒక పరికరాన్ని బ్రిటిష్ వైద్యశాస్త్ర నిపుణులు చాలా శ్రద్ధగా పరిశీలిస్తున్నారు.

ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఉడుపు ఇది— ఒకంటి మాదిరిగా ఉంటుంది. పైన ప్రత్యేక రసాయనం పూత ఉంటుంది. కాన్పు నెప్పులు మొదటిసారి కనిపించగానే దీనిని తగిలించుకుంటుంది మహిళ. నిద్రపోయేప్పుడు వేసుకునే గుస్సులమాదిరే యిది. సరిపోతుంది. అయితే చంకలలో మాత్రం చాలా బిగుతుగా ఉంటుంది. గాలి దూరే సందు ఉండదు. తొడుగులోపల ఒక లోహపు బోను వంటిది ఉంటుంది. శరీరానికి మిగతా తొడుగు తగలకుండా నిలబెడుతూంటుంది.

కాన్పు నెప్పులు ప్రారంభం కాగానే జీర్ణకోశం కండరాలు పనిని ఇంజెక్షన్లతో ఆపివేస్తే కాన్పు సులభంగా, త్వరగా అవుతుందని పరిశోధనలలో తేలింది. ఇంజెక్షన్ల మాదిరిగానే జీర్ణకోశం కండరాలను ఈ తొడుగుకూడా అదుపులో పెడుతుంది కాని వాటిపనిని ఆపివేయదు. లోపలి గాలిని బయటకు పంపించేస్తుంది—కొంత శూన్యప్రదేశం వంటిది ఏర్పడుతుంది. మహిళ చేతిలో ఉండే రబ్బరు వాల్వుతో ఈ గాలి తోడే పనిని అదుపులో పెడుతుంది—ఎట్లా పెట్టవలసింది ఆమె ముందే నేర్చుకోవాలి. జీర్ణకోశం కండరాలు ముడుచుకోడంవల్లనే కాన్పునొప్పులు ప్రారంభమవుతాయి. రబ్బర్ వాల్వును వెంటనే స్త్రీ మూసేస్తుంది. తొడుగులోపలి గాలి తగ్గుతుంది.

ఆ నొప్పులు తగ్గిపోగానే తిరిగి రబ్బర్ వాల్వును తెరుస్తుంది. తొడుగులోపలి గాలి మామూలుగా చేరుతుంది. ఈవిధంగా మళ్ళీ మళ్ళీ జరుగుతుంది. అయితే మరి యీ తొడుగు వాడకంవల్ల ప్రయోజనమేమిటంటే— జీర్ణకోశ కండరాలు ముడుచుకోడం తగ్గుతుంది. నొప్పులు అంత ఎక్కువగా రావు మామూలుగా వచ్చే నొప్పులలో వచ్చే వంతు నొప్పులే వస్తాయి—బాధ అంత ఎక్కువగా ఉండదు.

శిశువు బయటికి రావడానికి అనుకూలమైన గోళం ఆకారంగా జననేంద్రియం మారడానికి కాన్పు సమయంలో యత్నిస్తుంది—కాని స్త్రీ జననేంద్రియం మామూలుగా కోడిగుడ్డు ఆకారంలో ఉంటుంది—జీర్ణకోశం కండరాలు సహజంగా ఒత్తిడిచేస్తూండడం దీనికి కారణం. కనుక ఈ గోళాకారంగా మారడానికి అనవసర మేర్పడి బాధ కలుగుతుంది. కనుక శరీరంమీద గాలి ఒత్తిడిని తగ్గించితే జననేంద్రియం మారాలనుకొంటున్న రూపంలోకి మారే అవకాశం ఉంటుందన్నది ఈ తొడుగు పనిచేయడంలో సూత్రం. ఉదరకోశంమీద గాలి ఒత్తిడి ఎక్కువవుతుంది. జీర్ణకోశం ఆక్రమించుకుపోతుంది! జననేంద్రియం గోళాకారంగా మారుతుంది.

దీనిని వాడితే పుట్టే శిశువుకు హాని అని చెప్పదగిన నిదర్శనలు ఇంతవరకూ కనిపించలేదు. పైగా కాన్పు తొందరగా అవుతుంది. బాధ తక్కువ. తల్లికీ, బిడ్డకూ శ్రమ తక్కువ. కనుక పుట్టే బిడ్డ సుఖంగా ఉండే అవకాశాలే ఎక్కువ ★

పరిష్కారం

(23-వ పేజీ తరువాయి)

లక్ష్మీపతిరాజుగారు తనబలంతంతా సేకరించి మా ఇంటికి పంపారు. సైనికులు చేరుకోవడానికి ఆలస్యం అయిందిగాని లేకపోతే ఆరాత్రే నరసింహమూర్తికి అపాయం జరిగిఉండేదట.

"ఆ నికృష్టులు మమ్మల్ని విడుదలచేయగానే నరసింహమూర్తిని ఎత్తుకొని సత్రప్పు అరుగుమీద పడుకోబెట్టాము. ఒళ్ళంతా హూనం అయివున్నది. అదృష్టవశాత్తు నాడి కొట్టుకుంటున్నది. అతనిని పొలిమేర దాటించడం ఎలాగా అని మధనపడడం ప్రారంభించాము తాతయ్య, నేను. లక్ష్మణుడు ఒక మూలచేరి వణుకుతూ ఉన్నాడు. అమ్మమ్మ ఇన్ని నీళ్ళు తెచ్చి నరసింహమూర్తి నోటిలో పోసింది.

"పదినిమిషాలకు అలా కళ్ళు తెరిచాడు నరసింహమూర్తి. మరో అయిదునిమిషాలలో లేచి కూర్చున్నాడు. ఒళ్ళంతా తడిమి చూచుకొన్నాడు. ఎముకలు విరగలేదని నిర్ధారణ చేసుకొన్నాడు. మరికొంత నీరు త్రాగాడు. సేదదీరాడు. మరో పదినిమిషాలలో లేచి నిలబడ్డాడు. మా తాతయ్య, అమ్మమ్మ చెప్పినమాటలు ఏమీ వినిపించుకోలేదు. "కేవలం ఒక్క ఉపకారం చేయండి. బాణాకర్ర ఉంటే ఇప్పించండి" అని మా తాతయ్యను కోరాడు. ఈ అవమానం తుడిచివేసుకొంటే కాని కాలు కదపనన్నాడు.

"నా బాణాకర్ర—ఒక్క పిడి కర్ర—తెచ్చి ఇచ్చాను.

"అంతలో లక్ష్మీపతిరాజుగారి మనుష్యులు అక్కడికి తిరిగివచ్చారు. నరసింహమూర్తి ఇంకా అక్కడే ఉండడం, చేతిలో బాణాకర్ర ఉండడం చూచి ఉగ్రులైపోయారు.

"ఈసారి నరసింహమూర్తి వారికి జవాబులు చెప్పలేదు. బాణాకర్ర తిప్పుతూ అరుగుమీదనుంచి అగుంపులోనికి హనుమంతుడిలా దుమికినాడు. ఒక్క ఊపులో మనుష్యులను చెదరగొట్టి చుట్టూ ఖాళీ చేసుకొన్నాడు. అతను పన్నిన వ్యూహం అలాంటిది. చుట్టూ ఆగారుకొన్న ఏకకాలంలో అందుబాటులో ఉంచలేరు. చిత్రవిచిత్రమైన విన్యాసాలు లాఘవం ప్రదర్శించాడు. దెబ్బ మీదపడకుండా ఆత్మరక్షణ చేసుకొంటూ దెబ్బ దెబ్బకు ఒక్కొక్క తల బ్రద్దలుకొట్టి విరవిహారం చేశాడు. అరగంట కాకుండా యుద్ధం ముగిసిపోయింది. ఇరవై మందిఅయినా తలలు బ్రద్దలై కూలిపోయారు. తక్కిన వాళ్ళు వెనుకకు తిరిగి చూడకుండా పారిపోయారు.

"నరసింహమూర్తి విజయం సాధించాడు.

"మా తాతయ్య కానుకగా సమర్పించిన (నా) బాణాకర్ర చంకను పెట్టుకుని తైనాతీ వెంటరాగా మరో పదినిమిషాలకు అల్లా ఆ గ్రామం పొలిమేరదాటి వెళ్ళిపోయాడు.

"విచిత్రమైన పరిణామం ఏమంటే మా తాతగారి గ్రామంలో చిన్న వేట తగాయిదా ఆ వేళతో పరిష్కారమై పోయింది.

"ఒక్క దెబ్బఅయినా తినకుండా సుబ్బరాజుగారిపక్షం గెలిచింది. లక్ష్మీపతిరాజుగారిపార్టీ ఓడిపోయింది. గ్రామంమీద ఆధిపత్యం సుబ్బరాజుగారికి లభించినది.

"తరతరాల గ్రామంలో మళ్ళీ మామూలు వాతావరణం నెలకొన్నది.

"ఇంతకూ చెప్పవచ్చేదేమంటే నరసింహమూర్తి నిజంగా ధైర్యం ఉన్న మనిషి కాదు. అవమానానికి భయపడిన పిరికివాడు. వేరొకవిధంగా చెప్పాలంటే మదమూర్ఖుడు అయినా అయివుండాలంటూ ముగించాడు మా నరసింహం.

మేము కాదనికాని అవుననికాని చెప్పలేకపోయాము. ★

హరివంశము

శివశర్మ

అభిషేకపర్వం - 3

తా వాం వాస్తూన్యుశ్మసి గమధ్యై
యత్ర గావో భూరిశృంగా అయాసః
అత్రాహ తదురుగాయస్య వృష్ణః
పరమం పదమవభాతి భూరి॥

ఋషభం నా సమానానాం
సపత్నానాం విషాసహిం
హంతారం శత్రూణాం కృధి
విరాజం గోపితం గవాం॥

అగోచరము, అనిర్దేశ్యము, అత్యద్భుతము—అయిన శ్రీకృష్ణుని చమత్కార వ్యాపారం ఇంద్రుని ఆత్మను రేయి భాగాన్ని కిగును, నిద్రదాని తెచ్చిపెట్టింది. ఆ ఇంద్రుడు మదజూ త్రిమైన విజ్ఞానంబుదాన్ని పోగొట్టుకొని ప్రశాంతంగా, అవమానితుడు అయిపోయినాడు. మేఘగణాలను తరలించుకొని త్రిదివం చేరుకున్నాడే గాని, అతనికి ఏమీ తోచలేదు. ఏదో ఒక పని, మంచిదో, చెడ్డదో చేశాము; ఉదాసీనంగా ఊరకుందామా అనుకున్నాడు గాని, ఉండలేకపోయినాడు. బృహస్పతిని పిలిచి ఏమి చేయాలో అడుగుదామనుకున్నాడు గాని ముందు మేఘగణాలను బృందావనం మీదకు ఆజ్ఞాపించేటప్పుడు అక్కరలేని మంత్రము యిప్పుడెందుకని ఆ నాథుడు ప్రశ్నిస్తే ఎటూ చెప్పలేనని భయం వేసింది. ఆ అప్పుడు మైన శిల్పమాతో ఆలోచించి సంకేతం సి, లాభం ఏమిటని? ఇంద్రుడు తనలో తానే ఆలోచించుకున్నాడు. తనలో తానే మంథనం చేసుకున్నాడు. అప్పుడు అతనికి తన చేసినపని గాఢా హీనంగా తేలిపోయేది కాదని అర్థమైంది. వెంటనే ఐరావతాన్ని ఎక్కి అల్పపు వెలుపు మాకలు కొలిచిరా బయలుదేరుదామనుకున్నాడు గాని, ధైర్యం చాలలేదు. ఇప్పుడు ఏమి చేయాలి? ఈ కృష్ణుని అల్లి తే ఏమి చేసినా చెల్లగలడు. అతడు సామాన్యుడు కాడు. ఇంద్రుని మనస్సులో తాము, దేవతలము, పితామహ సహితంగా. పాలమున్నీట యోగనిద్రలో వున్న విష్ణువు నను నిమిత్తము విష్ణువును దర్శనాభిలాషా గాన తత్పరులం అయితేనెం ఎత్తవలసిందిగా ప్రార్థించడము, ప్రకృతి వ భూలోకానికి వచ్చాయి. అప్పుడు అంతా నెరిగి ఇప్పుడు ఈ పని ఎందుకు చేశానా అనుకున్నాడు



ఇంద్రుడు వసువుల కే కాదు; దేవతలకుగూడా కామధేనువులు, అవాంతర దుర్భిక్షాలు వుంటాయి. లేకపోతే ఇంద్రుడు పాడి వ్యాపారం చేత ఈ పనిని ఎందుకు చేస్తాడు? ఇంద్రునికి ఎప్పుడు తన గొప్పతనము తన వైభవము ఎమయిపోతవో నని భయమే. అందుకే అతడు శత్రువుల క్షత్రియ యాగాలను ఎప్పుడూ పూర్తికానివ్వలేడు. తపస్వి బ్రాహ్మణ జపాన్ని అతడు ఏడిపించినట్లు, ఇంకో దైవం ఏడిపించలేడు. అంతా ముందుకు వచ్చిన తర్వాత, తన్ను రక్షించవలసిందని అతడు తన పై దైవాలను ప్రార్థించినట్లు మరి ఇంకో దైవం ప్రార్థించలేడు. స్వర్గ చింతిలో ఇంద్రుడు గమించిన దైవం లేదు. అక్కడ అతనికి ఇది చేయవచ్చు, ఇది చేయరాదు అని లేదు. ఒక్కప్పుడు దితి పుత్రకాముడు తన బిడ్డలను పెట్టిన అగడాలను భరించలేక ఇంద్రహంతియయిన తపోబలంతో ఒక శిశువుని అర్పించింది. ఆ శిశువుడు ఆ దితికి ఇంద్రహంతి కాగల గర్భాన్ని ప్రసాదించాడు. ఇంద్రునికి దితి తల్లి అని వేరే లేదు. ఆమెగర్భాన్ని అతడు శకలాలుగా కోసివేశాడు. దితి సహోతలి అతణ్ణి పుత్రుడని క్షమించి వదిలి పెట్టింది. ఇప్పుడు ఇంద్రుడు తన పాపిష్ఠ చేష్టలను అన్నింటిని గూర్చి ఆలోచించుకున్నాడు. ఇప్పుడు తాను చేసిన చెడుగు దితి సంతానాన్ని గూర్చిగాని, బ్రాహ్మణ ఋషులను గూర్చిగాని, క్షత్రియ యాజిని గూర్చిగాని చేసింది కాదు. ఎవరు దేవతలకు దేవుడో వానికే హాని చేసింది. ఇంద్రునికి భయమై పోయింది.

ఇంద్రుడు బృహస్పతిని పిలిపించాడు. ఆయన రాగా "స్వామీ! ఈ తప్పు చేశాను. తప్పించుకొనడం ఎటా?" అని అభి ప్రాయం చేశాడు. బృహస్పతి "నా ఏమి తెలుసు. ముందు మాతో ఆలోచించావా యేమి? ఇప్పుడు ఆలోచన చెప్పడానికి! మాతో ఆలోచించేవుంటే ఈ పని జరగనిచ్చేవారమే కాదు" అన్నాడు.

"స్వామి! అయినదేదో అయింది. ఇప్పుడు ఏమి చేయమంటారు?" అని ఇంద్రుడు వాపోయినాడు.

బృహస్పతి ఇట్లా అన్నాడు: "ఇంద్రుడా! నీవు చేయరాని పని చేశావు. భగవంతునికి కోపం వచ్చేపని చేశావు అయినా ఆయన ఆశ్రితవత్సలుడు. పోయి క్షమాభిక్ష వేడుకో."

"ఆపని చేయగలిగేదెట్లాగా?" అన్నాడు ఇంద్రుడు.

"తప్పదు" అంటూ సాక్షాత్ స్వయంభువు నాల్గు వేదాలు నాల్గుముఖాలలో గలవాడు, విష్ణువు బొడ్డుతమ్మినుండి ఉద్భవం చెందినవాడు, ప్రజాపతులకు తండ్రి, దేవతల కపసుఖాలకు జనిస్థానమైనవాడు, హిరణ్యగర్భుడు, అక్కడ ఆవిర్భావం చెందాడు. "ఇంద్రుడా! ఇదిగూడా ఒక మేలుకే వచ్చింది. నేను గోలోకం నుంచి వస్తున్నాను. శ్రీకృష్ణదేవుని అద్భుతకర్మ గోలోకవాసులందరి అత్యంతము ఆనందసంధాయకం అయింది. అత్యంత సంతోషించి గోమాత సురభి గోవర్ధనగిరిని ఎత్తి రక్షించడం గోవుల మనస్సుకు వచ్చింది. నీవు వెంటనే బృందావనానికి పోయి వాసుదేవునికి గోవిందాభిషేకం జరిపించవలసివుంది. త్వరపడు. భగవంతుడు నిన్ను క్షమించగలడు" అని ఆజ్ఞాపించి శతానందుడు అంతర్హితుడై పోయినాడు.

ఇంద్రునికి అప్పుడు ఎక్కడలేని ధైర్యం వచ్చింది. బృహస్పతిని గాంచి "స్వామి! నన్ను దీవించి పంపించండి" అంటూ ఇంద్రుడు ప్రార్థించినాడు. 'ఇంద్రా! సుఖంగా వెళ్ళిరా' అంటూ బృహస్పతి త్రిదివస్పతిని దీవించాడు.

ఇంద్రుడు ఐరావతాన్ని అధిరోహించాడు. పులోమజ తోడ్తో వస్తున్నాడు. అతడు వేయి కన్నులవాడు. తన లక్షణాలుగా చెప్పారయు, అన్ని లక్షణములు విలసిల్లగా పురందరుడు ఇలాతలానికి దిగుతూ, శ్రీకృష్ణుని సందర్శనవ్యగ్రుడై బయలుదేరాడు. అల్పవు కల్పమూర్తులు కూడా అతణ్ణి సేవించుకుంటూ వెంట బయలుదేరారు. వారు అంతరిక్షమార్గంలో కదిలి వస్తూ వుంటే, ముప్పదిమూడుకోట్ల శరత్తులు అకాల నీహారవ్యాపకాలై వస్తున్నట్లు వుంది. గోవర్ధనగిర్యధిత్యకపై ఆసీనుడైవున్న గోపాలదేవునికి ఇదియేమీ పట్టలేదు. కాని బృందావనవాసులు అనుకున్నారు: ఇంతవరకు ఈ వర్షం ఏమిటి? ఇంతలో ఇంతటి శరత్తు ఏమిటి? ఇన్ని శరన్మేఘాలు మాలికలు కట్టి రావడం వారు ఎప్పుడు చూడలేదు. అవి అన్నీ ఆకారాలు దాల్చి నిరాకారములై ద్యావాపృథివ్యంతరం పటాపంచలంగా రావడం ఎప్పుడూ చూడలేదు. కాని, ఏదో అద్భుతంగా వుంది. ఆ మేఘాలు విచిత్రవర్ణాల మర్యాదంగా బృందావనంమీద వ్రాలుతున్నాయి. వైనతేయుడైన మహాపతంగుడు, గరుడు, ఆకాశంమీద ఎగురుతూ రెక్కలు విదిర్చగా, విదిర్చుకున్న రెక్కలను ముక్కుతో సర్దుకోవగా, కొన్ని ఈకలు జారి క్రిందపడుతున్నట్లుగా, శ్వేతమేఘావతరణం చూపరకు నయనసంప్రీతికారి అవుతున్నది. గోవర్ధనగిరిని దేవతలు కల్పతరువాటీ పారిజాత పుష్పపటలముచేత పూజిస్తున్నట్లు, గోలోకవాసిన్యములయిన గోవులు పృథుక్షీరధారాసేచనంచేత గోవర్ధనగిరిదైవతాన్ని అభిషేకిస్తున్నట్లు, ఆ శ్వేతమేఘావతరణం గిర్యధిత్యకస్థల గోపాలకప్రేక్షక లోకానికి గోచరించింది. గిరితటంమీద శ్రీకృష్ణుడు ఆసీనుడై శ్యామలవర్ణకమైన నవాషాఢ ప్రథమ మేఘాన్ని బోలి అందంతో ఒప్పారుతున్నాడు. తెల్లని మేఘాకృతులు తన్ను పరివేష్టించగా, నీలనీరదశుభాంగుడైన కృష్ణుడు ఆకాశం అనే అంగన తన పలితకేశాలు జారుముడిగా తురుముకున్న పారిజాత పల్లవరుచిరనూత్నరీతి ప్రకాశిస్తున్నాడు. ఆ దివ్యుణ్ణి దర్శించడానికి ఇంద్రునికి వేయికళ్ళు చాలలేదు. విరోచనుణ్ణి దృక్కులే పంకజముల భంగి. పురుహూతుని వేలాంబుజములు కోచి పుష్పితాలైనాయి. అక్లిష్టకర్మ్యుడైన గోపాలదేవుణ్ణి, గోవర్ధనశిలాతలోపవిష్టుణ్ణి, దిక్పతీ, అవ్యయుడు అయిన బాలుణ్ణి మహిష్ఠమైన తేజస్సుతో ఒప్పేవాణ్ణి, గోపవేషధరుణ్ణి, విష్ణువును, ఆ ఇంద్రుడు తన వేయికళ్ళు విచ్చి దర్శనం చేసుకున్నాడు. తన అనిమిషత్వం అప్పుడు కృతార్థం అయింది అనుకున్నాడు. అన్ని నేత్రాలు తనకు వున్నందుకు, వెలుగవలసిన ఫలం ఇప్పుడు కల్గింది అనుకున్నాడు. అంబుజదళ శ్యామసుందరుడు, త్రివిక్రమావతారుడు అయిన కృష్ణుని కాంతి ఇంద్రుణ్ణి తిరస్కరిస్తున్నట్లు వుంది. ఆ తేజంముందు తన తేజం, సూర్యుని ముందు చిరుదీపాలను బోలి హీనపడగా, త్రిదశేశ్వరుడు క్రీడాధరంచేత అవనత శిరస్కుడు, అవధీరిత స్వయంవిభవాభిరాముడు అయినాడు. ఈ అద్భుతం ఏమిటో చూద్దామని, అహస్సాంసూత్రకుడు సూర్యుడు, తన సహస్రకిరణాలను విచ్చి తెప్పు రేసుకున్నట్లు కన్పింపగా, ఉరగభోజనుడైన గరుడుడు తన రెక్కలను విచ్చి అంతర్గతుడై, తన్ను కానంగరానికి తనువుదాచి, భక్తితో గోవర్ధనగిరిపై వీరాసనం మాత్రమే కాయనిచ్చాడు. ఇంద్రుడు ఐరావతాన్ని దిగి, అన్యులు దేవతలను దూరంగా వుండగా నియమించి, తాను ఒక్కడు గోపాలదేవుణ్ణి సమీపించాడు. శతమన్యుని సర్వాంగాలు వినీతవిగ్రహము వికాసన్స్ఫీతములైనాయి. ముందువున్నవాడు సామాన్యుడు కాదు. అతడు లక్ష్మీభద్యుడు. అనాద్యనంతవిభవుడు. ఈశానుడు. అనన్యగుణతుడు. అక్షీణ సురారిదర్పకుడు. అజిత వ్యాపారవిఖ్యాతుడు. అచ్యుతుడు. అద్వయుడు. ఇటువంటి బుద్ధి ఇంద్రుని సర్వశరీరంలో ప్రసరించింది. ఆ ఇంద్రుడు అప్పుడు ఉపేంద్రునికి వినమ్రుడై ఆత్మశిరమును వంచి వినీతమర్యాదంగా ప్రణామం



మహోదయాన్ని భగవంతుడు నివారించినాడు. నీవు రక్షింపబడినావు. ఇప్పుడు భగవంతుడు గోలోకాన్ని రక్షించిన కారణంచేత గోవిందుడై, సర్వగోలోకాధిపత్యానికి, అధినేతృత్వపదవికి. తగినవాడైనాడు. ఆయనకు ఇప్పుడు గోవిందాభిషేకం జరగవలసివుంది. ఆపని నీవు చేయవలసివుంది. ఇదిగో పయస్సులు. మందాకినీజలాలతో మేళవించి, నీవు ఈ అభిషేక కార్యాన్ని నిర్వహించు” అని ఆజ్ఞాపించారు. అంతేగాక, ఈమాటలు తమవిగా, నీతో విన్నవించవలసిందని కోరారు. ఆమాటలు విన్నవిస్తున్నాను: “పెరుగుట, దున్నుట, పెరుగుట, లోనుగాగల నానావిధ కర్మలకు ఆశ్రయులైనవారిని అఖిలంబునందును పనిచి, లౌకిక సంభరణాన్ని మేము కావిస్తూవున్నందువల్ల, కమలాసనాదులు మమ్మల్ని పొగడటం జరుగుతున్నది. మాకు ఎడరుపుట్టిన సందర్భంలో నీవు చక్కబెట్టినావు. మాకు ప్రాణదుడవై, గురుడవైనావు. ఈ తుచ్ఛ ఉపచారములతో లాభం ఏమిటి? నిన్ను మా కులస్వామిగా అంగీకరిస్తున్నాము, బ్రహ్మతో సంప్రదించి, మా కులస్వామిగా నిన్ను అభిషిక్తుణ్ణి చేయడానికి తీర్మానించుకున్నాము. ఇందుకు నీవు ఇక ఏమాట చెప్పవద్దు. మా ఇష్టాన్ని అంగీకరించు. మేము కావాలి అనుకుంటే, నీవు గోవిందపద పట్టాభిషిక్తుడవు కాక తప్పదు.”

ఇంద్రుని చేత గోలోకవాసులు పుత్తెంచిన వర్తమానాన్ని విని గోపాలదేవుడు ఏమీ అనలేదు. ఆ మౌనాన్నే ఇంద్రుడు అంగీకారంగా గ్రహించి ఇట్లా అన్నాడు: “భగవన్! నీవు అఖిల దేవలోకాలకు ఇంద్రుడివి. ఇప్పుడు గోవులకు కూడా ఇంద్రుడవు కా. ఆ గోవులను నువ్వు ఏలినట్లు ఎవ్వరు ఏలుతారు! వారిని ఇప్పుడు ఇట్లా ఏలుతున్నావు గనుకనే, నీవు గోవింద నామవాచ్యుడవై ఒప్పగలుగుతున్నావు. ఇదిగో గోవులు ఇచ్చిన పయస్సులతో కూడిన మందాకిని జలాలు. నేను నా చేతులతో నిన్ను అభిషేకిస్తాను. భగవన్! అహం కిలేంద్రో దేవానాం, త్వం గవాం ఇంద్రతాం గతః; గోవింద ఇతి ఇతిలోకాస్త్వాం స్తోష్యంతి భువిశాశ్వతం.”

అప్పుడు ఇంద్రుడు ఇంకో పనికి కూడా తలపెట్టి శ్రీకృష్ణదేవునితో ఇట్లా అన్నాడు: కృష్ణా! గోపాలదేవా! ఇప్పుడు నీవు గోవులకు ఇంద్రుడవు, ఈశ్వరుడవు అవుతున్నావు. అందువల్ల నిన్ను దేవతలంతా ఉపేంద్రశబ్దంచేత అభినుతిస్తూ వుంటారు. ఆషాఢం మొదలు నాల్గు మాసాలు ఇంతదాకా ఇంద్రుడనైన నాకు ప్రీతికాలంగా నిల్చివున్నాయి. అందులో అర్ధాన్ని నీకు సమర్పించుకుంటున్నాను. మొదటి రెండు నెలలు సర్వలోకవాసులు, దేశాలవారు, నాకుపూజలు చేసి కట్టడి చేస్తున్నారు. మిగిలిన రెండు నెలలు నీకు పూజలు జరుగగలందులకు ఏర్పాటు చేస్తున్నాను. ఇంతకుపూర్వం కూడా ఇంద్రావరజుడవైన నిన్ను అంతా ఉపేంద్రుడంటూనే వున్నారు. అందుకు ఇప్పుడు సార్థకమైన నిర్వచనాన్ని కుదురుస్తున్నాను. నీ పూజలకు అయిన రెండు మాసాలు రాగానే, అంబుప్రభవమైన మదాన్ని మేఘాలు త్యజిస్తాయి. అవి అల్పోదకములు, గతమదములు, శాంతిమంతములు అవతరిస్తాయి. త్రిశంకునితో అగస్త్యుడు ఎప్పుడు దక్షిణదిక్కున ఉదయిస్తాడో, ఎప్పుడు అహస్కరుడు దక్షిణాన్ని తన తేజస్సుతో పునీతం చేయగలడో, అప్పుడు నీ పూజలు ప్రారంభం కాగలవు. అది శరత్తుకు మొదలు. అప్పుడు మేఘాలు మానకాముకులు అవుతాయి. చాతకములకు నీరు కరువౌతుంది. నదులు సన్నగిల్లి నడవలకు సంతారయోగ్యాలుగా నవుతాయి. తీరములు హంససారస సంచరణరమ్యమవుతాయి. మదించిన క్రౌంచనినాదములతో, ప్రమత్త వృషభ వ్యాతిగర్జితములతో, ప్రవృద్ధములు, కుండోధ్నులు, అయిన గోవులతో, ఆ శరత్తు అందరికీ సంతోషదాయకం అయిన ఋతువు అవుతుంది. మేఘాలు జలాలను వదిలి, తెల్లని వలితములను పోలి ఆకాశంలో సంచరిస్తాయి. శస్త్రసంకాశాలైన ఆకాశాలు హంసలకు గమికర్మక్షమములవుతాయి. సరస్సులలో పద్మాలు, తటాకాలలో కల్వలు, వికసిస్తాయి. కృష్ణకేదార సంస్థలు కలమావనతాగ్రాలై, నదులు మధ్యస్థ సలిలారంభాలై మీనులు, మునసస్య సమగ్రములై, వర్ష సంక్షయం కల్గగా సర్వరాష్ట్రాలు రమ్యాలై, మార్గాలు శోభిల్లి, తృణకాష్ఠజలఫలసహిత సమృద్ధికల్గి, సర్వరసాలను పిండి పంటలతో యజ్ఞములకు యోగ్యాలయి పరిఢవిల్లుతాయి. శరత్తు ఇట్లా ప్రవర్తిల్లుతూవుండగా నీవు మేల్కొంటావు. అప్పుడు ప్రజలు నీకు నాకు ఉత్సవాలు చేస్తారు. ధ్వజాలను లేపుతారు. మహీతలంలో అంతటా నీ నా పూజలు మహితంగా సాగుతాయి. ఈ పూజలు చేసి జనులు అనయోగము లేనివాళ్లై సుఖిస్తారు.”

ఇట్లా విన్నవించుకుని, ఇంద్రుడు, సురనదీజలాలలో, గోవులు వంపిన పయస్సులతో గోపాలదేవుణ్ణి అభిషేకించాడు. యోగవిత్తు అయిన గోత్రభిత్తు గోత్రోద్ధరణ కార్యనిర్వాహకుడైన గోవింద దేవుణ్ణి సంస్తుతించాడు. ఈ అభిషేకకర్మ జరగగా, గోవులు

(62-వ పేజీ చూడుడు)

పుగా తప్పించుకుని పని సాధించుకోవాలి.

తిన్న ఉప్పుకి చేటు తీసుకొచ్చే చీడపురుగులు-తిన్న యింటి వాసాలు లెక్కపెట్టే మలపలు - ఎక్కడున్నా సరే దులిపి పారేయాలి. నువ్వు మరి నాకు ఆసరా రావాలి." అన్నాడు.

రాబిన్ బిగ్గరగా ఆ చోటంతా నవ్వేశాడు.

'ఏమిటీ గలభాకి అర్థం'అన్నాడు జాన్.

మళ్లీ నవ్వాడు గలభా రాబిన్.

"అవిధేయత - అవిధేయత" అని 'ఆపు' అని అరిచాడు జాన్.

రాబిన్ వంగి దణ్ణం పెట్టాడు.

మానం. సేనా బడాచోర్ అంటుంది దేశమంతా. వాళ్ళని దొరలంటుంది. దొరని దొంగ పట్టుకోవాలా? దొంగని దొర పట్టుకోవాలా? ఇదెక్కడి విడ్డూరం? దొరల్ని దొంగలంటారు ప్రభువులు!" అన్నాడు రాబిన్.


"హార్ని అసాధ్యంగూలా. ఇదా నీ సందేహం?" అన్నాడు జాన్.

"దేహం ఉన్నతరవాత సందేహం తప్పదుకదండీ" అని ముసిముసి నవ్వులు కురిశాడు రాబిన్.

"నర్సరేగాన్ని చమత్కారివే. చమక్ గా మాట్లాడతావ్. ఫరవా

కార్యం చెయ్యమంటారనుకున్నా-నే నిన్నాళ్ళూ చేస్తున్నపనే మీరూ చేయ్యకుంటున్నారు. 'మనకుండా నే నేను చేసేస్తున్నాగా? చూడండి. ప్రభూ! ఈ రాబిన్ హుడ్ షెర్ వుడ్ లో బందీ కావడానికి కారణం యిదే. దొరల్ని కొట్టాననే కసికొద్దీ నన్ను దొంగ అన్నారు, దొంగమాటలకు బెంగ దేనికనుకుని మరీ నేను జీవిస్తున్నాను.

మరేం భయపడకండి ప్రభువులు నేను దేశంలో ఉన్న పడుచు వాళ్ళందర్నీ పీకల్ని చేస్తాను. ఆపనేదో వాళ్లే చూస్తారు. ఉన్న సైన్యం



'ఇది గలభా కాదు.అవిధేయతా కాదు. నవ్వు, ఉత్తనవ్వు.ఆగ్రహించకండి ప్రభువులు' అన్నాడు.

"ఆ సంగతి నాకు తెలుసు. అయితే ఏమిటా అలుసు"అన్నాడు జాన్.

"అలుసు కాదు మనస్సులో చిన్నవలుసు' అన్నాడు రాబిన్.

"అంటే..." అన్నాడు జాన్.

"ఏంటే తమకే తెలుస్తుంది. వినకుండా అలా ఆగ్రహిస్తే ఎలా" అన్నాడు రాబిన్.

"చూడండి, నాదో చిన్న అను

లేదు. అయితేవినూ. దొరలు దొంగలెప్పుడవుతారో దొంగలు దొరలప్పుడే అవుతారు. అసలింతకీ ఈ దెబ్బతో దొంగవరో దొరవరో తేలిపోవాలి. దొరలపేర దొంగతనం చేసే మలపల్ని దులిపేయాలి" అన్నాడు జాన్ పట్టుదలగా పళ్లు ఫట్ మనిపించి.

మళ్ళీ పాళ్ళుమని నవ్వాడు రాబిన్.

"హుఁ! ఏమిటా పులకరం" అన్నాగా. "హదికాదు......తీరా మీరు చెప్పేదిదా? ఏదో పెద్ద ఘన

చాలదు. పడుచు వాళ్ళందర్నీ సైన్యంలో చేరమని ఆజ్ఞాపించండి. ఖజానా ఖాళీ అయినా మజాకా చూపించవచ్చు." అన్నాడు రాబిన్ వేడిగా.

జాన్ రాజు రాబిన్ ని సైనికసలహాదారుగా నియమించి గౌరవించాడు. ఆపని చేసిన ఆరువారాల్లో దండిగా మాంఛి సైన్యం తయారయింది.

చాలా మాంచిపని చేశానే అని తనను తాను చాలా గౌరవించుకున్నాడు జాన్.

[సశేషం]

ప్రతిమ

(15-వ పేజీ తరువాయి)

అని తమ్మునికి హితోపదేశము చేసినాడు.

భరతుని అప్పుడే పంపవేయుటే మని ఆర్యపుత్రి వారింపబోయినది. ఆర్యపుత్రుడామెను వారించినాడు. 'అతి స్నేహాము వలన్నాడు."

మహారాజులుంగారిని పూర్వము కని పెట్టి యున్నటే చిరంజీవిని చూచుకొమ్మని సుమంత్రునికి చెప్పినాడు. సీతారామలక్ష్మణులు భరత సుమంత్రులను ఆశ్రమ ద్వారమువరకు సాగినవి - ఆనందబాష్ప నేత్రులై వీడుకొలిపినారు.

పంచమ

సీతారాముల అరణ్యవాసము ఆనందధామమై, అమరగానమై, అమృతపానమై, ఆప్యాయమై హాయిగా సాగిపోతున్నది. సంయమి ప్రకర సంభావ్యాను భావుడూ, మహానుభావుడూ అయిన శ్రీరాముడు ఆపవులన్నీ గలతుతిగుగుతడు. సీతమ్మ ఆశ్రమ పథంలోని చిన్న చెట్టుకీ పిన్న మొక్కకీ తీయనితోయాలు పోసితో బవనివిర్వ ర్తిస్తుంది, లక్ష్మణుడు అన్నగారిని అనుసరిస్తూ భ్రాతృ సేవా పరాయణుడై ప్రవర్తిల్లుతున్నాడు.

శ్రీ రామచంద్రుడు భరతుని గూర్చిన తలపులో మునిగినాడు. మహామహా రాజన్యులకే తలకు మించిన నృపమహాభారం భరతు డొక్కడే వహించవలసి వచ్చింది. ఇది ఆయన చింతా కారణము.

ఆ కలగుండు గుండెలో తొలగించుకొన డానికై ఆర్యపుత్రుడు అవస్థాపుటుంబిని అయిన జానకిని దర్శించబోయినాడు. ఆశ్రమ పథమున ఆమె కనుపించలేదు. చుట్టుపట్ల పరిక్రమించి చూసినాడు. అక్కడ అప్పుడే నీరుపోసిన చెట్టుపాదులెన్నో కన్పించినాయి. ఆ దృశ్యము రమణీయమై అపర్పశమై ప్రకృతి రామణీయకాను పురుడించేదిగా ఉన్నది. ఆ చెట్టుపాదుల నిండిన తీయనీరు తనివితీరా త్రాగిన పక్షులు చెట్టుకొమ్మలకు చేరుకుంటున్నాయి. ఆ పోసిననీరు పాదుల నిండారి పారుతున్నది. పాదులలో నీరు బిలాలలోకి దూకుతున్నకొలదీ కీటకాలు మొరకలకు చేరుకుంటున్నాయి. పాదులలో నీరు తరగిపోతున్నకొలదీ తరుశాఖల తలిరాకులు మిలమిలమని విచ్చుకుంటూ నూత్న శోభ లీనుకున్నాయి. ఈ చెట్టుపాదుల నింకి పోని నీరు చూస్తే అప్పుడే జానకి నీరుపోసి నట్లు తోస్తున్నది.

శ్రీరాముడు జానకిని వెదకినాడు. ఆమె ఆతరులతో కుటుంబంలో యాతనా

శరీరియై కనిపించినది. అగస్త్యుడు అరాంగినిచూసి జాలి నొందినాడు.

ఆత్మగతంలో జానకిని గూర్చిన మధుర చింతలలో రాముడు మునిగినాడు. "ఈ అతి పుణ్యానికే మునుపు కసిగందిపోయే మైథిలి చేయి యిప్పుడీ వారి ఘటభారం మోసినా కందటంలేదు. అనుజాంపాలతో, అడవి తోంతాలలో మగ్గపు పువ్వులలో నవ్వుతూ జానకి పరిశ్రమిస్తున్నది కదా" అనుకొన్నాడు.

"సీతా! నీ అనుష్ఠానం బాగా కొనసాగుతున్నదా" అని చేరబోయి ప్రశ్న చేసినాడు.

ఆర్యాదేవి ఆర్యపుత్రుని దరిజేరి ఆజ్ఞావశ అయినది.

నిధర్మకార్యం విఘ్నం కాకపోతే ఉపవిష్టవు కమ్మన్నాడు. ఆ నాటికి ఆపటి దినమున స్వర్గతుడైన దశరథుని అను సంవత్సర శ్రాద్ధవిధి గాని, పిండప్రదానం కోరె పితృదేవతలను యథావిధిని ఆ కార్యము నిర్వర్తించే తీరు తెలియక శ్రీరాముడు చింతించినాడు. తన చింతా విషయము మైథిలి కెరుకపరచినాడు

"ఆర్యపుత్రా, భరతుడు అయోధ్యలో యథోచితంగా శ్రాద్ధము జరుపుతాడు. ఫలోదకాలతో నీ తిలోదకాలు మనకు తగినట్లు మీరు నిర్వర్తించరాదా? ఇదీ నాయనగారికి ఇష్టమే కాదా" అన్నది జానకి!

"చూడు సీతా - దర్భలపై వట్టి చేతులతో ఫలాలు తీసుకుందడం చూచి కొనలో కోరలలో చేస్తున్నానని నాయనగారు మళ్లీ దుఃఖిస్తారు. ఇది దుఃఖ కారణమే" అన్నాడు ఆర్యపుత్రుడు.

శ్రీరామాశ్రమ పథము ప్రశాంతముగా నున్నది. ఇప్పుడీ ప్రదేశంలో పరివ్రాజక వేషుడైన రావణుడు ప్రవేశించినాడు. "జానకీ! ఇప్పుడు నేను ఈ ఆశ్రమధాముడైన రాముని మాయచేత పాయజేసి సుపవిస్వర సంస్కృతి శూన్యయైన అగ్నిని వలె జానకిని హరిస్తాను. మును ఖరాసురుని వధించి దైన్యం తెచ్చుకొన్న దుర్వ్యథుని వంచిస్తాను." అది కాని అతిథి మర్యాద నటిస్తూ

ఆశ్రమద్వారం చేరినాడు.

సీతారాము లిరువురూ అతిథిని ఆహ్వానించి సేవించినారు.

సీతారాములిరువురూ కపట సన్యాస వేషధారియైన రావణునికి పాద్యమిచ్చి సుఖాసీనుని జేసి సేవించినారు. రావణాసురుడు మాయాప్రకాశిత పర్యాకులుడయి తనలో తాను కీడు మూడునేమోయని భయమొందినాడు. రాముడు తిన్నాన పెట్టునేమోయని కొంత బెదరుపోయినాడు. వారి సపర్యల కాతడు అంగీకరింపలేదు. మాటచేత నున్నాన చేతనే అతిథి సత్కారము జరిగినన్నాడు.

"ఆర్యా! నేను బ్రాహ్మణుడను, కాశ్యప గోత్రుడను. వేదములు, ధర్మ, యోగ, అర్థశాస్త్ర నిష్ణాతుడను. న్యాయశాస్త్రము, ప్రాచేతస శ్రాద్ధకల్పమూ కూడా అధ్యయనము చేసినాను" అన్నాడు రావణుడు

రాముడు ఒకసారి శ్రాద్ధకల్పముపై ఆసక్తి చూపించినాడు. సర్వశాస్త్రములు విడచి శ్రాద్ధకల్పముపై ఆసక్తి చూపుట యేమిటయ్యా" అన్నాడు రావణుడు.

దశరథుని కోసం చేసిన శ్రాద్ధ విషయము శ్రీరాముడు రావణుని కెరుకపరచినాడు. పితృగణము తృప్తికరముగా తానెట్లు నిర్వర్తింపవలెనో వినగోరినాడు.

"తృణములందు దర్భలు, ఓషధులలో నూగులు, శాకములలో గుండ్రని సెనగలు, విహంగజాతిలో వడ్రంగి పిట్ట, మృగములలో ఖడ్గమృగము, గోవు విహితములే" అని కపటస్వామి వక్కాణించినాడు. ప్రభావ సంపాద్యమయినది వేరొకటి కలదన్నాడు.

ఇందుకు రాముడు రావణుని వేడుకొన్నాడు. "స్వామీ ప్రభావ సాధ్యమైన అదేదో సాధింతును. అదే నా నిశ్చయము" 'తపస్సు, ధనువూ నాకు రెండు నాలుగు. ఒకటి చాలకపోయినా రెండవది అండగా ఉండగలదు" అన్నాడు.

"అయ్యా, మంచిదే. కాని అది హిమాలయ" కటకకుటదివారి– హిమవత్పర్వత సానువులు. పరమశివుని మూరముండి మలకలై దిగివచ్చు దివ్యగంగోదకములను త్రాగి, వాయుజవములైన కాంచన పార్శ్వ మృగములు, వైడూర్యశ్యామపృష్ఠములై ఉంటాయి. వైఖానస వాలఖిల్య నైమిశీయాది సంయమీంద్రులు యోగ సంకల్ప మాత్రమున ఆ మృగాలు ఆపన్నమై, ఆపన్నమై శ్రాద్ధకర్మను నిరాటంకముగా కొనసాగుతూ ఉంటాయి.

అయ్యా! రామచంద్రా! స్వర్గతులైన వారు ఈ మృగములతో పెట్టిన శ్రాద్ధము గొన్నవారై నిర్జరులై పోతారు. ఉజ్జ్వల గాత్రులై నిలింపులతో విమానములలో వ్యోమవిహారులై పోయి వసుభవిస్తారు. తాపత్రయాది చింతలు చిక్క విక వారు పడరు. అముత్ర సౌఖ్యభాజనులై ఆనందిస్తారు." అన్నాడు కపటవేషియైన లంకేశ్వరుడు.

శ్రీరాముడు పొంగిపోయినాడు. కాంచన పార్శ్వ మృగం ఎక్కడవున్నా సాధించాలని నిశ్చయించినాడు. "మైథిలీ! నీవు కన్నబిడ్డలవలె సాకిన లేటిలేబిల్లలను గుడిసారిగా ముద్దుగొని కావు తీసుకొని నీరుపోసి పెంచుతూన్న చెట్లకూ ప్రాపుగా కాపుగా కనిపెట్టివున్న వింధ్యాటవికి, చెలికత్తెలవలె చెలిమి చేసిన పూదీగలకూ వెళ్లి వస్తామని చెప్పరావాలిసుమా — ఇక యీ కాంచనపార్శ్వమృగాన్ని సాధించి శ్రాద్ధకర్మ జరపాలి. ఆలస్యం తగదు. హిమాలయవనాంతాలలోనికి తరలివెళుతున్నామని ఈ ప్రకృతి కాంతకు చెప్పి అనుజ్ఞ తీసుకో— వెళ్ళు" అన్నాడు.

ఆర్యపుత్రుని సంభ్రమానందములకు రావణుడు అచ్చెరువందినాడు. "ఆర్యా! అంత సంభ్రమం, తొందర పనికిరాదు అది మానవులకు సాధ్యమయేది కాదు సుమా" అని హెచ్చరించినాడు.

కాని శ్రాద్ధకర్మానుష్ఠాన నిష్ఠాగరిష్ఠమానసుడైన రఘుకులపతి దీక్ష విరమించలేదు. మిన్ను మన్ను ఏకమయినా దానిని సాధింపక తీరదన్నాడు కౌసల్యాతనయుడు.

మాయానాటక సూత్రధారియు, ప్రముఖపాత్రధారియు నైన రావణుని ఆదేశమున అప్పుడొక మాయా కాంచన పార్శ్వ మృగము పరువెత్తి వచ్చినది. ఒక్కసారి సీతారాములు ఆశ్చర్యచకితులైనారు. రావణుడును అట్టి భావమునే నటించినాడు. "ఆర్యా! నీ వెక్కడనే ఉన్నా హిమరాజు నిన్ను ఆరాధిస్తున్నాడు. అల్లదే కాంచన పార్శ్వమృగం!" అన్నాడు. రాముడు సమున్దానంగుడైనాడు. మైథిలీ! లక్ష్మణునికి వెంటనే ఈ మాట తెలిపి మృగాన్ని వేటాడిగొని రమ్మని చెప్పుమన్నాడు. త్రిసంధ్యాత్రముండి తిరోహితుడయిన ముని కులపతిని ఎదుకేగి తీసుకువచ్చేందుకు సౌమిత్రి ఆర్యుని నిదేశమున వెడలినాడు. ఆ సంగతి సీత రామునికి జ్ఞాపకము జేసినది.

సీతను కపటస్వామి సేవకు నియోగించి ఆర్యపుత్రుడే యిప్పుడు మృగయాతుడై తరలినాడు.

సీతకు యిప్పుడు గుబులు గుబులుగా ఉన్నది.

సీత అవ్యక్తమైన భయాందోళనలకు లోనయినది.

సీతకు ఆ ఒంటరితనం దీర్ఘంగా భారంగా ఉన్నది.

(సశేషం)

రాశిఫలాలు

★ దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి ★

18-5-60 బుధవారం మొదలు
24-5-60 మంగళవారం వరకు.

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం మీరు అనేక సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుంది. ధనసంబంధమైన చిక్కులు, కుటుంబంలో అభిప్రాయభేదాలు వీటివల్ల మనశ్శాంతి తగ్గుతుంది. ఆహార విహారాలలో జాగ్రత్తగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవండి. బయటివారి మొహమాటంకోసం కార్యభారం పైన వేసుకోవలసిన సమయం కొంత. వృత్తి వ్యాపారాలలో పోటీ ఉంటుంది. కాని ముఖంమీద లోగడ ఇతరులకు చెప్పిన మాటను నిలబెట్టుకోవాలనుకుంటారు. సన్నిహిత మిత్రులతో ఎడబాటు కలిగే అవకాశాలున్నవి. వారం రెండవభాగంలో ధనలాభం పొందగలుగుతారు. వ్యవహారాలలో అనుకూలత 20, 21 తేదీలలో ఇష్టులతో స్నేహం, అకస్మాత్తుగా దేవదర్శనాలు.

*　　*　　*

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

ముందు ఎంత ఆలోచించుకున్నా పనులలో మరచిపోతూ ఉండటంవల్ల తలపెట్టిన పనులు అసంపూర్తిగా నిలిచిపోయే అవకాశాలున్నవి మనస్సును కలవరపెట్టే వార్తలను వింటారు. ప్రస్తుతం మీ శ్రమకు తగిన ఆదాయం లభిస్తుంది. కొందరు మిత్రులను ఆశ్రయించినట్లు నటిస్తూ మీ వద్దనుంచి వార్తలను సేకరించటానికి ప్రయత్నిస్తారు. జాగ్రత్తగా ఉండటం అవసరం. ప్రయాణాలు చేయవలసివస్తుంది. జాగ్రత్త లేకపోతే విలువగల వస్తువులు గానీ ముఖ్యమైన కాగితాలుగాని పోగొట్టుకుంటారు. వృత్తికి సంబంధించిన పనులలో ఫలితం తక్కువ, అలసటం మాత్రం పెరుగుతుంది. 18, 19 లలో అపవాదులు, వ్యవహారాలలో శ్రమ.

*　　*　　*

మిథునం:

(మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ప్రతి పనీ ఓర్పుతో సాధించుకోవలసిన సమయం, గౌరవ ప్రతిష్ఠలు బాగుంటవి. వృత్తి ఉద్యోగాలలో మీ కోరికలు నిదానంగా ఫలిస్తవి. శుభకార్య ప్రయత్నాలు సాగుతవి. ఆదాయం పెద్దగా పెరగదు. కొన్ని తలపెట్టిన పనులు సక్రమంగా నెరవేరగల అవకాశాలున్నవి. శ్రమ మాత్రం అధికంగానే ఉంటుంది. బంధువుల కలహాలలో మీరు కలుగజేసుకుని సర్దుబాటు చేయవలసివస్తుంది. నిష్ఠూరాలు మాత్రం తప్పవు. ఉష్ణప్రకోపంవల్ల అనారోగ్యం చేయగల అవకాశాలున్నవి. ధర్మకార్యాలు తలపెడతారు. కాని, ఆటంకాలు వస్తవి 22, 23 లలో ధనప్రాప్తి, సంఘంలో గౌరవం, ఇతరుల కార్యభారం అధికం.

*　　*　　*

కర్కాటకం

(పునర్వసు 4 వ పా, పుష్యమి, ఆశ్లేష)

ప్రస్తుతం దైవబలం బాగున్నది మీరు చెప్పినదానిని పదిమంది అనుసరిస్తారు. కుటుంబంలో శాంతి, సౌఖ్యము లభిస్తవి, శ్రమపడవలసివస్తుంది. కాని, సంతృప్తికరమైన ఫలితం పొందగలుగుతారు. ఆడంబరమైన ఖర్చులు పెరుగుతవి. కోర్టు కచేరీలలో అనుకూల వాతావరణం కనుపిస్తుంది. మిత్రులను సాహసకార్యాలకు ప్రోత్సహించేవారిని మాత్రం అనుసరించవద్దు వారాంతంలో మీమీద అపవాదులు లేవదీసి మీ ఆదాయానికి, పేరు ప్రతిష్ఠలకు భంగం కలిగించే ప్రయత్నాలు జరుగుతవి కాని, వాటిని గురించి అంతగా పట్టించుకోవలసిన అవసరం ఉండదు స్థిరాస్తులు కొనే ప్రయత్నాలు ఫలిస్తవి 19,20 లలో శుభసూచనలు, ఆందోళన.

> **గ్రహస్థితి**
>
> మేష వృషభాలలో శుక్రుడు, వృషభంలో సూర్య బుధులు, సింహంలో రాహువు, ధనుస్సులో గురు శనులు, కుంభంలో కేతువు, మీనంలో అంగారకుడు. కుంభ మీన మేషాలలో చంద్రుడు.

*　　*　　*

సింహం:

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

మీరు ఎవరికి ఉపకారం చేస్తారో వారి వల్లనే చిక్కులను ఎదుర్కోవలసివస్తుంది. పెద్దల అనుగ్రహంతో అన్ని పనులు సానుకూలం అవుతవి అధికారుల ప్రాపకం లభిస్తుంది. తలపెట్టిన కార్యకలాపాలు జయప్రదంగా జరుగుతవి. ఖర్చులు పెరిగినా ఆదాయం కూడా తగినంతగా ఉండటంవల్ల ఇబ్బంది కనుపించదు. శుభకార్య ప్రయత్నాలు ఒక నిర్ణయానికి వస్తవి. అకస్మాత్తుగా పడటంవల్ల గాని, అగ్ని, ఆయుధములవల్ల గాని దెబ్బతగిలే అవకాశాలున్నవి. విలాస వినోద వస్తువులు కొంటారు. కుటుంబంలో అశాంతి సూచనలు ఆరంభం కాగలవు. కాని వెంటనే తొలగిపోతవి. 22,23 లలో శుభవార్తలు, ప్రయాణసూచనలు.

*　　*　　*

కన్య:

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1.2 పా)

అనేక సందర్భాలలో మీరు శ్రమపడి ఫలితం అనుభవించబోయే సమయంలో ఆటంకాలు వస్తవి. పోటీవారిలో పేరుప్రతిష్ఠలు మాత్రం బాగుంటవి. తరచు అనారోగ్య సూచనలు కనుపిస్తూ ఉండటంవల్ల ముఖ్య కార్యకలాపాలు ముందుగా సాగకపోవచ్చు. ప్రయాణాలు వాయిదాలు పడుతుంటవి. కాని ఆటంకాలు వస్తవి. మీతో చాలా మంచితనంగా ప్రవర్తిస్తు మీకు అపకారం చేయటానికి ఎదురుచూచే మనుష్యులుంటారు. జాగ్రత్తపడటం అవసరం. ఈ సమయంలో స్వాతంత్ర్యబుద్ధితో జరుపగల మనుకున్న పనులలో విపరీతంగా ఖర్చుపెట్టవలసి రావటంవల్ల చికాకుతోస్తుంది. ప్రతి విషయంలోను నిబ్బరం అవసరం. 23, 24 తేదులలో కారణంలేని భయం. శ్రమతో కూడిన ఆదాయం. అనవసరమైన పేచీలు.

*　　*　　*

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1. 2. 3 పాదాలు)

శారీరకంగాను. మానసికంగాను శ్రమ మాత్రం అధికంగా కనుపిస్తూ ఉంటుంది. ఫలితం సంతృప్తికరంగా లభిస్తుంది అనేకమంది మీ సలహా, మీ సహాయము పొందగలుగుతారు మీ ఆరోగ్యం సంతృప్తికరంగా ఉండదు శుభకార్యముల నిమిత్తం ఖర్చులు పెరుగుతవి కుటుంబంలో శాంతి సుఖము లభిస్తవి విశేషంగా పెట్టుబడిపెట్టి చేయతగిన భారమైన కార్యక్రమాలు సంతృప్తికరంగా ఒక నిర్ణయానికి వస్తవి. విలువగల వస్తువులు కొనే సందర్భాలలో మోసం జరుగకుండా చూచుకోవండి వారాంతంలో నౌకరులు మొదలయినవారితో కలహాలురాగల అవకాశాలున్నవి. వ్యవహారరంగంలో శ్రమ

మాత్రం మిగులుతుంది. 18, 19 లలో వృత్తిలో పోటీ, సర్వకార్యాలకై మితిమీరిన ఖర్చులు, ఆందోళన.

వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ).

మీ ఆలోచనలు కార్యరూపం పొందక ముందే అనేకరకాలుగా మారుతూ ఉండటం వల్ల ఖర్చులు విపరీతంగా పెరుగుతవి. వృత్తి ఉద్యోగాలలో మీరు అనుకున్నంతగా అభివృద్ధి కనుపించదు. బంధువులవద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి. సంఘ కార్యాలు పైన వేసుకోవలసివస్తుంది. కోర్టు కచేరీలలో మీ శ్రమ వృథా కాదు. స్త్రీ సంబంధమైన ప్రయత్నాలు అనుకూలించగల సమయం. అతిశయం వల్ల బయట చెప్పుకోనటువంటి అనవసరమైన చిక్కు సమస్యలు ఆరంభం కాగల సూచన లున్నవి. వారాంతంలో కుటుంబాలోనివారికి అనారోగ్యం చేస్తుంది. వాస్తవ్య ప్రసంగాలు కలహాలకు దారితీయగలవు. 21, 22 లలో గౌరవంతో కూడిన ఖర్చులు, కార్యసిద్ధి. యోచించటంవల్ల అసౌఖ్యము.

*　*　*

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ పా. 1)

దగ్గరుండి మీ పనులను సాధించుకోగలుగుతారు. చిక్కులను తప్పించుకుంటూ మీ అంతస్తును కాపాడుకోవలసిన సమయం. వృత్తి వ్యాపారాలలో ఇతరుల సలహాలు మిమ్మల్ని అకస్మాత్తుగా లోతుకు దింపే సూచనలున్నవి. బంధుమిత్రులలో మీమాట చెలామణీ అవుతుంది. కుటుంబ విషయాలలో చాలా సంతృప్తికరమైన సమయం. శుభసంతోషాలతో నెమ్మదిగా ఉంటుంది. ముందుగా తొందరపడి చేసిన పనులవల్ల ప్రస్తుతం బాధ్యతలు పెరుగుతవి. ప్రయాణాలు సుఖంగా జరుగుతవి. 22, 23 లలో విలాస కార్యక్రమాలు, ధనప్రాప్తి.

*　*　*

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

అన్ని రంగాలలోను పనులు సక్రమంగా జరుగుతూ ఉంటవి. కాని మనశ్శాంతిమాత్రం ఉండదు. అధికారులవల్ల అనుకూలత ఉంటుంది. వృత్తిలో శ్రమను లెక్క చేయకుండా ముందుకు పోగలుగుతారు. ధన సంబంధమైన చిక్కులు వస్తవని ఆందోళన కలుగుతుంది. కాని నిగ్రహంతోనే దానివల్ల అటువంటిదేమీ ఉండదు. బంధుమిత్రుల వల్ల అనుకూలత ఉంటుంది. క్రమక్రమంగా ఆదాయం పెరుగుతుంది. ఇతరులతో ఇంతకు ముందు ఉన్నటువంటి పోటీ తగ్గిపోయి మీ ప్రయత్నాలు నిరాటంకంగా సాగుతవి. అకస్మాత్తుగా మీకు సంబంధంలేని వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవలసివస్తుంది. 22, 23 లలో ధనలాభం. క్రొత్తవారితో స్నేహం, గౌరవ ప్రాప్తి.

*　*　*

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భా(ద 1, 2, 3 పా)

ఎప్పటికప్పుడు తిరుస్తంగా ఉండాలని అనుకుంటారు. పరిస్థితులుమాత్రం అందుకు వ్యతిరేకంగా తయారు అవుతవి. ధనసంబంధమైన ఇబ్బందులు వచ్చేటట్లు కనిపించినా సమయానికి చేతికి వస్తుంది. మిమ్మల్ని నమ్మించినవారు ఒకరిద్దరు మీతో వ్యతిరేకిస్తారు. కుటుంబంలో మనశ్శాంతి లభిస్తుంది. ఖర్చు విశేషంగా వున్నా, సుఖము, సంతృప్తి బాగుంటవి. అనుమానం దేహంలో వస్తూ ఉండటం వల్ల పనులు ముగుగా జరుగవు. వ్యవహార రంగంలో అనుకూలమైన కాలం. అయితే సమయానుకూలంగా పరిష్కార మార్గానికి రావటం అవసరం. వారాంతంలో మీ తొందరపాటువల్ల ఎదటివారి మనస్సును నొప్పించటం జరుగుతుంది. 18, 19 లలో అనారోగ్యం, పొరపాట్లు చేయటం.

*　*　*

మీనం:

(పూ. భా(ద 4 పా, ఉ. భా(ద, రేవతి)

ముందు నిర్ణయించుకోకుండానే కొన్ని పనులు ఆరంభించవలసివస్తుంది. అందువల్ల తాత్కాలికంగా శ్రమ, ఆందోళన కనుపించినా చివరకు జయప్రదంగా నెరవేరుతవి. మీ బుద్ధికుశలతవల్ల అనేక వ్యవహారాలలో విజయం సాధించగలుగుతారు. సంఘంలో ఉన్నతస్థితిని పొందగలుగుతారు. సాటివారికి సహాయం చేస్తారు. స్త్రీ సంబంధించిన చిక్కులు తొలగిపోయి ఫలితం చేతికి వస్తుంది. పరిభాగాంశం లభిస్తుంది. విశ్రాంతి లోపించటంవల్ల అనారోగ్య సూచనలు కనుపించి వెంటనే నివృత్తి అవుతవి. ఒకానొక సందర్భంలో మీకు రావలసిన ఫలితం భంగం అయ్యే సూచనలున్నవి. సుఖసౌఖ్యాల నిమిత్తం ఖర్చులు పెరుగుతవి. 18, 19 లలో నిదానంతో తిరగాలి. ఉపయోగం లేని ప్రయాణాలు. ★



జోస్యం నిజమా? కాదా?

(9-వ పేజీ తరువాయి)

అయితే, ఛందః ప్రస్తారం చేసినట్టుగా నిమిష నిమిషానికీ లెక్కలు కట్టి లగ్న భేదాలు, యోగ భేదాలు చూపే ప్రజ్ఞను కాదనము. ఎందుకంటే నిమిష నిమిషానికీ ఎందరో ఎందరో పుడుతూనే వుంటారు కాని, వారు చెప్పే పూర్వజన్మాల పేరు, వంశ చరిత్రలు మోపమంటే తప్పేమీ కాదు. పూర్వజన్మలో నీవు ఫలానా రాజావి అంటాడనుకోండి సాక్ష్యమేముంది? రాజునంటే పండ్లగిలిస్తాము. కోతివంటే మొగం ముడుచుకుంటాము. వంశ చరిత్రలు, పేర్లు చెప్పడంలో యుక్తివుంది. జనకమహారాజు కూతురి భర్త పేరు నీ పేరు — అంటాడనుకోండి నాడీ గ్రంథకర్త. రామునికి 60 పేర్లున్నాయి రామమోహనరావు కావచ్చును రామలింగేశ్వరరావు కావచ్చు, రామచంద్రయ్య కావచ్చు దాశరథి కావచ్చు జానకి రామారావు కావచ్చు — మరేదైనా కావచ్చు. అంతే కాక ఆయా ప్రాంతాల వ్యవహారంలో వున్న పేర్లను బట్టి ప్రసరింపచేసినందువల్ల పూర్తిగా ఎకాశ్మీర ప్రాంతపు పేర్లో, పంజాబ్ ప్రాంతపు పేరో అక్షయ్. పాఖ్ రాజ్ అంటాడనుకోండి — ఏ దేవత పేరు.

నాడీ గ్రంథాలలో మరో లోపం కూడా వుంది. గతం సరిగ్గా వున్నట్లు కనిపిస్తుంది ఆగతం కాదు. గతం కూడా ఆ నాడీ ప్రచారకుడు వ్యాఖ్య చేసేదాకా గాని తెలీదు. ఎక్కడెక్కడ జరిగి అయిందని సరిపెట్టుకుంటాము. భవిష్యత్తు ఏమీ జరగదు. ఉదాహరణకు భుజంగనాడి 20 సంవత్సరాల క్రితం మహాయినగా గౌరవం పొందింది. ఒక ప్రముఖుని జాతకంలో "విశాఖ తిల్ వారవు" అనేమాట వచ్చింది. విశాఖా నక్షత్రంలో పాము — అంటే రాహువు వస్తే గొప్ప యోగం అని వ్యాఖ్యానించాడు. ఆ నాడీ ప్రచారకుడు. మరొకరన్నారు ఇదేదో రాజకీయ విషయం సుప్రసంగా వుంది అని. విశాఖపట్టణంలో పాములు ఎక్కువ అయి వుంటుంది. పాము కాటు ప్రమాదం లేకుండా జాగ్రత్తపడండని మరొకరు అన్నారు. ఇంతలో కొన్ని వారాలకు విశాఖపట్టణంలో బాంబు పడింది అదుగో! మానావా విశాఖ తిల్ పాంబు అంటే, విశాఖపట్టణంలో బాంబు అనిఅర్థం అని ఒకరు వ్యాఖ్యానించారు. దీనికి నమ్మకం. ఎక్కడికక్కడే వ్యాఖ్యానం, విశేషార్థాలూను. అన్ని నాడీ గ్రంథాల విషయం ఇలాగే వుంటుంది.

20 సంవత్సరాల క్రితం మాట. ఒకరితో పాటు కౌమారనాడి వారి దగ్గరకు వెళ్లాము. స్వామి తుని ముఖం చూడగానే మీ జాతక చక్రం రెండో ఇంటిలో శని వున్నాడండీ అన్నాడు. నిజంగా శనే వున్నాడు. మా మిత్రుడు నిర్ఘాంతపోయాడు. తర్వాత జోస్యుడు సెన్నాడు కదా, మీరు వచ్చి [illegible] తాళంచెవి పట్టుకున్నారు. తాళంచెవి ఇనుము, శనికి సంబంధముంది. తాళంచెవి [illegible] సంబంధించినది. కనుక శని మీ ధనస్థానంలో వుండవచ్చు ననుకున్నాను — అన్నాడు. ఇదేదో నాకు గోచరమైన విషయం కాని, శాస్త్రరీత్యా ఎలా సమర్థించగలం?

మరికొందరు ఏం చేస్తారంటే, మనిషి లోపాలను గుర్తించి, భవిష్యత్తు ధనంలాగ చెబుతుంటారు. అది కేవలం మనస్తత్వ పరిశీలనం. అంతమాత్రాన భాగ్యం కాదు. గరి కొంతమంది నీవు పుట్టింది కుగ్రామంలో. దక్షిణముఖంగా వుంటుంది గ్రామం నీవు పుట్టిన ఇల్లు తూర్పు పశ్చిమంగా వేసి వుంది... అని చెప్తారు. మన దేశం కుగ్రామమయం. 50 సం క్రితం పుట్టినవారిలో అధికులు కుగ్రామాల్లో పుట్టినవారే. గదికి గ్రామం, మండలం ఎక్కువ ఎవరికి జ్ఞాపకం వుంటాయి!

దైవజ్ఞులు తమ లోపాలు కప్పిపుచ్చుకోడానికి మంచి ఎత్తు వేశారు. ఫలితం కలుగలేదనుకోండి నీ కర్మ అంటారు; వేదాంతిలాగ. రాజకీయాలలో పారకేమండి మీ యోగాలు — అంటే గౌరీశాపమంటారు. పార్వతీ పరమేశ్వరులు ఒకప్పుడు ఏకాంతంలో వున్నారట. ఎవరో దైవజ్ఞులైన ఋషులు శివదర్శనానికి వచ్చారట. అందులో ఒకరు అమ్మవారు ఇప్పుడేమి చేస్తున్నది లెక్కలు కట్టి చూద్దాం అన్నాడట. లెక్కలు కట్టగా ఆమె పరమేశ్వరుని ఆలింగనంలో వున్నట్టు తేలిందట. ఇంతలో పార్వతి వెలుపలికి వచ్చి. వారిని చూచి, మీ అప్రాచ్యులారా మీ జోస్యం ముందుముఖ్య విషయాల్లో ఫలించకపోవాలి — అని శాపం ఇచ్చింది.

[illegible] మాత్రం ప్రపంచ జ్ఞానంతో వ్యవహరించుచున్నాడు. జ్యోతిష్కులను, పిక్క బయ్యనికి — ఒకే ముహూర్తం కూడదని, కౌశికంలో అందరూ ఏకటివారి. కనుక లగ్నంలో కుదురుచున్నాసని చెప్పగానే దర్శనం చూచి స్ఫురద్రూప అనిచెప్పక. వృత్తాంతం అన్నాడు. దీనినిబట్టి జ్ఞానశాస్త్రం వంటిది కాదని నిరూపితం కాలా?

"మనో బలంతు చాంద్రమస్యం" అన్నారు. మనోబలం వుంటే ఈ జ్యోతిషం నమ్మనే అక్కరలేదు. రావణాసురుడు గ్రహాలన్నింటిని పట్టుకుని కట్టివేశాడు. శని మెలగా తిప్పుకుంటే ముక్కుపిండి పారిపోతుంటే తల గట్టి విసిరాడట. దానితో శని కాలు విరిగి పంగు అయాడట. జోస్యం నట్టి అబద్ధాలపుట్టకనుక మనువు, పరాశరుడు, వశిష్ఠుడు, యాజ్ఞవల్క్యుడు, ఆపస్తంబుడు ఈ వృత్తిని నిషిద్ధకోటిలో చేర్చారు. ఈ వృత్తి నవలంబిస్తే ప్రాయశ్చిత్తము చెప్పారు.

కనుక జ్యోతిషం శాస్త్రం కాదు; కేవలం ఊహాగానం, పర్షపలోంణం అంటారు.

—చంద్ర

సహ్యాద్రి రేఖ

(7-వ పేజీ తరువాయి)

చూశారు. పైకప్పులు లేని ఇళ్ళకు చాప్పతో కప్పులు వేయించారు. అంతే కాదు. పూల మొక్కలు కుండీలలో తెప్పించి వాటి గ్రామం అంతా శోభాలంకరింపచేసేటంత సహజంగా నాటారు.

"ఇంత మహత్తర కార్యక్రమానికి అయిన ఖర్చు రెండు లక్షల రూపాయలే. ఈ క్రొత్త, ఉంటే అక్కడి డెవలప్మెంట్ బ్లాకు కార్యాలయమే భరించేకాగ రోఖ్యం [illegible] సమైనందువల్ల, మాటవరసకంటే మనిరాష్ట్రప్రభుత్వమే ఆ డబ్బు సర్దుబాటు చేసింది. అంతకు పూర్వం బ్లాకు పంచాయతీ సమితులూ అందుకు పూర్వమే ఖర్చయిపోయాయి అయితే నేంగాక అద్భుతమైన ఫలితాన్ని సాధించింది ఈ డబ్బు. ఎక్కడ జరిగినా అద్భుతంగా కేకేసుకొచ్చి, ఇది బ్లాకు కేంద్రం అభివృద్ధి పనులకు గురి అయినదా కాదా చెప్పుకోమంటే, ఆ మన కూడా చెప్పలేరు. ఆ యేవారు అక్కడి అభివృద్ధి అంతగొప్పగా ఉంది...

ఎస్. కె. డే మాత్రం ఇంకా [illegible] గంభీరంగా ఉపన్యసిస్తున్నారు. ఏమిటి వికాస కార్యక్రమాల మూలంగా రాజస్థానం ఎంత అద్భుతంగా బాగుపడిందో వచ్చి చూడండి అని సభ్యులను పిలుస్తున్నారు. ఇంచుమించు ఆ ముహూర్తానికి నాసిక్ వెళ్ళే దారిలో, పక్కన చాంద్వార్ బ్లాకులో మూడు పూటలా దారుణంగా అభివృద్ధి చెందిన గ్రామాల మస్తాబులు ఊడదీసే వేడుక జరుగుతున్నాయి. పూల మొక్కలను ఊడదీసి కుండీలకు ఎక్కించి లారీల కెత్తించి పట్టుకు పోతున్నారు. ఇళ్ళపై కొత్తగా వేసిన చాపకప్పును పడదీసి ఇంకో గ్రామం నెత్తికి తగిలించడానికి పట్టుకుపోతున్నారు. కోళ్ళ పెంపకం కేంద్రానికి చుట్టపుచూపుగా వచ్చిన కోళ్లు వెళ్ళిపోతున్నందువల్ల ఆ కోళ్ళ వాకిళ్ళు వెలవెలబోతున్నాయి. ధాన్యాగారంలో విత్తనాలు మళ్ళీ చోటకే రవాణా కావడంతో అవి దిక్కు మొహాలతో ఆకలిగా చూస్తున్నాయి....

జనం ఈవింత చూసి, వింత చెందలేక, నెమ్మదిగా నవ్వుకుంటున్నారు... ★

బహుమతి ప్రదానం

మే 1వ యావద్భారతమూ చలనచిత్ర పరిశ్రమకేసి చూసింది. దేశం మొత్తం మీద అగ్రగణ్యాలయిన బహుమతులతో ఆ రోజున ఉత్తమ చిత్రాలకూ కళాకారులకు సత్కారం జరిగింది. ఢిల్లీ విజ్ఞాన భవన్‌లో జరిగిన సభకు దేశం నలుమూలలనుండీ చలనచిత్ర కళాకారులూ, నిర్మాతలూ వచ్చారు. అధికారులూ, రాజధానిలో పెద్దలూ వచ్చారు. ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ బహుమతులను అందచేసి అభినందించారు.

తెలుగులో బహుమతులు అందుకున్న నమ్మినబంటు (శంభు ఫిలిమ్స్), మాయింటి మహాలక్ష్మి (నవశక్తి ఫిలింస్) జయభేరి (శారదా ఫిలింస్) తరఫున ఏడుగురు వెళ్లారు. నమ్మిన బంటుకు రజతపతకాన్ని నిర్మాత యార్లగడ్డ వెంకన్నచౌదరి స్వీకరించారు. దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు అభినందన బహుమతిని అందుకున్నారు. మాయింటి మహాలక్ష్మి చిత్రానికి ప్రశంసాపత్రాన్ని, దర్శకుడు జి. రామినీడు అందుకొన్నారు. ఆ చిత్రంలో ముఖ్యపాత్రలు నిర్వహించిన జమున, గుమ్మడి వెంకటేశ్వరరావు కూడా బహుమతులందుకున్నారు. 'జయభేరి' నిర్మాత వాసిరెడ్డి నారాయణరావు, దర్శకుడు పి. పుల్లయ్యగార్లు ఉత్సవానికి వెళ్ళలేకపోయారు. ఆ చిత్రంలో ముఖ్యపాత్ర నిర్వహించిన ఎ. నాగేశ్వరరావు, జయభేరి ప్రశంసాపత్రాన్ని, రజతపతక చిత్రం నమ్మినబంటులో ముఖ్యనటుడుగా అభినందన బహుమతినీ అందుకున్నారు. నమ్మిన బంటులో నాయికగా సావిత్రి ఒక బహుమతి స్వీకరించింది.

"మన దేశచిత్రాల నిడివి ఎక్కువగా ఉంది. రెండుగంటలలోపల చిత్రం ముగిసేలా చూస్తే చిత్రాలు బాగుంటాయి, చూసేవారు ఆనందిస్తారు" అని డా॥ రాధాకృష్ణన్ ఈ సభలో ఫిలిం నిర్మాతలకు హితవు చెప్పారు.

ఫిలింసుంకం నిర్ణయించడంలో రాధాకృష్ణన్ ప్రమేయం ఉండి ఉండదు. అలా సుంకం వేస్తే నిడివి తగ్గిస్తారనే ఊహ మురార్జీ గారిది. అది [illegible] ఊహ.


సినిమా ప్రేమాభిలాషిగా మాత్రమే ఉపరాష్ట్రపతి హితవాక్యం పలికారు. కనీసం ఈ దృష్ట్యా సినిమమనుషులు ఈ వాక్యాన్ని రివాజుగా వినడమే విధానంగా [illegible] నిదానం చేయడం శ్రేయస్కరం.

ఢిల్లీ వచ్చిన తెలుగు సినీ కళాకారుల గౌరవార్థం అక్కడి దక్షిణభారత నటీనట సమాఖ్య ఒక సభ, విందు చేసింది. కె. సి. రెడ్డి అధ్యక్షతన జరిగిన ఆ సభలో రాజధానిలోని ఆంధ్రప్రముఖులు బహుమతి గ్రహీతలను అభినందిస్తూ ప్రసంగించారు.

ఏప్రిల్ 30న భారతీవారి 'మహాకవి కాళిదాసు' చిత్రాన్ని రాష్ట్రపతి భవనంలో ప్రత్యేకంగా ప్రదర్శించారు. రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, లోక్‌సభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్, ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి శ్రీ కాళేశ్వరరావు ఈ ప్రదర్శనానికి వచ్చారు. కేంద్రప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా కొందరు హాజరయ్యారు.

ప్రదర్శనానంతరం శ్రీ అనంతశయనం గారు మాట్లాడుతూ ఈ చిత్రాన్ని, అందులో ముఖ్యపాత్ర ధరించిన నాగేశ్వరరావునూ మెచ్చుకొన్నారు.

తెలుగు చిత్రాలు అక్కడే ఆడి ఊరుకొంటున్నాయి. "తెలుగువారి ప్రతిభ దేశం అంతటా తెలియాలి. కాళిదాసు చిత్రాన్ని హిందీలోకి అనువదించి అన్ని ప్రాంతాల వారికీ చూపిస్తే బాగుంటుంది" అని ఆయన సూచించారు.



సిటాడెల్ వారి 'ముగ్గురు వీరులు' చిత్రంలో ఆనంద్.

* * *

"బాపూనే కహాథా"

మహాత్మాగాంధీ జీవితం, ఆయన చెప్పిన మంచిమాటలూ పిల్లలమీద ఎలాంటి ప్రభావం చూపించాయో, వారిని ఎలా మంచిదారిలో నడిపాయో తెలియచెబుతూ బాలల చిత్రసంస్థ "బాపూనే కహాథా" పేరిట విజయభట్ దర్శకత్వాన ఒక చిన్న చిత్రం నిర్మిస్తోంది. ఈ చిత్రం నిర్మాణాన్ని బొంబాయిలో సెంట్రల్ స్టూడియోలో కేంద్ర మంత్రి మురార్జీదేశాయి మే 9న ప్రారంభోత్సవం జరిపారు.

"పిల్లలకోసం చిత్రాలు తీయడం ఎంతో కష్టం. అయితే అది ఎంత కష్టమో అంత ముఖ్యం కూడాను" అని ఆయన ఈ సందర్భంలో అన్నారు.



‘వీర జగ్గడు’ చిత్రంలో జబీన్.



సినీ

అతిశయోక్తులు

సినిమామీద బోలెడంత పన్ను వసూలు చేయాలని వచ్చినందుకు శ్రీ ప్రభుత్వం వారు కటువు కటువుక్కా నాలిక్కరచుకుని, ఎలాగైనా ఆ ఋణం తీర్చుకోవాలని సంకల్పించారట.

అందుకోసం గోల్డుమెడల్ పిక్చరుకి 20 వేల రొక్కం యిటు చెప్పినట్టే సిల్వర్ మెడల్ పిక్చరుకి కూడా కొంత నగదు యిచ్చేద్దామని ఆలోచిస్తున్నట్లు ఒక నికార్సైన నీలివార్త తెలియవచ్చింది.

ఐతే, ఇందువల్ల ప్రాంతీయభాషా చిత్రాలు బాగుపడిపోయి మరీ నెత్తికెక్కేంత డబ్బు సంపాదించేస్తే అప్పుడు మళ్ళీ ఈ నగదు బహుమతులు రద్దుచేస్తూ ఉత్తర్వులు జారీచేయాలని వాటికోసం కాగితాలూ, సిరా ఇలా వృధాచేయడం శుద్ధ దండుగవని అని మొరార్జీ గారు అంటున్నారుట.

ఇలాటి పనులు చూసే ఆడిటరు జనరల్ మన శాఖలని మందలిస్తున్నారు. ఓసక్క అనుభవిస్తూ కూడా మళ్ళీ ఇలాటి దఫనుగలు చెయ్యడం తగదు అని ఆయన చెప్పదాగాట.


* * *

మద్రాసులో ఒక కొత్తరకం ఫిలిం కంపెనీ వస్తోంది. గత పదేళ్ళలో వచ్చిన సినిమా ఫిలిములలో భాగాలు — ఏ భాగాలయినా సరే కొంటారు. ఫిలిము ప్రాసెసింగు ప్రింటింగు చేసే లేబొరేటరీ దగ్గర పారేసే ఫిలింకూడా కొంటారు.

పిక్చర్లలోను నాగేశ్వరరావు నవ్వేవి కొప్పుదేవి, అంజలీదేవి ఏడిచేవి, దూరాలు పాడేవి. రేలంగి జోకులు వేసేవి, రాజనాలలో చిన, సాయి సుబ్బలక్ష్మి డాన్సులు చేసేవి ఈ ముక్కలన్నీ కొని వాటితోటి పాతిక ముప్ఫై కొత్తచిత్రాలు తయారుచేస్తారుట. కథ మాటలు పాటలూ అన్నీ కొత్తగా కనిపిస్తాయి.

ఈ పదేళ్ళలోను వచ్చిన సినిమా కథలలో కథలూ, సీనులూ, డైలాగులూ చోక్కాలూ, పాటవరసలు, మాటకసలూ అన్నీ ఒకే కుటుంబానికి చెందినవన్న దృష్టితో ఈ కంపెనీ పెట్టారుగ. పనది అయితే ఏమీ కాపీరైటుగా ప్రకటించారు కాని.... (అజ్ఞానులు ఈనాడు చాలామంది నిర్మాతలు నాలుగువేలూ ఖర్చుపెట్టి ఈ ఫలితాన్నే సాధిస్తున్నారన్న సంగతి కొంచెం తెలుసుకొని) ఏమి చేయగలను. ★

మాడరన్ థియేటర్స్ వారి “అన్నా చెల్లెలు” చిత్రంలో దేవిక.



మంజీరా ఫిలింస్ వారి తొలిచిత్రానికి కెమెరా ప్రారంభోత్సవం జరిగింది. ఎడమనుండి: రచయిత పిచ్చేశ్వరరావు, అశ్వత్థామ, సుల్తాని రామకృష్ణశాస్త్రి, డాక్టర్ ప్రభాకరరెడ్డి, బాలయ్య, సారథీ స్టుడియో అధిపతి శ్రీ రామకృష్ణప్రసాద్, నిర్మాత పురుషోత్తమ రెడ్డి, కె. వి. రెడ్డి, ఈ చిత్రం దర్శకుడు జి. రామినీడు, కెమరామెన్ యం. కె. రాజు, సావిత్రి.

మెక్సికో ఉత్సవానికి నమ్మినబంటు

మెక్సికోలో జరుగనున్న అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి భారతదేశం తరఫున శంభుఫిలింస్ వారి "నమ్మినబంటు" చిత్రాన్ని పంపిస్తున్నట్లు తెలిసింది. ఇదే 1959 కి ప్రాంతీయ భాషా చిత్రాలలో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎన్నిక అయి మొన్న రాష్ట్రపతి రజతపతకాన్ని అందుకొంది.

* * *

శాంతికళా ఫిలింస్ వారి తొలిచిత్రానికి మద్రాసు మేయరు శ్రీ ఎస్. ఎం. ఖాదర్ ఏప్రిల్ 28న ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ ఎన్. టి. రామారావు క్లాప్ కొట్టారు. నిర్మాతలు ఎస్. త్రివిక్రమరావు (ఎన్. ఎ. టి.), పి. ఎస్. రామకృష్ణరావు (భరణి), వీనస్ స్టుడియో అధిపతి మురళీనాయుడు, సముద్రాల రాఘవాచార్య మొదలగు వారంతో వచ్చి ఈ చిత్రం నిర్మాత శ్రీ ఎ. ఆర్. జయరాం, దర్శకుడు శ్రీ మహాపురం అప్పారావు పట్నాయక్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్. టి. రామారావు, అంజలీదేవి, చలం, రేలంగి, సుమ్మడి, కె. వి. ఎస్. శర్మ, బాలకృష్ణ, దొరస్వామి, గిరిజ, సూర్యకాంతం, సుంభి బాలసరస్వతి మొదలగువారు ఇందులో పాల్గొంటున్నారు. పూజకోజాన తొలి సన్నివేశంలో చలం, గిరిజ నటించారు. ఈ చిత్రానికి రచయిత సముద్రాల జూనియర్. సంగీత దర్శకుడు రమేష్ నాయుడు.

* * *

విడుదలకు చాలా చిత్రాలు సిద్ధమవుతున్నాయి. వ్యాపార పరవాలు, అటు పోటీలు చూసుకుని గోదాలోకి దిగుతాయి. తేది-అన్నది అనుకున్నది, అయినది ఒక్కటి కాబోవచ్చు. పరశిచిత్ర వారి సాంఘికం 'మగవారి మాయలు' ఈ నెల 12 న విడుదల అవుతోంది.

అమర్ నాథ్, కృష్ణకుమారి, రాజనాల, రమణారెడ్డి మొదలగువారు పాల్గొన్నారు. ఈ చిత్రానికి శోభన్ (జగన్నాటకం) రావు దర్శకుడు. రచయిత శ్రీ రామచంద్.

సిటాడెల్ వారి జానపదం 'ముగురు వీరులు' కూడా 12 నే విడుదల అవుతోంది. ఆరంభించిననాటికి కొత్తవారూ, ఈనాడు తమిళనాడులో బాక్సాఫీసు స్టార్లూ అయిన చిన్న నటులు పాల్గొన్న ఈ చిత్రం శ్రీ మస్కిటీయర్స్ కథ ఆధారంగా ఏర్పరచినది. తమిళ నటులు అయినా నిర్మాణం తెలుగు తమిళ భాషలలో ఒకేసారి జరిగింది. రచయిత ముద్దుకృష్ణ. సంగీతం టి. ఆర్. పాప. దర్శకుడు జోసెఫ్ (జ్ఞానసౌందరి) తలియత్ జూనియర్.

* * *

వి. ఎ. ఎస్. వారి 'రాణి రత్నప్రభ' మే 27 న వస్తుంది.

నెలాఖరులో స్టార్ మాడర్న్ థియేటర్స్

వారి 'అన్నా-చెల్లెలు' విడుదల అవుతుంది. జానకి, రమణమూర్తి, రమణాచలం, గిరిజా కుమారి, రాజనాల, మిక్కిలినేని నటించారు. రచయిత జి. కృష్ణమూర్తి. దర్శకుడు బి. (పెళ్లిమీద పెళ్లి) విఠలాచార్య. సంగీత దర్శకులు రాజన్, నాగేంద్ర.

జూన్ ఆరంభంలో జగపతివారి అన్నపూర్ణ విడుదల కాగలదని తెలుస్తుంది. (జగ్గయ్య, జమున) గుమ్మడి, సి. ఎస్. ఆర్. మొదలగువారు నటించిన ఈ చిత్రం దర్శకుడు వి. మధుసూధనరావు.

ఇంకొక్క సెట్ మీద షూటింగ్ తో కుశ్శీభిశ ప్రొడక్షన్స్ వారి 'శబరి' పూర్తి అవుతోంది. ముఖ్యపాత్రను పండరీబాయి నిర్వహించింది. ఆమెతో శోభనబాబు అనే క్రొత్త నటుడిని పరిచయం చేస్తున్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం పట్టభద్రుడు (బి. ఎస్. సి.) శోభనబాబుకు రంగస్థలం మీద నటుడుగా అనుభవం ఉంది. ఔత్సాహిక నటుడుగా అక్కడ పేరు తెచ్చుకొని ఆ ఉత్సాహంతో ఇక్కడకు వచ్చాడు. ప్రస్తుతం శబరి కాక మరి రెండు చిత్రాలలో ప్రముఖ పాత్రలు నిర్వహిస్తున్నాడు.

శబరి చిత్రానికి రచయిత పాలగుమ్మి పద్మరాజు. దర్శకుడు చిత్రపు నారాయణ మూర్తి. నిర్మాత బి. ఆర్. నాయుడు ★

పంచభాషలలో మాట్లాడే చిత్రాలు

విదేశాలవారు, ఇండియా అయితే వివిధ ప్రాంతాలవారు ఒక్క చోట కూర్చుని ఒకే చిత్రం చూస్తూ అందులో మాటలను ఎవరిభాషలో వారు విని ఆనందించే క్రొత్త సదుపాయం ఒకటి లండన్ నేషనల్ ఫిల్మ్ థియేటర్ లో ఏర్పాటు అయింది.

ఇక్కడ ముఖ్యంగా 'బ్రిటిష్ ఫిలిం ఇన్ స్టిట్యూట్' అనే చలనచిత్ర కళాభిమానుల సంస్థ సభ్యులకోసం ఈ వసతి కల్పించారు. యూరప్ లోని వివిధదేశాల నుండి తెప్పించే ఉత్తమ శ్రేణి చిత్రాలను – ఇటాలియన్, ఫ్రెంచి, రష్యన్ భాషలలో ఉండేవి వేస్తారు. అప్పుడు ఆ చిత్రాలను ఆదే సమయంలో వివిధభాషల ప్రేక్షకులు చిత్రం చూపిస్తున్న చిత్రంతో సమానంగా అది యులో మాటలను ఐదుభాషలలో ప్రచారం చేస్తారు. సినిమాలోని ఒక కంట్రోలు రూమ్ లో ఐదుగురు అనువాదకులు ఉండి అప్పటికప్పుడు ఆయా భాషలలో చెబుతూ ఉంటారు. హాలులో ప్రేక్షకుల కుర్చీలకు వరుసవారిగా శ్రవణయంత్రాలు (హెడ్ ఫోన్లు) అమర్చి ఉంటాయి. వరుస చివర స్విచ్ ఉంటుంది. ఎవరికే భాష కావలిస్తే ఆ భాష పేరుగల మీట నొక్కి హెడ్ ఫోన్లు పెట్టుకుంటారు. అక్కరలేనివారు చిత్రంలోని భాషనే వినవచ్చు. ఈ విధంగా ఒకరివల్ల ఒకరికి చికాకు లేకుండా అంతా ఐదు భాషలలో మాటలు వింటూ చిత్రాన్ని చూస్తారు.

వాణిజ్యస్థాయిలో చిత్రనిర్మాతలు దీనిని ప్రయోగించడానికి అనువాదకుల జీతాల మేరకు ఖర్చు ఎక్కువ అవుతుంది ఐతే ఒకే సారి అనువాదాలను టేప్ రికార్డు చేసిపెట్టుకోవచ్చును.

* * *

పూర్ణాపిక్చర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జి. కాసురాజా ఇటీవల జపాను దేశంలో పర్యటన చేసి అక్కడి సినిమా పరిశ్రమ స్థితిగతులు తెలుసుకొని వచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గతవారం ఫ్లడ్ లైట్ పబ్లిసిటీస్ వారు ఆయన గౌరవార్థం విందు చేశారు.



'మహాకవి కాళిదాసు' చిత్రాన్ని ఏప్రిల్ 30 న రాష్ట్రపతిభవనంలో ప్రదర్శించారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, లోకసభ సభాపతి, మొదలగువారంతా చూచి ఆ చిత్రాన్ని, నటుడు నాగేశ్వరరావును మెచ్చుకున్నారు.

తీర్థయాత్ర

(13-వ పేజీ తరువాయి)

గా మీ బావంటే యిష్టం లేదూ? నా దగ్గరెందుకు దాపరికం! యీ ముసలాడి కన్నీ తెలుసులేమ్మా!"

"అబ్బ! తాతేంటి యిలా మాట్లాడ్తాడే" అనుకుంది మంగ మనసులో.

"పో! తాతయ్యా! నువ్వెప్పుడూ యింతే మాట్లాడావు".

"సరే పో! అమ్మ కాఫీకి పిలుస్తుంది" చిరునవ్వు కళ్ళల్లో నాట్యం చేస్తుండగా మంగ వంటింట్లోకి దారితీసింది.

"వెర్రి మాలోకం" ముసలాయన గొణుక్కున్నాడు. రాత్రి భోజనాలయిన తర్వాత అందరూ వెన్నెల్లో కూర్చొని తాంబూలాలు వేసుకుంటున్నారు. మంగ వరండాలో కుర్చీలో కూర్చుని పేపరు తిరగేస్తుంది. జానికమ్మ పక్కలు సర్దుతుంది.

"మంగా! నా స్నేహితుడొకడు ఎం. ఏ. సీటుకు రికమెండ్ చేస్తానన్నాడు. చేరవుగదూ?" మంగ గుండెలు దడదడలాడాయి.

"నాన్న అన్నంత పని చేస్తారు!" మంగ పెదవులు కంపించింది.

దీనంగా రక్షించమన్నట్లు చూసింది ముసలాయన వైపు.

'టీచరీ చేసుకుంటా నాన్నా!"

"సరే! నీ యిష్టం తల్లీ!"

ముసలాయన ఏదో ఆలోచనలో పడ్డాడు.

"తాతయ్యా! నువ్వేమంటావు!"

"నాదేముందే! మీ యిష్టం! నాతో తిరుపతికి పంపకూడదూ మంగను. వచ్చేటప్పుడు దార్లో దింపేసి పోతాను."

"ఇప్పుడు నాకు తీర్థయాత్రలే తక్కువా" అనుకుంది మంగ మనసులో.

"ఇప్పుడెందుకండీ...." అని గొణిగాడు ప్రకాశరావు.

"ఇప్పుడంటే! దానికి టైముంటుందోయ్! నాతో పంపడం యిష్టం లేకుంటే సరేలే...." ముసలాయన బాధగా అన్నాడు.

"ఇప్పుడొద్దు తాతయ్యా!" మంగ పేపర్లోనుండి తలెత్తి అంది.

"అదేంటి అట్లాంటావు నువ్విప్పటికి తిరుపతి చూళ్ళేదుగా! పోనీ తాతయ్యతో వెళ్ళి చూసిరాకూడదూ? మళ్ళీ చదువులు వెలగబెట్టనున్నావుగా!" జానికమ్మ కల్పించుకుని అంది

కానీ ప్రకాశరావుకు కూతుర్ని మామగారితో పంపడం సుతరామూ యిష్టం లేదు. ఆ మాట మామగారి ముఖం మీద చెప్పలేడు. ఎంతయినా పేరుమోసిన వకీలు! ఈ విషయంలో భార్య, మామగారూ ఒకటయ్యారు.

"అపచారం నాదే తప్పయిందమ్మాయ్!" పశ్చాత్తాపం ముసలాయన కళ్ళల్లో బాగా కన్పిస్తోంది.

"సరే అలాగే తీసికెళ్ళండి!"

* * *

"తాతయ్యా! యిదేంటి యిది ఉత్తరం పోయ్యే బండిగదూ?" ఆశ్చర్యంతో అంది మంగ.

"ఎగువకువెళ్ళి రైలుమారాలే వే!"

మంగ మాట్లాడకుండా రైల్లో ఎక్కి కూర్చుంది. ఓ రెండు గంటలయిన తర్వాత "నెల్లూరుసౌత్" అని చదవగానే విశాలమైన మంగకళ్ళు యింకా విశాలమయ్యాయి.

"తాతయ్యా! యిదేంటి నెల్లూరు కొచ్చాం!"

"ఎందుకే తల్లీ! అంత గాబరా!" ముసలాయన నవ్వుతూ అన్నాడు.

అందమైన మంగ కళ్ళల్లో అనుమానపు నీడలు అలా అలా పారాడాయి!

"గుంటూరుకా తాతయ్యా!"

"అవునమ్మా! బావదగ్గరకు"

"మోసం! దగా! తిరుపతికి తీసికెళ్తానని నాన్నతో చెప్పి యింత మోసమా? యీ విషయం తెలిస్తే నాన్నెంత బాధపడ్తారు. అమ్మకు చెప్పకుండా నే..." మంగ కళ్ళల్లో నీళ్లు తిరిగాయి.

"మీ అమ్మకు తెలుసులేవే! పోనీ మీ బావదగ్గరకు రావడం యిష్టంలేకుంటే తిరుగుబండిలో పంపేస్తాను" ముసలాయన గంభీరంగా అన్నాడు. మంగ మండిపడింది.

"అయితే యిదంతా బావపనన్నమాట!"


"ఛ! ఛా! వాడేపాప మెరుగడు తల్లీ! యీ తప్పంతా నాది. తిట్లన్నీ నన్నే తిట్టు! కానీ యీ విషయం ముందుగా అనుకోలేదు. మీ నాన్న నిన్నో డాక్టర్ని చేస్తానంటుంటే సంసారం నవ్వులపాలవుతుందని... నేనే... ముసలాయన ప్రాధేయపూర్వకంగా చెప్పాడు.

మంగ మౌనంగా కూర్చుంది. బావదగ్గరకు పోతున్నాననే సంతోషం — నాన్నెంత బాధపడ్తారోననే దుఃఖం హృదయాన్ని సమంగా పంచుకున్నాయి. గుంటూరు రాగానే దిగి తాతా మనుమరాలూ, జట్కా చేసుకున్నారు.

"అమ్మమ్మా!" మంగ హృదయం పొంగి పొరలింది.

'ఎన్నిరోజులైందే నిన్ను చూచి" తల నిమురుతూ అంది ముసలావిడ.

మంగ విషయమంతా చెప్పి, ప్రకాశరావెంత కోపగించుకుంటాడో, ఎంత బాధ



"చూశావా చూశావా! అద్దానికి తెర కట్టేసింది"

—చిత్రం: కె. సత్యనారాయణ.

తీర్థయాత్ర

వచ్చాడో కన్నీళ్ళు తుడుచుకుంటూ వాపోయింది

'నీ తప్పేమీ లేదని-యిదంతా నేనే చేశానని-ఆ కోపమేంటో వామీద చూపించమని యీ రోజే మీ నాన్న రోజాబు రాశాలే" అంటూ ఓదార్చాడు సూర్యం.

"వం(టయిపోయిందా ?"

"వాళ్ళమ్మ వాళ్ళింటికి వెళ్ళాడు. సాయంకాలాని కొస్తాడేమో"

'సరే! నేనలా బజారుకు వెళ్ళొస్తా. మంగా! నీకు గులాబిపూలు తేవాల్సా!"

"వాకేమొద్దు:" మంగ కండెలు

ఒకట్రొకట్రు మంటున్నాయి

"మంగా! తలంటుతా రావే'

"నాకక్కర్లేదు. నిన్ననే తలంటు కుంది" మంగ విసుక్కుంది.

మంగ హృదయం కోపంతో మండిపోతున్నది.

"బావ రావాలి. అప్పుడు బావ పని చెప్పేది. ఏంకీ నాన్న దగ్గర తమాషా చెప్పి తీసుకపోతే నేం?

నసుక్కుంటూ నే తలంటుకుంది మంగ.

సాయంకాలం గులాబిపూలతో జడ కట్టింది ముసలామె. ఆకాశరంగుల మెరిసే క్రేప్ చీర. తెల్లని జరీఅంచు, క్రేప్ జాకెటు వేసుకుంది మెళ్ళో ఎర్రని పూసల గొలుసు, చెవుల్లో ఎర్రరాళ్ళ దుద్దులూ మంగ అందాన్ని మరింత నాటి రెట్టిస్తున్నాయి

"డాబామీద సంపెంగ పూలున్నాయే నాకి కోసుకు రావమ్మా! రెండునెట్టి పెడతాను."

'యివి చాలవేంటే?" కసిరింది మంగ.

'సంపెంగంటే మీ బావకు ప్రాణమే తల్లీ!"

"అయితే దండకట్టి ఆ కొప్పు చుట్టూ చుట్టావేంటే అమ్మమ్మా! "చప్పట్లు చరుస్తూ అంది మంగ.

"నీ చిలిపితనం వదలేవు మంగా! అలాగే వేసుకుపోగాని కోసుకోరా! నీ నాయనా అంగారు తల్లి కదూ!" పూలబుట్ట తీసుకుని డాబాకెక్కింది మంగ, నిర్మల నీలాకాశమంత తనదే అన్నట్టు రెండే రెండు చుక్కలు తళతళ లాడుతున్నాయి. సంధ్యారాగ శోభితం కుంకుమలా వుంది పశ్చిమదిక్కు. ఒక్కొక్క పువ్వే నెమ్మదిగా తుంచుతూ తలలో చిదుస్తుంది మంగ ఇంతలో వెంకట్రమణ మెల్లగావచ్చి మంగ కళ్ళు మూసాడు

"బావేనే! వదులు బావా!" వెంకట్రమణ చేతుల్ని విసురుగా తీసేసింది మంగ.

"మంగా! నిజంగా! దివినుండి భువికి వచ్చిన అప్సరసలా వున్నావు" మంగ సౌందర్యవంతమును అరమోడ్పు కన్నులతో ఆస్వాదిస్తూ అన్నాడు వెంకట్రమణ. మంగ చెక్కిళ్ళు సిగ్గుతో ఎఱ్ఱబడ్డాయి.

"నీ చేతులు కందిపోతాయి. యిలా యివ్వు నే కోస్తా"

"అక్కరలేదు బావ! చేతులు కందిపోతాయట! ఇన్నాళ్ళుగా నా హృదయమే కందిపోయిందే! అప్పుడెంతో నీ ప్రేమ ఏమైందో! మంగ కోపంగా వుంటుందని వెంకట్రమణ వూహించాడు. అంగాకే మంగ కోపానికంతగా ఆశ్చర్యపడ్డాడు.

"నామీద కోపమొచ్చిందిగదూ? నేనేం చేసేది మంగా! ఒకవేళ వస్తానే అనుకో-అప్పుడందరూ ఏమంటారో ... మంగ

తిట్టుంటాము — నవ్వేస్తుంటావు? ఛా! ఛా! ఇదే అల్లుళ్ళు యేమి చేయంటావు అనవ్వా?"

మంగ తనలో తనే నవ్వుకుంది.

"తెలియంటే నీకు బావా!" పెదవుల మీద చిరునవ్వు తొణికిసలాడగా, కనుకొనల్లో నుండే చూస్తూ అంది మంగ.

వెంకట్రమణ కళ్ళు బాధగా నవ్వాయి. మంగ వైఖరికి వెంకట్రమణ హృదయం విలవిల్లాడింది.

"పాపిలే! నే బద్ధానికే అన్నాలో" గద్గదకంఠంతో అన్నాడు — ఓడిగో నానుకుని ... చూస్తూ. తళతళలాడే ఆ కన్నుల కళ్ళల్లో కల్లు తిరిగినట్లనిపించింది మంగకు. మంగ హృదయం కరిగిపోయింది.

"అదికాదు బావా......"

మంగ ఏదో చెప్పబోయింది.

"అవునులే! మీ నాన్నకే అభిమాన మున్నాదింది — పెద్ద ఆస్తిపరుడుగా! నీ కళ్ళముందు యీ కుమారుడు మనిషిగా కనిపించడులే..." వెంకట్రమణ కంఠం వణికింది. మంగకు తనమీద తనకే కోపం జాలీ కలిగాయి. తను బాధపడటంగాక బావను కూడా బాధ పెట్టాను? అనుకుంది. బావ చెప్పింది నిజమే. నాన్న ఆస్తిపరులైతే మాత్రం......

"నన్ను క్షమించు బావా!" యిన్నేళ్ళుగా గుండెలో దాచుకున్న ప్రేమ అంతా కన్నీళ్ళ రూపంలో చెంపల మీద జారగా అంది మంగ.

"ఛా! ఛా! ఏడవకు. ఏడవకు చిన్నపిల్లవైపోతున్నావు మంగా!" దగ్గరకు తీసుకుని కన్నీళ్లు తుడుస్తూ అన్నాడు వెంకట్రమణ.

"నాన్నెంతో బాధపడ్డాడు. నువ్వొచ్చి తీసుకెళ్తుంటే. నాన్న పంతం మంగాపంతే నాడు" యిప్పుడీ నవ్వుతూ అంది మంగ. తరవాత ఎందుకన్నానా అని బాధపడింది.

"అతను పంతం పెంచేవాడే! నన్ను నీ నాన్న తీసుకొచ్చి యిక్కడ పెడితే నేనెంత పంతం పెంచేవాణ్ణి! పాపం నువ్వు ఏడు కొండలవాణ్ణి దర్శించుకుంటావని అనుకుంటాను నా వెర్రి!" మంగ కళ్ళల్లోకి చూసి నవ్వుతూ అన్నాడు వెంకట్రమణ.

"మరి నేను దర్శించే దేవుణ్ణి బావా? ఏడు కొండలవాడేగదూ? మనవిద్దరి కోపంతో యీ నాన్న యిక్కడికి రాలేదేమో?" దిగులుగా అంది మంగ.

"ఎందుకు రాడూ? మనకు పుట్టబోయే బిడ్డని చూసి పరుగెత్తుకుంటూ వస్తాడు!" తన బాహువుల్లో మంగను బంధిస్తూ అన్నాడు వెంకట్రమణ.

"పో! బావా!" వెంకట్రమణ విశాల వక్షంలో ముఖాన్ని దాచుకుంటూ అంది మంగ! ☆

హరివంశం

(47-వ పేజీ తరువాయి)

పుష్పాలు వర్షించాయి. మేఘాలు ఆకాశంలో పొగడుతూ, అమృతపయస్సులతో గోవిందుణ్ణి అభిషేకించాయి. వనస్పతులు మధు విభిన్నమైన పయస్సులు కురిసాయి. దేవతలు ఆకాశంలో దుందుభులు మ్రోయించారు. పుష్పవర్షాలు కురిపించారు. మంత్రపరాయణులైన వాక్కులచేత మునులు గోవిందుణ్ణి కీర్తించారు. సాగరాలు ప్రసాదగుణాన్ని భజించాయి. వాయువులు జగత్తంతా వీచాయి. అతివృష్టి అనావృష్టి మొదలైన ఈతిబాధలు తొలగిపోయినాయి. రాజులు నిర్వైరులై ప్రవర్తిల్లారు. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రసంయుతంగా ప్రకాశించారు. చెట్లు ప్రవాళపల్లవశబలాలై, పుష్పఫలాల్యంకర్లి ఏపారాయి. వనాలలో మృగాలు విరోధాలు లేక ప్రమోదంతో సంచరించాయి. పర్వతాలు అత్యున్నతములైన ధాతువులచేత అలంకృతమైనట్లు ప్రకాశించాయి. అమృతరసాన్ని పాలి లోకాలన్నీ దేవలోకోపమంగా తృప్తి వహించాయి. అవ్యయుడు, అక్షయుడు అయిన గోవిందునికి గోలోకేంద్రపదాన్ని కట్టబెడుతూ, ఇంద్రుడు అభిషేకమహోత్సవాన్ని జరిపించగా, సర్వాక్కుడుంగాలలోనూ గాంధర్వగానాలు, అప్సరోనర్తనములు చెలరేగాయి. తాపసాగ్నిహోత్రాలు ప్రదక్షిణజ్వాలాజాలములై ఒప్పాయి. కమలనాభునికి ఇంద్రుడు దివ్యాంబరభూషాగులను అవ్యాహతంగా కటనిచ్చాడు. ఆ దివ్యాంబరాలను, భూషణములను ధరించి కృష్ణుడు సకలలోకసర్వతోభద్రప్రదుడై భద్రదంతినిపోని గోవర్ధనగిరి తలం మీదనే తిరిగి ఆసీనుడైనాడు.

అప్పుడు ఇంద్రుడు గోవిందునితో తిరిగి ఇటా విన్నవించు కున్నాడు: గోవిందా! నేను ఇక్కడికి ఎందుకు వచ్చానో అందులో ఒకపని పూర్తి అయింది. ఇంకోపని కూడా వుంది; విన్నవించుకుంటాను. కంసునిపంపున నిను ఎదిరించే రాక్షసులు చాలామంది వున్నారు. దారిలో చాలామంది నీవలన మడిసినారు. మిగిలినవారుకూడా నీ చేతిలో సమసి పోతారు. కంసునికే దిక్కు వుండదు. ఇక ఈ దిక్కులేనివారి సంగతి చెప్పనేఅక్కరలేదు. ఆ తర్వాత నీవు అర్జునుణ్ణి [illegible] మైనధరారమణిని శాసిస్తావు. అప్పుడు ..."

ఇంద్రుడు అంతవరకు చెప్పి ఆగాడు. గోవిందదేవుడు ఇంద్రుని ముఖాన్ని ఉపలక్షించి "అప్పుడు..." అన్నాడు.


ఇంద్రుడు: "అప్పుడు నవ్వు అర్జునుడికి ప్రాపుగా వుండాలి. మా మేనత్త కుంతికి నా అంశగా, యుధిష్ఠిరాదిల తమ్ముంజాల తర్వాత పాండురాజాన్వయాంబోనిధి చంద్రుడై ఉదయించాడు. నవ్వు నన్ను ఎట్లా చూస్తావో, అతణ్ణి కూడా అట్లా చూడాలి. ఒకప్పుడు మును ముగ్ధ పాండవ మధ్యముని ప్రసక్తి రాగా, నేను. అతడు ప్రచండకోదండ పాండిత్యంలో సర్వాధికుడు కాగలడని పలికి వున్నాను. నా మాటను నీవు నిలబెట్టాలి. ఆ పలుకు తప్పకుండా, తదాకారం ప్రకాశం అయ్యేటట్లు చేయాలి. అసలు నీ రక్ష అంటూ వుండగా అర్జునుడు ఎన్ని పనులైనా చేయగలడు. అయినా, మీ చుట్టరికం ఇప్పటిదా! మీ రిద్దరు నరనారాయణాలు లోకసంగ్రహార్థం ఉదయించారు. ఎక్కడ నారాయణుడవు నీవు, కృష్ణుడవు వుంటావో, అక్కడ ధనుర్ధరుడైన నరుడు అర్జునుడు వుంటాడు. మీ యిద్దరి సహయోగ్య వలన సకల జగత్తు సురక్షితం అవుతున్నది.

ఇంద్రుని అభిప్రాయాన్ని భగవంతుడు మన్నించాడు. ఇట్లా అన్నాడు: "ఇంద్రా! మా మేనత్త బిడ్డలయినందుకు సహాయార్హులు. మహావిక్రమ శ్రీమంతులు. దిగ్విజాంశసంభవులు. ధర్మిష్ఠులు. ధర్మోత్తంసములు. సామర్థ్యంచేత ఈ సమస్తమైన ధరణిని సాధిస్తారు. ఆ ఐదుగురిలో మధ్యమ పాండవుడు జాజిష్ణుడు. శౌర్యోన్నతిలో అతనికి ఈడు వచ్చేవారే లేరు. నాకు అంతా తెలుసు. పైగ నీవు చెప్పావు అట్లాగే జరుగుతుంది"

ఇంద్రునికి చాలా సంతోషమైంది. ఇంద్రుకే కాదు; ఉపేంద్రుడు తన్ను క్షమించి. సమ్మానించినందుకు కూడా సంతోషమయింది. భగవంతుడు ఇంద్రుణ్ణి సాగనంపుతూ. ఇట్లా ప్రియభాషణం చేశాడు. శచీపతీ అని సంబోధించాడు. నీవు దేవుడవు. నీ దర్శనంవల్ల నేను సంప్రీతుణ్ణి అయినాను అన్నాడు. నీవు చెప్పిన మాటలు, చెయ్యమన్న పనులు మరిచిపోను అన్నాడు. నేను నీకు భృత్యుణ్ణి నీ వాస్నేహం అయిన ఇది నీవు చెప్పిన పని చేస్తాను అన్నాడు. నీకు ఎటువంటి భయం వద్దు సమ్యక్ లంక చిత్తానవై ఈ త్రిముస్థితిని ప్రమోదించు—అని ఆశ్వాసించాడు. పాకశాసనుడు, అసురశాసనుని పాదపద్మాలకు ప్రణమిల్లి ప్రదక్షిణం చేసి, ఎప్పటి యట్టు ఐరావతాన్ని అధిరోహించి, అల్ప దేవతలు పరివేష్టించగా, ఆశ్చర్యకరమైనతన త్రివిష్టపంలో ప్రవేశించాడు. ★

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

గళ్ల నుడికట్టు-2



ఆధారాలు

అడ్డము

(1) మేధావి అన్న మాట.

(3) వాలి మధ్యకి ఇస్తేసరి. దారి తెలుస్తుంది.

(5) వారిధిని కొస్త తిరగేస్తే నిక్షేపం కనిపిస్తుంది.

(7) శిలావిశేషం

(8) 9 నిలువు వేసినప్పటి ఈ నవ్వు ఒంటిగా రాదు.

(10) అనేక గజములలో ఒక చిన్న నీటి జంతువు.

(11) తగలబడు అంగము.

(12) కలగాపులగమయిన అలంకరణ పిండితో, సున్నంతో వేస్తారు.

(14) మడతకి కొమ్మిస్తే లంచం.

(16) కొలతగా కొరిమాడు.

(18) పల్లం మాత్రం కాదు.

(20) సొంతం కానిది

(21) తెరపిలేకుండా ఎన్ని గంటలవుతున్నా వాహనంమీద నుంచి దిగడు!

(22) ఇది తరగకూడదంటారు తరగాలని కూడా కోపమొస్తే అంటారు!

(24) రాముని తో కపిరాజు అన్న మాటలలో కతి అని అర్థం వచ్చేది కూడా ఉన్నది!

(25) దర్భలాంటి పౌరాణిక పాత్ర.

(27) పర్వం.

(28) భజనలో తాళం వేసినా కరుస్తుంది!

నిలువు

(1) వారఫలాలు చూసేప్పుడు సాధారణంగా కనుపించేది.

(2) తప్పనిది.

(3) తెమునోరు

(4) బహువచనంలో వ్రాతలు.

(6) వాని రచిత పాత్రములోని సత్యం.

(7) పుష్పపరాగములోని సంగీత విశేషము.

(9) కాలీనత

(11) వేడి కృషీవలుడు!

(13) లోభి.

(15) కలగాపులగమయినా సెత్తురు సూచిస్తుంది.

(16) బల్లలోని నగం!

(17) సాధారణంగా రాత్రివేళలో అంతా నిద్రపోయాక వినిపించే శబ్దం!

(18) పెద్దయిన బియ్యపుగింజ.

(19) రసికత్వంలో ఉండే కోపం.

(20) తృణం.

(23) ఈ శాస్త్రంలో సూన్నాలు చాలా ఎక్కువగా వస్తూ ఉంటాయి!

(24) చెట్ల సమూహం చెయ్యలేని పని

(26) 'శకుంతల రాణి చిత్రం'లో దాక్కొని ఉన్న ఒక వ్యక్తి, అసలు స్వర్గంలోనే నివాసం.

★

1-వ నుడికట్టుకు జవాబులు

1 సాం		2 అం	3 త	రి	4 క్ష	ము		5 వే
6 రం	కె		గ		ఎ		7 రే	డు
గ		8 అ	ర		9 క	రి		క
10 ము	11 ని		12 ము	ఖ	ము		13 న	
	డు						వ	
	పు		14 తో	లు	15 త		16 ల	17 వ
18 అ		19 క	ల		20 ళ	వే		ప్ర
21 ఘు	నా		క		త		22 డై	క్రి
ము		23 నా	రి	కే	ళ	ము		డ

ఉత్తరాలు

(3-వ పేజీ తరువాయి)

"ఉబుసుపోక"

"ఉబుసుపోక-కాలక్షేపం" వ్యాసం, నిజంగా, ఉబుసుపోకే రాసినట్లుంది: ఇటువంటి వ్యాసాలు "పత్రికకు" పెద్దగా ఉపకరించవు అని నా ఉద్దేశ్యం!"

కె. ఎస్. శంకర్ జీ, చీపురుపల్లి.

* * *

బస్తీలో స్త్రీలకా?

ఉబుసుపోక కాలక్షేపం వ్యాసం నేటి మన ప్రభుత్వ విధానాలకు విరుద్ధముగా ఉందనుటకంటె నాకు నచ్చలేదంటే మంచిదేమో సామాన్యంగ పల్లెటూళ్ళ ఉండే స్త్రీలకు ఎప్పుడు ఏదో ఒకపని తప్పక ఉంటుంది. ఆవ్యాసం కేవలం బస్తీలలో ఉండే స్త్రీలకోరకే వ్రాసినట్లుంది. కానీ మన ప్రభుత్వం సాంఘిక సేవా కేంద్రాల ద్వారా బస్తీ స్త్రీలకు ఏదో ఒకపని నేర్పించు టకై కంకణం కట్టుకొన్నది గదా మరీ సినిమాకబుర్లు వంటకబుర్లు ఆడుతూఉండే దానికంటె చదువురానివారు చదువు నేర్చుకోవడం, వచ్చినవారు రానివారికి నేర్పడంలో ఎంతో సమయం కులాసాగా గడుస్తుంది. సాధృష్టిలో ఇటువంటి వ్యాసాలు వ్రాసి స్త్రీలను సోమరులుగా తయారుచేసే దానికంటె వారికి విద్యగాంచినచింత నేర్చు కలెనన్న దీక్ష గల్గించే విజ్ఞాన విషయాలకు సంబంధించిన వ్యాసాలు వ్రాస్తే బాగుంటుందని.

కె. లింగమూర్తి. (మరికల్లు)

* * *

ఆడవాళ్లూ-అసూయలూ వ్యాసం చాల బాగుంది. మీ ఆంధ్రపత్రిక వనితాలోకంలో ముందంజ వేసినది. నాకు చాల సంతోషము.

జి. హేమప్రభ, పేరేచర్ల.

* * *

వింత సోయగాలతో సౌరభాలు కురిసే మల్లెల నింపుటందాన్ని నిజంగా నింపారు, 'మనసున మల్లెలు' వ్యాసంలో పి. సత్యవతీదేవిగారు. భావ సౌకుమార్యం, పదలాలిత్యంతో మనోహరంగా ఉంది వ్యాసం.

సి. జయప్రభ, ఖమ్మంమెట్టు.

* * *

"మనసున మల్లెలు" వ్యాసం చదువుతుంటే నాకు ఉన్న కోర్కెలన్నీ ఊహించి వ్రాసినట్లు ఉంది.

ఎం. శితాలక్ష్మి (హైదరాబాదు.

ఉద్యోగి ఒక గంట ఆలస్యంగా వచ్చాడు. సూపరింటెండెంటు గడియారం కేసి చూసి, "మీరు తొమ్మిదింటికి రావలసింది..." అన్నాడు ఉక్రోషంగా.

"ఏం? తొమ్మిదింటికి ఏం జరిగిందండీ? ఏమిటి విశేషం?" అన్నాడు ఉద్యోగి ఉత్సాహంతో కళ్ళు పెద్దవిచేసి చూసి.

* * *

మానే: మొన్న నేకదయ్యా జీతం అందుకున్నావ్ అప్పుడే ఎడ్వాన్సా?

ఉద్యో: చిత్తం. అందికే మొన్న నడగలేదండీ, నిన్న నడిగాను.

* * *

అధి: నీకేంపని తెలీదు; పైగా అనుభవం లేదు. జీతం ఇంత ఎక్కువ కావాలంటే ఎలా?

ఉద్యోగార్థి: అదేనండి. పని తెలిసి అనుభవముంటే సుళువుగా చేసుకుపోవచ్చు; బొత్తిగా ఏం తెలీదుగనుక నే కొన్నాళ్లు ఎక్కువ కష్టపడాలని—

* * *

ఎవరేంపని చేస్తున్నారో, ఎంతపని చేస్తున్నారో లెక్క కట్టడంకోసం ఎఫిషియన్సీ ఎక్స్‌పర్టు పేరిట ఒక అధికారి వచ్చాడు. గుమాస్తాలు చాలా కోపంగా ఉన్నారు.

"మీరేం చేస్తారండీ?" అన్నాడా అధికారి ఒక ఉద్యోగిని పలకరించి.

"ఏమీ చెయ్యను. ఊరికే కూర్చుంటాను—గోళ్లు గిల్లుకుంటూ" అన్నాడు ఉద్యోగి కసిగా.


"ఓహో. మీరు?" అన్నాడు అధికారి ఆ పక్కనున్న గుమాస్తాను పలకరించి.

"డిటో. నేనూ అంతే" అన్నాడు రెండో గుమాస్తా.

"డూప్లికేషన్ ఆఫ్ వర్క్... ఒకే పనిని ఇద్దరేసి చేస్తున్నారన్న మాట..." అని, ఆముక్క రాసుకొని వెళ్ళాడు ఎఫిషియన్సీ ఎక్స్‌పర్ట్.

* * *

ఎదురింట్లో వున్న మేనేజరుగారి భార్యాబిడ్డలు ఊరికి వెళ్లినందువల్ల తన యింటికి ఆయనను భోజనానికి పిలిచాడు రాజు.



శాస్త్రజ్ఞుడు: "రెట్ ఇస్తాడు ఆ మీట నొక్కితే బాంబు ధ్వాన్ని పేలి సర్వనాశనం అయిపోతుంది...

చిట్టి కథలు

పని వాడితనం

మేనేజరుగారి ముక్కు చాలా పెద్దది. చివర వంపుతిరిగి వింతగా ఉంటుంది. తన కొడుకు ఆయన ముక్కును చూసి అనరాని మాటేమన్నా అనేస్తాడన్న భయంతో రాజు వాడికి ముందుగానే ఆ ముక్కు గురించి చెప్పాడు. "దాని కేసి చూడకూడదు. మీ ముక్కు అలా ఉందేం అనకూడదు. అసలు నువ్వేమీ మాట్లాడకూడదు తెలిసిందా" అని మరీ మరీ చెప్పాడు.

మేనేజరుగారు వచ్చారు. భోజనాలు అవుతున్నంతసేపూ రాజుదృష్టి పిల్లడిమీదా, మనసు మేనేజరుగారి ముక్కు మీదా ఉన్నాయి. మొత్తానికి మాట దక్కింది. పిల్లడు చప్పనఅన్నం తిని చెయికడుక్కు వెళ్లిపోయాడు. రాజు ప్రాణం తెరిపిన పడింది. "వంటకాలు ఖారంగా ఉన్నాయేమో. మేనేజరుగారి ముక్కులో ఇంకాస్త నెయ్యి వెయ్యవే" అన్నాడు భార్యని చూసి.

* * *


ఆవిడ: ఏమిటండీ యింకా ఎనిమిదన్నా కాలేదు — మీ కునికిపాట్లు మీరూనూ-ఇంట్లో కూడా నిద్రేనా.

* * *

ఒక లాయరు సాక్షితో: "నీ వయస్సెంత?"

సాక్షి: "ఇంచుమించు మీ వయస్సే"

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street Madras-1 Editor S. Sambhu Prasad


స్నానానంతరము తాజాదనముకొరకు...
రోజంతా తాజాగా ఉండుటకొరకు...
పాండ్స్
డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ వాడండి!
POND'S
DREAMFLOWER TALC
DREAMFLOWER TALC

Regd No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.